ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాలు
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

8-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 308, పేజీలు : 10+4 వెల : 6.50

పెద్దనోట్ల రద్దు రికార్డులు కోరిన సుప్రీంకోర్టు 3లో

రాజ్యసభ చైర్మన్ హోదాలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ 5లో



ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు అనంతరం అభివాదం చేస్తున్న సిఎం కేజ్రీవాల్ తదితరులు

# ఢిల్లీ 'ఆప్' దే

## కార్పొరేషన్ ఎన్నికల్లో విజయఢంకా

## 250లో134 వార్డులు కైవసం

## 103కే పరిమితమైన బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** న్యూఢిల్లీ మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ సత్తాచూపించింది. 250 స్థానాల్లో 134 స్థానాలు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అంతేకాకుండా 15 ఏళ్ల బిజెపి పాలనకు గండికొట్టింది. కాషాయం పార్టీ బిజెపికి 104 స్థానాలు లభించాయి. 2017లో ఈ పార్టీకి 181 స్థానాలురాగా భారీగా ఈసారి తగ్గాయి. కాంగ్రెస్ ఈసారి కూడా ఎన్నికల్లో తన ప్రాభవం చూపించ లేకపోయింది. 2017 ఎన్నికల్లోను, 2012 ఎన్నికల్లోను కూడా ఇదే తీరుచూపించింది. కాంగ్రెస్ ≫2

## గుజరాత్, హిమాచల్ ఫలితాలు నేడే 3లో

# దేశంలో మార్పు తెస్తాం





బుధవారం జగిత్యాలలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న అశేష ప్రజానీకం

కొత్త కలెక్టరేట్, టిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

మెడికల్ కళాశాలకు భూమిపూజ

## కేంద్రం కక్ష సాధింపు వైఖరి వీడాలి..

## రాష్ట్రంలో 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటు

## 10 రోజుల్లో రైతు బంధు డబ్బు జమ

## మండల కేంద్రంగా బండలింగాపూర్

## జగిత్యాల బహిరంగ సభలో సిఎం కెసిఆర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై కక్ష్య సాధింపు సరికాదని,దేశ రాజకీయాలలో తెలంగాణ నుండే మార్పులు తెస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మొదట కరీంనగర్ రోడ్డులోని ధరూర్ క్యాంపులో ఏర్పాటు చేసిన జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ధరూర్ క్యాంపులో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనానికి భూమిపూజ చేశారు.అనంతరం ధరూర్ క్యాంపులో నిర్మించిన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజాప్రతినిధులు,అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం జగిత్యాల అర్బన్ మండలం మోతె శివారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని సిఎం చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాతనే నూతన జిల్లాలు ఏర్పాటుతో పాటు,నూతన కలెక్టరేట్ ≫2



బుధవారం పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# సభకు ఆటంకం కలిగించొద్దు

## రాజకీయ పార్టీలకు ప్రధాని మోడీ సూచన

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** నేటి నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ మీడియాతో మాట్లాడుతూ జి20కి భారత్ అధ్యక్షత వహించిన వేళ ఈ సమావేశాలు జరుగుతుండడం ప్రాధాన్యమని అన్నారు. చర్చలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రధాని ప్రతిపక్షాలను కోరారు. కొత్త ఎంపిలకు సభలో అవకాశాలు కల్పించాలని అన్నారు.శీతాకాల సమావేశాలకు నేడు తొలిరోజు. ఈ యేడాది ఆగస్టు 15తో స్వతంత్ర భారతావనికి 75 యేళ్లు పూర్తయ్యాయి. ఇక మనముందు ఉన్నది ఆజాదీకా అమృత్‌కాల్. జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తున్న వేళ ఈ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి.అంతర్జాతీయ సమావేశంలో భారత్ ఘనమైన చోటు దక్కించుకుంటోంది. మనదేశంపై ≫2

# 'పెండింగ్'పై ఒత్తిడి

## మూడు నెలలైనా గవర్నర్ వద్ద మూలుగుతున్న బిల్లులు

## ఆమోదం కోసం కేబినెట్, అసెంబ్లీలో తీర్మానం

## శాసన సభ 3వ వారానికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్7:** గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ సిఎం కెసిఆర్ సర్కార్ మధ్య నెలకొన్న ఘర్షణ వైఖరి ఇంకా సమసిపోలేదు. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. మూడు నెలలు కావస్తున్నా 7బిల్లులు ఆమోదం పొందకుండా.. ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. మూడో వారంలో శాసనసభ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నందున సర్కార్ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈనెల 10న జరగనున్న మంత్రివర్గ భేటీలో ఇందుకు సంబంధించి తీర్మానం చేసే అవకాశం ఉందని సమాచారం. ఉభయసభల్లోనూ ఇందుకు సంబంధించి చర్చ జరగవచ్చునని అంటున్నారు. సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం 8 బిల్లులను తీసుకొచ్చింది. అందులో రెండు కొత్తవి కాగా మిగిలిన 6 చట్ట సవరణకు చెందినవి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నియామకాలు చేపట్టేందుకు ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేసేలా చట్టం చేసేందుకు సర్కార్ బిల్లు తీసుకొచ్చింది. సిద్దిపేట జిల్లా ములుగులోని ఫారెస్ట్ కాలేజీ,రీసెర్చ్ సెంటర్‌ను తెలంగాణ ఫారెస్ట్ యూనివర్సిటీగా మారుస్తూ చట్టం రూపకల్పనకు బిల్లు తీసుకొచ్చింది. మరికొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతిచ్చేలా ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టాన్ని సవరిస్తూ... బిల్లు తీసుకువచ్చింది. జిహెచ్ఎంసీ,మున్సిపల్ చట్టాలకు సవరణ చేస్తూ మరో బిల్లును తెచ్చింది. వాటితో పాటు పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టం. ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా చట్టం, జిఎస్టీ చట్టాలను సవరిస్తూ బిల్లులను తీసుకొచ్చింది. సెప్టెంబర్ 13న మొత్తం 8 బిల్లులు ఉభయ సభలు ఆమోదం పొందాయి. శాసనసభ,మండలి ఆమోదం తర్వాత.. గవర్నర్ అనుమతి కోసం రాజ్‌భవన్‌కు పంపారు. అందులో జిఎస్టీ చట్ట



సవరణ బిల్లు మాత్రమే ఆమోదం పొంది చట్టంగా రూపు దాల్చింది. మిగిలిన ఏడింటికి ఆమోదం లభించలేదు.

**ఇంకా పరిశీలనలోనే ఆ బిల్లులు:** అందులో ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా చట్ట సవరణ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందాల్సి ఉంటుంది. కేంద్రంతో ముడిపడి ఉన్నందున రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి. మిగతా ఆరు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లుల విషయమై స్పందించిన... గవర్నర్ తమిళిసై వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బిల్లుపై.. విద్యాశాఖ మంత్రి, అధికారులను పిలిపించి గవర్నర్ తమిళిసై వివరణ తీసుకున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయకుండా... ప్రైవేట్ యూనివర్సిటీలు వ్యాపారమా అని ప్రశ్నించిన తమిళిసై... బిల్లుల ఆమోదానికి నిర్దిష్ట గడువేమీ లేదని వ్యాఖ్యానించారు.

**ఆమోదం లభిస్తేనే విధానపర నిర్ణయాలు:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేంద్రం ఆంక్షలపై చర్చించేందుకు.. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. ఈనెల మూడో వారంలో ఉభయ సభల సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయమై ఏం చేస్తారన్నది చర్చనీయాంశమైంది. గవర్నర్ నుంచి వెనక్కి వస్తే తప్ప ఉభయ సభల్లో చర్చకు ఆస్కారం లేదు. ఇప్పటికే ఆమోదం పొందిన బిల్లులపై మళ్లీ చర్చకు ఆస్కారం లేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అయితే శనివారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. వివిధ కీలక విధానపర నిర్ణయాలు అమలు చేయాల్సి ఉన్నందున త్వరగా బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను కోరుతూ కేబినెట్ తీర్మానం చేసే అవకాశంఉందని తెలుస్తోంది.అవసరం అనుకుంటే అసెంబ్లీ, ≫2



# ఓ ఎంపి సోదరుడికి ఇడి నోటీసులు

## ఢిల్లీ లిక్కర్ స్కాం ప్రకంపనలు

## 9న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు హైదరాబాద్‌లో తెలంగాణకు చెందిన ఓ ఎంపి సోదరుడికి కే ంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) తాఖీదులు జారీ చేసిందని సమాచారం. ఈ నెల తొమ్మిదవ తేదీన ఢిల్లీలో ఈడీ కార్యాలయానికి విచారణకు హాజ రు కావాలని ఆ తాఖీదులో ఆదేశించినట్లు తెలిసింది. ఈ కేసు కు సంబంధించి ఇప్పటికే టిఆర్ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవితకు సిబిఐ తాఖీదులు ఇవ్వడం తెలిసిందే. సిఆర్‌పిసి 160 కింద కవితకు సిబిఐ నోటీసులు జారీ చేసి, ఆమెను విచారించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ కేసుకు సంబంధించి మూడు రోజుల క్రి తం సంచలన వార్త హల్‌చల్ చేయడం తెలిసిందే. లిక్కర్ స్కాం కేసును తాను సెటిల్ చేస్తానని, ఇందుకుగానూ 200 కోట్ల రూపాయలు తనకు ఇవ్వాలని, దీంతో ఈ కేసును విచారిస్తున్న ఈడీ, సిబిఐ అధికారుల నోళ్లను తాను మూయిస్తానని తెలంగాణకు చెందిన ఓ పార్లమెంట్ సభ్యుడి సోదరుడు రంగంలో దిగినట్లు ఇందులోని సా రాంశం. ఇందులోని నిజానిజాలను వెలికితీసేందుకు ఢిల్లీకి చెందిన సిబిఐ, ఈడీ అధికారులు సోమవారం హైదరాబాద్‌కు వచ్చి, రహస్యంగా విచారించినట్లు వార్తలు వ చ్చాయి. ఇప్పుడు ఇదే కేసులో సదరు ఎంపి సోదరుడికి ఈడీ తాఖీదులు జారీచేసి శుక్రవారం నాడు ఢిల్లీలో విచారణకు రావాలని అధికారులు ఆదేశించారని సమాచారం . ఈ కేసులో ఇప్పటికే తెలంగాణకు చెందిన బోయినపల్లి అభిషేక్ రావుతో పాటు అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రారెడ్డిలు అరెస్టవడం తెలిసిందే. ఇదే సమయంలో శరత్‌చంద్రా రెడ్డి సతీమణి ప్రైవేట్ చార్టెడ్ విమానయాన సంస్థ అధిపతి కనికా రెడ్డిని ఈడీ విచారించడం విదితమే. లిక్కర్ స్కాంలో చేతులు మారిన 250 కోట్ల రూపాయలు హైదరాబాద్‌లోని బేగంపేట్ విమానాశ్రయం నుంచి కనికారెడ్డికి చెందిన చార్టెడ్ విమానాలలో ఢిల్లీకి తరలించారని ఈడీ అనుమానించి ఈ మేరకు కనికా రెడ్డిని విచారిం చింది. ఈ నిధులు తెలంగాణతో పాటు ఎపికి చెందిన ప్రముఖ మద్యం వ్యాపారులు సమకూర్చారని ఈడీ అధికారులు కోర్టుకు కూడా వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం లో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు వున్నారని, ఇందులో ≫2

# పల్లె దవాఖానాలకు 1492 మంది వైద్యుల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్7:** ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రం విడివిడిగా అడుగులు వేస్తోంది. అప్పిటికే పట్టణాల్లోని బస్తీలో సుస్తీని పొగొట్టేందుకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదే రీతిలో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ చేసి,చికిత్స అందించేందుకు తెలంగాణ ప్రభుత్వ పల్లె దవాఖానాలను ప్రారంభించింది. ఈ పల్లె దవాఖానాల్లో 1492 మంది వైద్యులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ జీవో నెంబర్ 1563 జారీ చేసింది. వీరి నియామకానికి వెంటనే వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 3,206 సబ్ సెంటర్లను పల్లె దవాఖానాలుగా వైద్య ఆరోగ్యశాఖ మార్చబోతుంది. అయితే ఇప్పటికే ఈ సబ్ సెంటర్లలో ఏఎన్‌ఏలు, ఆశాలు రోగికి అవసరమైన మందులు అందజేస్తున్నారు.జ. ఇప్పుడు వీటిని ≫7

# సింహాయాజి విడుదల

## ఫాంహౌస్ కుట్ర కేసులో మరో ఇద్దరు నేడు విడుదలయ్యే అవకాశం



జైలు నుంచి బయటకు వస్తున్న సింహాయాజి

**హైదరాబాద్, (సైదాబాద్) డిసెంబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయి నెలన్నర రోజులుగా చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న ఎపిలోని చిత్తూరు జిల్లాకు చెందిన సింహయాజులు ఎట్టకేలకు బుధవారం ఉదయం జైలు నుంచి విడుదలయ్యాడు. గత అక్టోబర్ నెల 26వ తేదీన సింహయాజులుతో పాటు ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్‌లను మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. మొ దట వీరిని రిమాండుకు తరలించేందుకు ఎసిబి కోర్టు నిరాకరించగా ఒకరోజు వీరంతా నందకుమార్ ఇంట్లో మకాం చేశారు. మరుసటి రోజున హైకోర్టు ఆదేశాల మేరకు ముగ్గురిని రిమాండుకు తరలించాని ఎసిబి కోర్టు ఆదేశించడం తెలిసిందే. అనంతరం ముగ్గురిని ఎసిబి కోర్టు రిమాండుకు ఆదేశించగా పోలీసులు చంచల్‌గూడ జైలుకు త రలించారు. అప్పటి నుంచి ముగ్గురు రిమాండులోనే వున్నారు. వీరికి బెయిలు ఇవ్వవద్దని ఫాం హౌస్ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు పదే పదే కోరడంతో ఎసిబి కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడం విదితమే. చివరగా ముగ్గురు తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించి ఈ నెల ఒకటవ తేదీన షరతులతో కూడిన బెయిలు పొందారు. అయితే హైకోర్టునుంచి బెయిలుపొందిన రామచంద్రభారతి, సింహయాజులు, ≫2

# ఒక్క ఛాన్సివ్వండి..

## అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

## కేంద్రం పేరు చెప్పి మోటార్లకు మీటర్లా?

## ఖానాపూర్‌లో బండి సంజయ్

## 100 కి.మీ పాదయాత్ర పూర్తి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** 10వ రోజు ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా బుధవారం రోజు ఖానాపూర్ మండలంలోని ఖానాపూర్‌టౌన్, మస్కాపూర్, సుర్జాపూర్, బాదన్‌కుర్తి, ఓబులాపూర్ మీదుగా ఖానాపూర్‌లోని మొగిలిపేట్ వరకు పాదయాత్ర కొనసాగింది. ఖానాపూర్‌లోని పలు గ్రామాల్లోని ప్రజలు బండి సంజయ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలుమంగళహారతులు, పూలవర్షం కురిపించారు. కనీవినీ ఎరుగని రీతిలో కాషాయదండు కదిలివచ్చారు. డప్పువాయిద్యాలు, కళాకారుల నృత్యాలతట కోలాహలంగా మారింది. బండి సంజయ్ సమక్షంలో పలువురు టీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు.బుధవారం రోజు మొత్తం 12.3 కిలోమీటర్ల మేర బండిసంజయ్ పాదయాత్ర కొనసాగింది. ఖానాపూర్‌లోని కాంచెరు పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆయన వేడుకున్నారు. ఖానాపూర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం, అక్కడి నుంచి మంచిర్యాల చౌరస్తా వద్దకు చేరుకని ఆయన ప్రజలను, రైతన్నలను ఉద్దేశించి మాట్లాడారు. ఇవాళ ఖానాపూర్‌లో 110 రోజులు 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తయిందన్నారు.



బుధవారం ఖానాపూర్‌లో ప్రసంగిస్తున్న బండి సంజయ్

ప్రజా సంగ్రామయాత్ర దెబ్బకు భయపడి కేసీఆర్ బయటకొచ్చారన్నారు. కేంద్రం పేరు చెప్పి మోటార్లకు మీటర్లు పెట్టాలనుకుంటున్నావా? మోటార్లకు మీటర్లు పెడితే సంగతి చూస్తామన్నారు. వేములవాడ బాసర ఆలయాలకు ఇస్తానన్న నిధులు ఏమయ్యాయన్నారు. మళ్లీ కొండగట్టుకు రూ.100 కోట్ల పేరుతో అంజన్నను కూడా మోసం చేయాలనుకుంటున్నావా అని కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు. కేసీఆర్ జగిత్యాలలో ఏదేదో వాగినవ్ నీ సంగతేంటో చూస్తామని, ఫామ్‌హౌజ్‌లో తాగి తిని జల్సాలు చేస్తున్నావన్నారు. దళితబంధు, దళితులకు ≫2

# ఎన్నారై కాలేజీపై ఇడి కేసు

## దారి మళ్లిన సొసైటీ నిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్7:** ఎన్నారై మెడికల్ కాలేజీపై ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటించింది. ఈనెల 2,3 తేదీల్లో విజయవాడ, కాకినాడ, గుంటూరుతో పాటు హైదరాబాద్‌లో నిర్వహించిన సదరు కాలేజీకి 53 చోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపింది. ఈ తనిఖీలో భారీ మొత్తంలో నగదుతో పాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు పలు ఆస్తులను సీజ్ చేశామని బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఎన్‌ఆర్‌ఐ సొసైటీకి చెందిన నిధులను భవన నిర్మాణాల పేరుతో దుర్వినియోగం చేయడంతో పాటు కోవిడ్ సమయంలో రోగుల నుంచి భారీగా నగదు వసూలు చేసినట్లు ఈడీ గుర్తించింది. కోవిడ్ నుంచి వచ్చిన ఆదాయాన్ని ఎన్నారై సొసైటీ ఖాతాల్లో చూపించలేదన్న విషయాన్ని గుర్తించినట్లు ఈడీ పేర్కొంది ఎంబీబీఎస్ విద్యార్థుల నుంచి అడ్మిషన్ల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డారని ఇలా వచ్చిన ఆదాయాన్ని దారి మళ్లించినట్లు ≫2



జగిత్యాల కొత్తకలెక్టరేట్‌లో కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్



మెడికల్ కాలేజి భవనానికి శంకుస్థాపన చేస్తున్న సిఎం కెసిఆర్

# దేశంలో మార్పు తెస్తాం

≫ సముదాయాలు,వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.తెలంగాణ ప్రజల సౌలభ్యం మేరకే వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నవనీతమేతంగా దర్శించుకొని అత్యంత వైభవంగా గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని వేడుకున్నామన్నారు.లక్ష్మి నర్సింహస్వామి దయతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,అత్యంత వైభవంగా పుష్కరాలను నిర్వహించామని,నిర్వహించడంతో పాటు నవనీతమేతంగా దర్శించుకొని వేదపండితుల ఆశీస్సులు తీసుకున్నామన్నారు.ఈ పుష్కరాలకు లక్షలాది మంది ప్రక్క రాష్ట్రాల నుండి ప్రజలు,భక్తులు దర్శనానికి వచ్చారని,అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు.తెలంగాణలో దైవభక్తి ఉట్టిపడేలా కాళేశ్వరం,ధర్మపురి, కొండగట్టు అంజనేయ స్వామి దేవాలయాలు ఉన్నాయని,వాటి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.కొండగట్టు దేవాలయం స్థలం ఇబ్బందికరంగా ఉంటే 384 ఎకరాల స్థలం ఉంటే 4 వేల ఎకరాలను స్వాధీనం చేసుకొని,కొండగట్టుకు అప్పగించామన్నారు.కొండగట్టు దేవాలయానికి రూ.100 కోట్లు విడుదల చేసి దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేస్తామన్నారు.కోరుట్ల,జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గాలను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.గతంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుతో కలిసి బండలింగాపూర్ ప్రాంతాన్ని పరిశీలించామని,అక్కడ ఉన్న చెరువుల పరిస్థితి తెలుపడంతో రాష్ట్రంలో చెరువుల కూడికతీత చేపట్టామని అన్నారు.నేడు బండలింగాపూర్ గ్రామస్తుల కోరిక మేరకు బండలింగాపూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. నేడు రైతులకు 24 గంటల ఉచిత విద్యు త్ ఇస్తున్నామని,దీంతో 13 వేల నుండి 14 వేల కోట్ల వరకు ప్రభుత్వం బిల్లు లు చెల్లిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం మోటర్లకు విద్యుత్ మీటర్లు పెడతామం టున్నారని,ఇది సరికాదన్నారు.దేశంలో రైతు భీమ,రైతు బంధు ఇచ్చే తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నామని, రాష్ట్రంలో 7వేల వరిధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేశామని అన్నారు.రైతుబంధు 5 నుంచి 10 రోజులలో రైతుల ఖాతాలో జమ చేస్తున్నామన్నారు.కేసిఆర్ బ్రతికున్నంత కాలం రైతుబంధు,రైతు భీమ ఉంటుందని అన్నారు.చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండ లం మద్దుట్ల గ్రామం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పోతారం నారాయణ పూర్ రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామన్నారు.జగిత్యాల, సిరిసిల్ల,బాల్కొండ,వేములవాడలో బీడి కార్మికులు ఎక్కువగా ఉన్నారని,100 కోట్లు వెచ్చించి నెలకు 2016/-రూపాయలు అందజేస్తున్నామన్నారు.పిల్లలకు విద్య,వైద్యంతో పాటు పెళ్లి ఖర్చుల నిమిత్తం కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ ఇస్తు న్నామని,ప్రసూతి అనంతరం కెసిఆర్ కిట్లు ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో వెయ్యి గురుకుల పాఠశాల చేస్తున్నామని,కుల మతాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.ధర్మపురి ప్రాంతంలోని రోళ్లవాగు ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని,రైతులకు అండగా ఉంటామన్నారు.కరీంనగర్,జగిత్యాల నియోజకవర్గాలకు అదనంగా 10 కోట్లు అందజేస్తామన్నారు.రాష్ట్రంలో ఇతర పార్టీ నాయకులు ఆగం చేస్తున్నారని, అప్రమత్తంగా,జాగ్రత్తగా నా వెంటే ఉండాలని,తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.తెలంగాణ వచ్చినప్పుడే మోదీ ప్రధానమంత్రి అయ్యాడని,మన రాష్ట్రంలో కరెంటు,మంచినీరు,రోడ్లు అభివృద్ధి చేసుకున్నామని,బిజెపి పాలిత రాష్ట్రంలో అలాంటి అభివృద్ధి లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం అసమర్థతతోనే పటా కాయలు,పతంగి దారం,జాతీయ జెండా,ఇతర వాటిని చైనా నుండి దిగుమతి చేసుకుంటున్నామని,మేకిన్ ఇండియా అంటే ఇదేనా అని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అప్పులు చేస్తుందని,విద్యుత్,రైల్వే,ఎల్ఐసిని ప్రైవేటుపరం చేస్తామనడం సరికాదని అన్నారు.ఎల్ఐసి సంస్థలో 25 లక్షల మంది పనిచేస్తున్నారని,ఆ సంస్థ 35 లక్షల కోట్ల ఆస్తి కలిగి ఉందన్నారు.ప్రజల సొత్తును వ్యాపారస్తులకు కట్టబెట్టడం సరికాదని,కేంద్రంపై మండిపడ్డారు.అంగన్వాడీ నిధులు కట్ చేయడం సమంజసం కాదని,ఉత్తర భారతదేశంలో మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నాయని బేటి బచావో బేటి పడావో మాటల వరకేనని ప్రధానిపై మండిపడ్డారు.10 వేల పరిశ్రమలు మూత పడ్డాయని మేక్ ఇండియా అనడం తప్ప యువత ఇతర దేశాలకు వెళ్లిపోయి,ఉద్యోగాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.యువకులు, రచయితలు,కవులు ఆలోచించాలని,నేడు జాగ్రత్తగా లేకపోతే వంద సంవత్సరాలు వెనుక్కు వెళ్లే పరిస్థితి వస్తుందన్నారు.తెలంగాణలో టిజెపి గతంలో 5 లక్షల కోట్లు ఉంటే నేడు 11 లక్షల కోట్లకు పెరిగిందని,కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 3 లక్షల కోట్లపైనే మొత్తం నష్టం కలిగించిందన్నారు.గోలుమాల రాజకీయాలను నమ్మవద్దని 60 ఏళ్ల వెనుకకు పోవలసి వస్తుందని,చైతన్యవంతంగా ఉండాలని,అందరు ఐక్యమత్యంగా ఉండి తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.ఈ సభకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు,రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి,పౌరసరఫరాల బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్,రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్, ఎంపి బొర్లకుంట వెంకటేష్ నేతాని,ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, ఎల్.రమణ, కల్వకుంట్ల కవిత,పాడి కౌశిక్‌రెడ్డి, ప్రజాపరిషత్ చైర్మన్ దావ వసంత,పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు, డిసిఎమ్ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల,కోరుట్ల,చొప్పదండి,వేములవాడ,రామగుండం,చెన్నూర్,మానకొండూర్ ఎమ్మెల్యేలు వైద్యులు సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు,రవిశంకర్, రమేష్‌బాబు,కోరుకంటి చందర్,బాల్క సుమన్,రసమయి బాలకిషన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సభకు ఆటంకం కలిగించొద్దు

≫ అంచనాలు పెరుగుతున్నాయి. ప్రపంచ వేదికలపై మన భాగస్వామ్యం పెరుగుతోంది. ఇప్పుడు జి20 సదస్సుకు అధ్యక్షత వహించే అదృష్టం లభించింది. జి20 కేవలం దౌత్య సమావేశం మాత్రమే కాదు. మన సామర్థ్యాన్ని ప్రపంచం ముందు ప్రదర్శించేందుకు వచ్చిన అద్భుత అవకాశం అని మోడీ తెలిపారు. దేశాన్ని అభివృద్ధిలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ప్రయత్నాలుజరగాలని మోడీ ఆకాంక్షించారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. ఈ చర్చలు సానుకూలంగా, ఫలప్రదంగా జరుగుతాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.కొత్త ఎంపిలు, యువ సభ్యులకు చర్చల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలనేతలను కోరుతున్నా. ప్రజాస్వామ్య దేశంలో మరో తరాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది. సభలకు ఆటంకం జరిగితే కొత్త ఎంపిలు మాట్లాడేందుకు అవకాశం ఉండదు. వారి బాధను అర్థం చేసుకోండి అని ప్రధాని ఉభయ సభల సభ్యులను కోరారు. నేటి నుంచి ప్రారంభమైన శీతాకాల సమావేశాలు ఈనెల29 వరకు కొనసాగుతాయి. మొత్తం23రోజుల వ్యవధిలో ఉభయ సభలు 17 దఫాలు భేటీకానున్నాయి. 16కొత్త వాటితోసహా 25బిల్లులకు పార్లమెంట్‌ఆమోదం పొందాలని కేంద్రప్రభుత్వం భావిస్తుండగా కీలకమైన మూడు బిల్లులను స్థాయి సంఘం పరిశీలనకు పంపించాలని కాంగ్రెస్ పట్టుపడుతోంది.

# ఒక్క ఛాన్సివ్వండి..

≫ మూడెకరాలభూమి, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి హామీ ఏమైందన్నారు. రుణమాఫీ చేయడానికి పైసలు ఉండవు కానీ లక్షల కోట్లు దండుకోవడానికి మాత్రం పైసలు ఉంటాయి... నువ్వే అసలైన గోల్‌మాల్ గోవింద్.. అంటూ జగిత్యాలలో సిఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. బాదన్‌కుర్తి ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజలు, కార్యకర్తలు, పోలీసులు, మీడియా బ్రహ్మాండమైన స్వాగతం పలికారని, అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నిర్మల్ జిల్లాను ఎప్పటికీ మర్చిపోను, భైంసా, నిర్మల్, ఖానాపూర్‌లో బహిరంగ సభలు బ్రహ్మాండంగా జరిగాయన్నారు. కేసీఆర్‌కు రేపు ఒక పెళ్లి ఉంది.. పెళ్లి పేరు చెప్పి బయటకు వచ్చి ఇవాళ జగిత్యాలలో మీటింగ్ పెట్టిండు. ఈ మీటింగ్‌లో పోలీసోల్లు తప్ప మరెవరూ లేరన్నారు. ఎన్నికలు వచ్చాయంటే చాలు మోటార్లకు మీటర్లంటాడని ఎద్దేవచేశారు. రైతులకు ఉచిత కరెంటు ఇవ్వకుండా తన ఫామ్‌హౌజ్‌కి పరిమితమయ్యాడన్నారు. కేసీఆర్ తన ఫామ్‌హౌజ్‌కు వాడే కరెంటు 30 నుంచి 40 గ్రామాలకు కరెంటు ఇవ్వవచ్చన్నారు. కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను, ఆస్తి పన్నులు పెంచిండని, ధరణి అనే ముదనష్టపు పోర్టల్‌ను పట్టుకొచ్చి పేదల భూములను గుంజుకుంటున్నాడన్నారు. వడ్లు కేసీఆర్ కొంటున్నాడా..? కొనుగోలు కేంద్రాలు నువ్వు పెట్టినవా; ధాన్యం సేకరణకు నిధులు ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమే. కేసీఆర్ ఇస్తున్నది కేవలం బ్రోకరిజమే. కేసీఆర్ చేస్తున్న బ్రోకరిజంకు మోదీ ప్రభుత్వమే కమీషన్ ఇస్తున్నదన్నారు. కేసీఆర్ 5 లక్షల అప్పుచేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు.ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. పుట్టబోయే బిడ్డపై కూడా కేసీఆర్ లక్షల రూపాయలు అప్పుపెట్టిండని అన్నారు. హైదరాబాద్, బెంగుళూరు డ్రగ్స్ కేసు ఓపెన్ చేయాల్సిందేనని, డ్రగ్స్ దందాలో కేసీఆర్ కుటుంబం మొత్తానికి లింకు ఉందన్నారు. దోషులను సిబిఐ త్వరలో పట్టుకుంటారన్నారు. సీబీఐ విచారణకు కేసీఆర్ బిడ్డ నిరాకరిస్తుందని, కవితను అరెస్ట్ చేస్తారేమోనని భయం పట్టుకుందన్నారు. అందుకే విచారణకు వెళ్లకుండా కొత్త డ్రామాలకు కేసీఆర్ స్కెచ్ వేస్తున్నాడన్నారు. కేసీఆర్ బిడ్డనుఅరెస్ట్ చేస్తే మీరెందుకు ధర్నాలు చేయాలే అని అన్నారు. కేసీఆర్ బిడ్డ సారా దందా చేసిందని, లక్ష కోట్లు పెట్టి ఢిల్లీకి పోయి దొంగసారా దందా చేశారన్నారు. దొంగ దందాలు చేసిన వాళ్లని జైల్లో పెట్టాలా వద్దా అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో దళితుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందన్నారు. హామీలిస్తూ మోసాలకుపాల్పడుతున్నాడని పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న హామీ ఏమైందని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న మాట ఏమైందని కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కారు రావాలి. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తేనే నిధులు వస్తాయి.. నియామకాలు జరుగుతాయన్నారు. మోదీ ఒక్కరోజే 75 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాడన్నారు. ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వండని తెలంగాణలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామన్నారు. ఈ పాదయాత్రలో ఎంపి సోయంబాపురావు, బండి సంజయ్ పాదయాత్ర ప్రముఖ్‌డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, బీసీ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్, గీతా మూర్తి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు దరువుల ఎల్లన్న, రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, శ్రావణ్‌రెడ్డి, ప్రజలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన వాహనం 'వారాహి'తో జనసేన అధినేత పవన్

# ఓ ఎంపి సోదరుడికి ఇడి నోటీసులు

≫ కొందరిని తాము ఇప్పటికే విచారించామని ఈడీ కోర్టుకు వెల్లడించింది. ఈ స్కాంపై ఓవైపు ఈడీ మరోవైపు సిబిఐ విచారిస్తుండగా ఈడీ ఛార్జిషీట్‌లో ఎంఎల్‌సి కవిత పేరు వుండడం సంచలనం రేపింది. ఇలా ఈ కు ంభకోణంపై ఈడీ, సిబిఐ విచారణ దూకుడుగా సాగుతున్న క్రమంలో వున్నట్లుండి ఎంపి సోదరుడి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తాను సెటిల్ చేస్తానని, ఇందుకుగానూ తనకు 200 కోట్ల రూపాయలు ఇవ్వాల ని ఆయనగారు కోరినట్లుగా వచ్చిన వార్తలను ఈడీ తీవ్రంగా పరిగణించి ఈ మేరకు సదరు ఎంపి సోదరుడిని విచారించేందుకు రెడీ అవుతోంది. శుక్రవారం దీనికి సంబ ంధించి మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుంది.

## ఎన్నారై కాలేజీపై ఇడి కేసు

≫ చెప్పింది. ఎన్ఆర్ఐ సొసైటీ ఖాతా నుంచి ఎన్ఆర్ఐఏఎస్ అనే మరో ఖాతాకు బదిలీ చేశారని ఈడీ అధికారులు గుర్తించారు. కరోనా సమయంలో రోగుల నుంచి భారీగా నగదు వసూలు చేశారని, ఆ ఆదాయాన్ని ఎన్ఆర్ఐ సొసైటీ ఖాతాల్లో చూపించలేదని ఈడీ పేర్కొంది.

# ఢిల్లీ 'ఆప్' దే

≫ ఆనాడు 77 స్థానాలు, 31స్థానాలు గెలిచింది. అలాగే చాందినిమహల్ వార్డులో అత్యధిక మెజార్టీ నమోదయింది. మొత్తం 17,134 ఓట్లతో ఆప్ అభ్యర్థి గెలిచారు. ఆలే మహ్మద్ ఇక్బాల్ ఆస్థానంలోపోటీచేసి గెలిచారు. అతితక్కువగదా 44 ఓట్ల మెజార్టీతో గెలిచారు. చిత్తరంజన్‌పార్క్ వార్డులో ఆప్ అభ్యర్థి ఆషు ఠాకూర్ తక్కువ మెజార్టీతో గెలిచారు. అలాగే జామా మసీదు వార్డులో సుల్తానా అబాద్ ఆప్ అభ్యర్థిగా గెలుపొందారు. దర్యాగంజ్‌స్థానంలో కాంగ్రెస్‌నుంచి పోటీచేసిన ఫర్హాద్‌సూరిని 244 ఓట్ల మెజార్టీతో ఆప్ అభ్యర్థి సారికగా చౌదరి ఓటించారు. బిజెపికి చెందిన అల్కారాఘవ్ లక్ష్మీనగర్ వార్డునుంచి 3819 ఓట్లతో గెలుపొందారు. పార్టీకి చెందిన రోహిణి డి అభ్యర్థి స్మిత కూడా గెలిచారు. ఆప్ అంకుష్‌నారంగ్ రంజీత్‌నగర్ వార్డునుంచి గెలిచారు. మొత్తంగా 73,35,825 ఓట్లు పోల్ అయ్యాయి. వీటిలో 57,545 ఓట్లు నోటా కింద నమోదయ్యాయి. ఆప్ కన్వీనర్‌ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌మాట్లాడుతూ ఎన్నికల రాజకీయాలు పూర్తయ్యాయని, ఢిల్లీ అభివృద్ధికి కలిసి పనిచేయాల్సిన సమయం వచ్చిందని ఢిల్లీప్రజలు స్వచ్ఛఢిల్లీవైపు ఆదేశించారని, అవినీతిని కట్టడిచేయాలని, పార్కులను శుభ్రంచేయాలని ప్రజలు ఆదేశించారని, తాను విధినిర్వహణలో ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటానని, పగలు రాత్రికూడా పనిచేస్తానని చెప్పారు. అంతేకాకుండా గెలిచిన కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లుకూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలనికోరారు. 15 ఏళ్లపాటు పాలించిన బిజెపి తమ ఓటమిని అధికారంపై వ్యతిరేకతతోనే సంభవించిందని చెపుతున్నారు. బిజెపి అతికష్టం మీద 100కుపైగా సీట్లను గెలుచుకోగలిగింది. ఢిల్లీ డిప్యూటి ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మాట్లాడుతూ ప్రజలు అవినీతి బిజెపిని ఓడించారని, ఆప్ ప్రభుత్వం నిజాయితీ చిత్తశుద్ధిపాలనకే పట్టం కట్టారని ఎంసిడిలో కూడా అదే పాలన కొనసాగిస్తామన్నారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు ఆదేశ్‌గుప్తా మాట్లాడుతూ మేం చేసిన మంచిపనులు సాధించిన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయామని, ప్రజలకు వివరించలేకపోయామని ఓటమిని అంగీకరించారు. ఎంసిడి ఎన్నికల ఫలితాలపై ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు దేశంలో నరేంద్రమోడీకి ప్రత్యామ్నాయం కేవలం అరవింద్‌కేజ్రీవాల్ ఒక్కరేనని తేలిపోయిందని, బిజెపికి ప్రత్యామ్నాయంకూడా ఆప్ అని రుజువయిందని అన్నారు. ఉదయం నుంచి ప్రారంభం అయిన ఓట్లలెక్కింపు భారీ బందోబస్తు మధ్య కొనసాగించారు. ఎంసిడి ఒకే మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత మొదటిసారి ఎన్నికలుజరిగాయి. 250 వార్డులున్నాయి. మెజార్టీ మార్కు 126 కాగా ఆప్ పార్టీకి 134 స్థానాలు లభించాయి.

## వారం - వర్జ్యం

**8-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
పౌర్ణమి ఉ.07-49; రోహిణి ఉ.11-35
వర్జ్యం సా.05-38 ల 07-21
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. చిరు వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. దేశాంతర ప్రయాణ సూచన.

**కర్కాటకం:** అకారణంగా నిందల పాలవుతారు. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**సింహం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. ధన యోగం.

**కన్య:** కుటుంబ గౌరవం ఇనుమడిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**తుల:** ఉద్యోగులకు అధికారుల పని వత్తిడి ఉంటుంది. సంయమనంతో వ్యవహరించండి.

**వృశ్చికం:** రుణాలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారులకు లాభదాయకం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మకరం:** వివాదాలు సమసిపోతాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** స్త్రీలకు సామాన్యం. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విడుదల

≫ నందకుమార్‌లు తదనంతర ప్రక్రియను పూర్తి చేయక పోవడంతో వీరి విడుదల ఆలస్యం అయ్యింది. ఇందులో రామచంద్ర భారతి, నందకుమార్‌లపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసులుండడం గమనార్హం. రామచంద్ర భారతి పై నకిలీ పాస్‌పోర్టు, నకిలీ పాన్ కార్డు కలిగివున్నట్లు చీటింగ్ కేసు వుండగా నందకుమార్ ముగ్గురు వ్యక్తులను కోటి రూపాయలకు పైగా మోసం చేసినట్లు మూడు కేసు లున్నాయి. ఈ కేసులపై ఇద్దరిని పోలీసులు మరోసారి అరెస్టు చేసే వీలుందని వార్తలు రావడంతో వీరి తరపు న్యాయవాదులు బెయిలు తరువాత కోర్టులో చేయాల్సిన త దుపరి ప్రక్రియను కొన్ని రోజులుగా వాయిదా వేస్తూ వచ్చారు. అయితే ముగ్గురిలో సింహాయాజులుపై ఫాం హౌస్ కేసు మినహా తెలంగాణలో ఎలాంటి కేసులు లేకపోవ డంతో అతని తరపున ష్యూరిటీలను మంగళవారం పూర్తి చేశారు. అనంతరం బెయిలు పత్రాలు కోర్టు నుంచి చంచల్‌గూడ జైలుకు అందేసరికి జైలు సమయం గడిచి పో యింది. దీంతో సింహాయాజులు మంగళవారం విడుదల కాలేదు. అతను బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో జైలు నుంచి విడుదలయ్యాడు. విడుదలైన త రువాత సింహాయాజులు తన సన్నిహితులతో కలిసి కారులో వెళ్లిపోయాడు.

**నేడు విడుదల కానున్న రామచంద్ర భారతి, నందకుమార్...పోలీసులు ఏం చేస్తారో...?**

ఇదిలావుండగా ఇదే కేసులో సింహాయాజులుతో పాటు అరెస్టయిన రామచంద్ర భారతి, నందకుమార్‌ల విడుదలకు మార్గం సుగమం అయ్యింది. వీరికి సంబంధించిన బెయిలు పత్రాలు హైకోర్టు నుంచి చంచల్‌గూడ జైలు అధికారులకు బుధవారం సాయంత్రం అందాయి. అయితే బెయిలు పత్రాలు అందేసరికి జైలు గడువు ముగియడం తో రామచంద్ర భారతి, నందకుమార్‌ల విడుదల సాధ్యం కాలేదు. వీరిద్దరిని గురువారం ఉదయం విడుదల చేయనున్నారు. అయితే రామచంద్ర భారతి, నందకుమార్‌ల పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో నమోదైన చీటింగ్ కేసులకు సంబంధించి పోలీసులు వీరిని అరెస్టు చేయవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపై పోలీసులు ఇప్పటి వ రకు మౌనంగా వున్నా గురువారం నాడు రామచంద్ర భారతి, నందకుమార్‌లు జైలు నుంచి బయటకు వస్తే ఏం చేస్తారనేది చూడాల్సి వుంది.

## పెండింగ్‌పై ఒత్తిడి

≫ మండలిలోనూ బిల్లుల విషయంపై చర్చించి తీర్మానం చేసే అవకాశం లేకపోలేదని అంటున్నారు. జిల్లాల్లో పెళ్లిళ్ల సీజన్ ఉండటంతో ఎమ్మెల్యేలు,మంత్రులు హాజరుకావడంలో బిజీగా ఉన్నారు. దీంతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ 3వ వారానికి వాయిదా వేయాలని సిఎం కెసిఆర్‌ను కోరుతున్నట్లు సమాచారం.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 153954
2nd Prize Rs.7000/- 23605
3rd Prize Rs.3500/-
02770 12333 21959 52010 63178
70799 72611 79242 86390 90569
4th Prize Rs.200/-
0754 0765 0857 2143 3269 4775 9040
9094 9516 9921
5th Prize Rs.100/-
3919 3993 5851 5882 6263 6737 6924
7511 9138 9527
6th Prize Rs.50/-
0104 1227 2813 4513 6557 7678 8798
0145 1263 2923 4650 6571 7705 8815
0269 1354 3127 4692 6668 7836 8845
0307 1418 3189 4776 6856 7899 9019
0316 1543 3193 4850 7012 7921 9434
0383 1638 3229 4882 7052 8038 9625
0388 1772 3319 4911 7069 8040 9700
0395 1819 3386 4938 7147 8097 9725
0407 1824 3395 5239 7218 8102 9770
0631 2107 3678 5254 7292 8149 9930
0649 2109 3774 5308 7312 8186
0659 2226 4052 5713 7507 8299
0732 2240 4351 6004 7564 8348
0737 2327 4361 6036 7642 8502
1143 2591 4478 6307 7653 8605

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 956947
2nd Prize Rs.7000/- 91624
3rd Prize Rs.3500/-
14103 14894 26446 26897 32991
43007 58356 62899 72867 97502
4th Prize Rs.200/-
0716 1831 3177 4474 5732 5844 6851
7342 8199 8200
5th Prize Rs.100/-
0034 1108 1532 2599 4635 6770 6936
7688 8106 9847
6th Prize Rs.50/-
0013 1474 3040 5122 6426 7837 9291
0094 1489 3067 5177 6459 7864 9310
0371 1540 3113 5205 6583 7992 9343
0520 1628 3272 5415 6764 8163 9416
0816 1744 3654 5642 6852 8371 9435
0818 1902 3824 5839 6856 8387 9654
0823 1982 3858 5909 6943 8404 9676
0849 2025 3922 5954 7042 8586 9688
0852 2174 3976 6074 7210 8636 9715
0957 2293 4125 6084 7275 8693 9734
0961 2375 4208 6195 7295 8812
1092 2390 4427 6281 7388 8934
1213 2399 4473 6320 7528 9018
1404 2619 4534 6379 7544 9087
1428 2989 4589 6399 7826 9117

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:07/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 324562
2nd Prize Rs.7000/- 93087
3rd Prize Rs.3500/-
06087 08930 20195 25191 62848
77230 85579 91845 94621 94906
4th Prize Rs.200/-
0562 0791 3194 3613 3696 5501 7423
7823 8024 9363
5th Prize Rs.100/-
0447 3007 3869 5650 5907 7394 8076
8776 8859 9265
6th Prize Rs.50/-
0004 1588 3894 4946 6796 7695 9111
0072 1598 3971 4977 6835 7702 9223
0214 1657 4001 5058 6874 7744 9224
0215 1714 4050 5197 6940 7767 9259
0259 1948 4212 5672 7078 7792 9316
0396 2326 4270 5813 7089 7849 9349
0475 2528 4308 5846 7093 7922 9369
0498 2675 4496 6035 7249 8006 9509
0713 2758 4499 6110 7324 8179 9601
0871 2942 4510 6294 7356 8381 9787
0941 3068 4537 6328 7432 8581
1115 3181 4559 6357 7494 8593
1289 3549 4646 6389 7634 8966
1323 3569 4806 6581 7656 9034
1447 3790 4938 6739 7663 9105

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 879486
2nd Prize Rs.7000/- 12543
3rd Prize Rs.3500/-
08934 28883 32876 46867 61468
70559 70581 77725 83463 90648
4th Prize Rs.200/-
1146 3274 4412 6833 7575 8085 8097
9075 9459 9722
5th Prize Rs.100/-
0590 0759 4112 4215 7047 7120 7443
7935 8560 8676
6th Prize Rs.50/-
0263 1246 3126 4256 6451 7501 8858
0501 1399 3149 4485 6623 7638 9257
0513 1485 3255 4581 6658 7640 9292
0550 1522 3271 4599 6669 7740 9429
0660 1526 3292 4728 6674 7783 9444
0710 1586 3385 4779 6721 7843 9587
0768 1819 3501 4914 6785 7853 9613
0823 1825 3514 4976 6893 7861 9714
0962 1966 3541 5371 7118 7905 9847
1031 2427 3631 5464 7129 8020 9988
1139 2757 3692 5809 7133 8210
1164 2836 3804 5920 7146 8255
1177 2933 3827 6142 7149 8301
1198 2987 3865 6148 7395 8403
1238 3072 4142 6405 7456 8745

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 274937
2nd Prize Rs.7000/- 98619
3rd Prize Rs.3500/-
07600 24216 44335 50698 51982
67480 72133 76872 77152 83514
4th Prize Rs.200/-
3219 3880 4482 4525 5914 6773 7686
7767 8739 9206
5th Prize Rs.100/-
2160 3096 3554 5094 5755 6038 7028
7067 7811 9347
6th Prize Rs.50/-
0068 1192 2021 3667 5367 7499 9096
0175 1224 2151 3999 5444 7503 9104
0179 1429 2156 4044 5976 7884 9133
0386 1471 2193 4072 5978 7915 9292
0414 1558 2213 4290 5985 8000 9587
0415 1570 2280 4707 6165 8193 9630
0520 1666 2308 4713 6349 8456 9754
0535 1694 2397 4731 6634 8522 9766
0552 1748 2426 4804 6659 8819 9958
0591 1760 2679 4868 6708 8824 9975
0729 1838 2778 4886 6755 8843
0782 1841 3165 4992 6920 8877
0884 1925 3269 5112 7005 8900
1078 1995 3277 5219 7127 9046
1116 2008 3637 5346 7403 9075

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 637425
2nd Prize Rs.7000/- 47245
3rd Prize Rs.3500/-
02351 14643 22467 24213 33343
35471 60165 61554 67833 73521
4th Prize Rs.200/-
1215 1297 2736 2991 4137 4919 5664
7165 9138 9571
5th Prize Rs.100/-
0147 0444 0856 2121 2887 3691 4850
6461 7066 8747
6th Prize Rs.50/-
0108 1723 2997 4793 6578 7727 9052
0398 1756 3005 4818 6677 7880 9314
0521 1780 3256 4839 6763 8002 9320
0577 1939 3630 4859 6863 8011 9364
0693 2055 3642 4893 7038 8024 9449
0774 2076 3680 4987 7172 8096 9464
0880 2274 3826 5222 7286 8226 9545
0932 2377 3842 5292 7317 8228 9685
1068 2402 3890 5305 7413 8234 9800
1121 2417 3912 5326 7471 8343 9812
1324 2568 4273 5443 7510 8536
1451 2664 4366 5886 7511 8551
1563 2727 4493 6105 7528 8585
1589 2784 4554 6151 7545 8915
1603 2841 4703 6527 7670 9028

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 325896
2nd Prize Rs.7000/- 68207
3rd Prize Rs.3500/-
01122 08227 10848 12120 18404
35299 40691 47476 78308 91804
4th Prize Rs.200/-
0989 1740 3568 4876 5438 6428 7193
7768 9466 9924
5th Prize Rs.100/-
1883 2138 2673 2917 3674 5186 5449
6808 9161 9756
6th Prize Rs.50/-
0054 1852 3462 4346 5385 6775 9101
0142 1857 3498 4362 5550 6921 9130
0418 1972 3549 4404 5577 7202 9198
0835 2005 3555 4428 5745 7292 9277
1019 2037 3734 4534 5790 7731 9501
1067 2400 3778 4611 5805 7828 9684
1131 2462 3902 4702 5912 8000 9779
1168 2614 3998 4765 6115 8025 9789
1187 2784 4073 4783 6130 8059 9872
1202 2837 4215 4900 6234 8421 9913
1409 2959 4278 4905 6414 8621
1457 2999 4291 4937 6552 8681
1636 3268 4306 5137 6557 8685
1722 3304 4307 5139 6574 9045
1834 3437 4326 5235 6624 9093

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 492380
2nd Prize Rs.7000/- 15793
3rd Prize Rs.3500/-
00562 18653 18842 30409 78185
81394 84030 94466 96212 96879
4th Prize Rs.200/-
0521 2978 3622 4302 6733 7605 8080
8081 8155 8643
5th Prize Rs.100/-
0418 0920 1279 1657 2994 3000 6484
6647 7346 7897
6th Prize Rs.50/-
0016 1779 2616 4155 6069 7623 8465
0235 1845 2682 4184 6286 7634 8540
0322 1948 3035 4185 6586 7742 8990
0345 2128 3045 4248 6706 7796 9049
0441 2147 3204 4258 6751 7832 9129
0442 2228 3398 4327 6872 7838 9285
0554 2325 3487 4523 6908 7878 9330
0896 2357 3591 4578 6977 7936 9452
1119 2385 3640 4687 7005 7946 9698
1310 2415 3690 4872 7010 8055 9895
1350 2418 3806 5000 7074 8291
1610 2451 3822 5094 7142 8330
1707 2468 3904 5105 7159 8369
1716 2537 3999 5536 7233 8439
1746 2579 4073 5897 7243 8442

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 622693
2nd Prize Rs.7000/- 47818
3rd Prize Rs.3500/-
07818 09176 09675 17435 22435
32140 45796 64077 72497 96552
4th Prize Rs.200/-
2397 3573 3581 3709 4678 5116 6623
6763 7636 9520
5th Prize Rs.100/-
0217 0276 2606 3131 4801 5870 6152
6973 9320 9686
6th Prize Rs.50/-
0327 1937 3460 4596 5885 7796 9327
0440 1952 3465 4598 5894 7917 9534
0516 1960 3466 4616 5930 8045 9540
0591 2050 3489 4683 6285 8259 9628
0771 2112 3651 4714 6309 8345 9667
0959 2304 3661 4720 6327 8556 9785
0975 2372 3677 4948 6616 8632 9915
1047 2459 3683 5170 6777 8698 9939
1104 2488 3758 5185 6975 8868 9949
1190 2567 3907 5204 7020 8929 9995
1505 2766 3917 5274 7034 9185
1649 2887 4114 5514 7106 9208
1720 3149 4209 5526 7646 9218
1796 3210 4244 5563 7673 9223
1858 3408 4559 5729 7684 9243

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 237817
2nd Prize Rs.7000/- 64213
3rd Prize Rs.3500/-
05008 07760 09244 17565 22894
51629 53200 59682 71229 98841
4th Prize Rs.200/-
1591 3300 4677 5087 5251 5946 6110
6246 6247 6904
5th Prize Rs.100/-
0076 0290 0941 1505 3051 3144 4275
6052 9157 9613
6th Prize Rs.50/-
0219 1424 2588 4284 5853 7294 9308
0278 1436 2679 4360 5911 7467 9357
0340 1447 2691 4618 5916 8142 9399
0349 1489 2770 4791 5988 8209 9542
0384 1606 2865 4923 6067 8231 9562
0506 1717 2971 5241 6294 8266 9672
0550 1741 3132 5371 6416 8314 9699
0643 1784 3139 5396 6482 8330 9792
0673 1907 3438 5473 6731 8364 9882
0865 1987 3473 5603 6758 8429 9953
0999 2104 3475 5676 6800 8645
1049 2107 3628 5784 6866 8946
1276 2233 3723 5791 6867 9100
1281 2235 3933 5839 7130 9110
1406 2284 4281 5850 7197 9205

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 351505
2nd Prize Rs.7000/- 62648
3rd Prize Rs.3500/-
16807 27321 27744 38720 49439
51122 62235 73535 84216 95368
4th Prize Rs.200/-
2273 3029 3971 4238 5113 7266 8232
8440 9209 9565
5th Prize Rs.100/-
1986 3691 4736 5033 5134 5722 6774
7986 8964 9446
6th Prize Rs.50/-
0265 1964 4133 5047 6239 8014 9027
0455 2095 4151 5080 6248 8154 9161
0641 2147 4160 5137 6618 8213 9269
0696 2259 4192 5538 6712 8219 9401
0756 2367 4194 5551 6741 8235 9540
0768 2493 4368 5751 6930 8404 9602
0853 2497 4484 5787 6960 8420 9736
1229 2643 4516 5828 6988 8429 9799
1537 2840 4658 5850 7018 8453 9833
1562 3147 4737 5892 7267 8470 9906
1580 3213 4751 6032 7403 8523
1610 3344 4849 6052 7405 8597
1721 3516 4854 6068 7608 8703
1888 3693 4964 6171 7830 8901
1916 3750 4998 6200 7855 8989

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 948380
2nd Prize Rs.7000/- 61199
3rd Prize Rs.3500/-
15318 26153 37192 48511 59605
61476 72353 83281 83932 94741
4th Prize Rs.200/-
2407 2732 3846 4329 4527 4610 4764
6767 8915 9533
5th Prize Rs.100/-
0032 1321 3032 3761 4824 5585 8183
9492 9587 9882
6th Prize Rs.50/-
0027 1755 3807 4983 6811 7921 9328
0191 1904 3943 5287 6852 7927 9347
0213 1953 3980 5767 6960 8033 9396
0292 1966 4073 5809 6993 8314 9399
0465 2072 4104 6046 7101 8446 9408
0469 2177 4124 6114 7103 8620 9419
0511 2187 4142 6138 7188 8659 9456
0723 2191 4318 6168 7237 8710 9608
0766 2292 4364 6204 7238 8775 9741
0869 2416 4568 6333 7340 8785 9796
1268 3057 4591 6423 7356 8811
1489 3090 4605 6432 7495 8818
1600 3291 4634 6502 7609 9030
1615 3371 4766 6609 7758 9154
1686 3498 4883 6793 7795 9290

# పెద్దనోట్ల రద్దు రికార్డులు సమర్పించండి

## • కేంద్రం, రిజర్వు బ్యాంక్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ ప్రభుత్వం తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో ఒకటి పెద్ద నోట్ల రద్దు. రూ.వెయ్యి, రూ.500 నోట్లను రద్దు చేస్తూ 2016 నవంబరు 8వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రకటన సంచలనాన్ని సృష్టించింది. అప్పటి వరకు చలామణిలో ఉన్న ఆయా నోట్లన్నీ ఆ క్షణం నుంచి చిత్తు కాగితాల్లా మారాయి. వాటిని మార్పిడి చేసి, కొత్త నోట్లను తీసుకోవడానికి దేశ ప్రజలందరూ బ్యాంకుల ముందు బారులు తీరి నిల్చున్నారు అప్పట్లో. ఈ వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయస్థానం బుధవారం తన విచారణను ముగించింది. ఇప్పటి వరకు దాఖలైన మధ్యవర్తిత్వపు దరఖాస్తులు, ఇతర పిటీషన్లన్నింటినీ విచారణకు స్వీకరించిన ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎఎస్ బొపన్న, జస్టిస్ వి రామసుబ్రమణియన్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయాన్ని వెల్లడించింది. పెద్ద నోట్ల రద్దు సవాల్ చేస్తూ 58 పిటీషన్లు దాఖలయ్యాయి. ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వ్ బ్యాంకుకు ఈ నోటీసులు పంపించిన విషయం విదితమే. సమగ్రమైన అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ఆదేశించింది. నవంబర్ 9వ తేదీ నుంచి తరచూ దీనిపై విచారణను చేపడుతూ వచ్చింది రాజ్యాంగ ధర్మాసనం. కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, రిజర్వ్ బ్యాంకు తరపున సీనియర్ అడ్వొకేట్ జైదీప్ గుప్తా, పిటీషన్ల తరపున పి.చిదంబరం, శ్యామ్ దివాన్, ప్రశాంత్ భూషణ్ తమ వాదనలు వినిపించారు.



నోట్ల రద్దుకు సంబంధించిన అన్ని రికార్డులను సమర్పించాల్సిందిగా ధర్మాసనం కేంద్రప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకును ఆదేశించింది. ఈ నెల 10వ తేదీ నాటికి అవి సమర్పించాలని సూచించింది. దీనికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి అంగీకరించారు. ఆ డాక్యుమెంట్లను సీల్డ్ కవర్‌లో అందచేస్తామని చెప్పారు. రద్దు నిర్ణయం తీసుకుని ఆరు సంవత్సరాలు గడచిపోయినందున, దీని పై ఎలాంటి చర్యలను తీసుకోవాల్సి ఉంటుందనే విషయంపై ఆలోచించాల్సి ఉందని బెంచ్ అభిప్రాయపడింది. పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని ఇప్పుడు వెనక్కి తీసుకోలేనప్పటికీ, భవిష్యత్‌లో ఇలాంటి దురదృష్టకర నిర్ణయాలను పాలకులు తీసుకోనివ్వకుండా ఆదేశాలు జారీచేయాలని పి.చిదంబరం, ప్రశాంత్ భూషణ్ న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.



## ధరణి వల్ల భూములు మళ్లీ దొరల వైపే!

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ధరణి వల్ల భూములు మళ్లీ దొరల వైపు వెళుతున్నాయని మాజీ మంత్రి వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయని, రాజ్యాంగం రాసిన అంబేద్కర్ వల్లనే బలహీన వర్గాలకు మంచి జరిగిందన్నారు. పంజగుట్ట దగ్గర జైభీం కార్యకర్తలను పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో దానకిషోన్ విగ్రహం ధ్వంసం చేయించారన్నార. వైఎస్ విగ్రహం పక్కన అంబేద్కర్ విగ్రహం ఉంటే ఇబ్బంది ఏమిటన్నారు. వైఎస్ షర్మిలకు మోడి ఫోన్ చేశారని, అంటే షర్మిల ఎవరు వదిలిన బాణం అనేది అర్థం అయిందన్నారు. షర్మిల మీద టిఆర్ఎస్ దౌర్జన్యం చేస్తే మోడి ఫోన్ చేశారన్నారు. కానీ అంబేద్కర్ విగ్రహం గురించి అందుకే మాట్లాడారు. ఇందిరాగాంధీ అందరికి సమాన హక్కు కల్పించాలి అని భూములు పంపిణీ చేశారు. ధరణి వల్ల మళ్లీ దొరల వైపు వెళుతున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకువస్తామని, వైఎస్ విగ్రహం ఉండోచ్చుకానీ అంబేద్కర్ విగ్రహం ఉండవద్దా అంటూ ప్రశ్నించారు.

## 9న సోనియాగాంధీ జన్మదినోత్సవం రక్తదాన శిబిరం నిర్వహణ

### భారీగా తరలిరావాలి: మల్లు రవి పిలుపు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా డిసెంబరు 9న పెద్ద ఎత్తున రక్తదాని శిబిరం నిర్వహిస్తున్నామని మాజీ ఎంపి మల్లు రవి పిలుపునిచ్చారు. బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో పెద్ద ఎత్తున రక్త దాన శిబిరం ఉందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ శిబిరంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు వచ్చి పాల్గొనాలన్నారు. రాజీవ్‌గాంధీ కింద ఏదైనా ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ సభ్యులకు చెక్‌లు పంపిణీ మధ్యాహ్నం బోజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## ఎసిబి కోర్టు మెమో కొట్టివేతపై

# హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సిట్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్‌లో భాగంగా వున్న మొయినాబాద్ పోలీసులు దాఖలు చేసిన మెమోను ఎసిబి కోర్టు కొట్టివేయ డాన్ని సవాల్ చేస్తూ సిట్ అధికారులు హైకోర్టులో బుధవారం నాడు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారణ గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భం గా అటు సిట్ తరపు న్యాయవాది, అటు నలుగురు నిందితుల తరపు న్యాయవాది హైకోర్టులో తమ తమ వాదనలు గట్టిగానే వినిపించారు. మొదట దీని పై సిట్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ ఫాం హౌస్ కుట్రకేసులో సిట్ పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేసిన తరువాతే సంతోష్, జగ్గుస్వామి, తుషార్, శ్రీనివాస్‌లను అనుమానితుల నుంచి నిందితులుగా చేర్చారని తెలిపారు. ఇందులో సిట్ పోలీసులకు ఎవరిపైనా కక్షలేదని, చట్టప్రకారం లభించిన ఆధారాలతోనే నలుగు రిని నిందితులుగా చేర్చారని ఆయన తెలిపారు.

### విచారణ నేటికి వాయిదా

ఇందులో భాగంగా ఈ కేసును విచారిస్తున్న ఎసిబి కోర్టులో మెమో దాఖలు చేశారని, అయితే ఎసిబి కోర్టు తన పరిధిని దాటి ఈ పిటిషన్‌ను కొట్టివేసిందని, ఇది సరైనది కాదని ఆయన వాదించారు. సిట్ తరపు న్యాయవాది వాదనలను డిఫెన్స్ న్యాయవాది తోసిపుచ్చారు. అసలు ఫాం హౌస్ కేసే అమాంబాపతుగా ఆయన అభివర్ణించారు.

కేవలం రాజకీయ కోణంలో భాగంగానే ఈ కేసును నమోదు చేశారని, సిట్ పోలీసులు చెబుతున్నదంతా కల్పిత కథనాలేనని, ఈ కేసులో అసలు డబ్బేలేదని, అటువంటపుడు కేసు ఎలా నమోదు చేస్తారని ఆయన వాదిం చారు.

మొదట సిట్ అధికారులు ఉదయం దాఖలు చేసిన లం చ్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించి మధ్యాహ్నం విచారణ చేసింది. అనంతరం దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో నిందితుల తరపున వాదిస్తున్న న్యాయవాదికి ఎసిబి కోర్టు నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. ఎసిబి కోర్టు సిట్ దాఖలు చేసిన మెమోను ఏ పరిస్థితుల్లో కొట్టి వేసిందనే విషయాన్ని, పరిధి దాటి వ్యవహారిం చిందనే అంశాన్ని తాము స్వయంగా పరిశీలిస్తామని హైకోర్టు పేర్కొంటూ అనంతరం దీనిపై విచారణను గురువారం నాటికి వాయిదా వేసింది.

## వ్యవసాయ మంత్రి పేరిట సైబర్ నేరగాళ్ల వాట్సాప్ సందేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్ల వాట్సాప్ సందేశాలు పంపుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా మంత్రి నిరంజన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల తన ఫొటోను డిపిగా పెట్టుకుని 9353849489 నంబర్‌తో వాట్సాప్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నా రన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఎవరూ ఇటువంటి వాటికి స్పందించవద్దని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో డబ్బులు ఈ నెంబరుకు పంపించవద్దని విజ్ఞప్తి చేశారు.



## గుజరాత్, హిమాచల్ ఓట్ల లెక్కింపు నేడే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** పోలింగ్‌ముగిసిన రెండురాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓట్లలెక్కింపు షురూ అవుతోంది. అభ్యర్థుల జాతకాలు మరో 24 గంటల్లో తేటతెల్లం అవుతాయి. గురువారం ఉదయంనుంచి నిర్దేశించిన లెక్కింపు కేంద్రాల్లో ఇప్పటివరకూ స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపరిచిన ఇవిఎంలు తెరుచు కోనున్నాయి. 182 నియో జకవర్గాల గుజరాత్‌లోను, 68 నియోజకవర్గాల హిమాచల్‌ప్రదేశ్‌లోనూ ఓట్లలెక్కింపునకు అధికా రులు విస్తృత ఏర్పాట్లు చేసారు. వీటితోపాటే యుపిలోనిమెయిన్‌పురి లోక్‌సభస్థానం, ఐదురాష్ట్రాల్లోని ఆరు అసెంబ్లీస్థానాల ఓట్లలెక్కింపు కూడా గురువారమే నిర్వహిస్తారు. రామ్‌పూర్, ఖతౌలి, పదమ్‌పూర్, రాజస్థాన్‌లోని సర్దార్‌శహర్, బీహార్‌లోని కుర్హని, ఛత్తీస్‌ఘర్‌లోని భానుప్రతాపూర్‌లలో ఉప ఎన్నికలు జరిగాయి. గుజరాత్‌లోని 182 నియోజకవర్గాలకు 37 లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేసారు. అహ్మదాబాద్,లలో మూడు లెక్కింపుకేంద్రాలు, సూరత్, ఆనంద్‌జిల్లాల్లో రెండేసి చొప్పున కేంద్రాలుంటాయి. గుజరాత్ ముఖ్య ఎన్నికల అధికారి పి.భారతి మాట్లాడుతూ ఇవిఎంలు, పోస్టల్ బ్యాలట్లను ఒకేసారి లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఇక హిమాచల్‌ప్రదేశలో కూడా ఓట్లలెక్కింపుకోసం విస్తృత ఏర్పాట్లుచేసారు. మొబైల్‌ఫోన్లు, ఐపాడ్, లాప్‌టాప్ ఇతర రికార్డింగ్ ఉత్పత్తులను ఉపకరణాలను లోపలికి నిషేధించారు. గుజరాత్‌లో తొలివిడత 788 మంది అభ్యర్థులు పోటీచేయగా రెండో విడతగాజరిగిన ఎన్నికల్లో 833 మంది అభ్యర్థులు మొత్తంగా పోటీచేసారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 68 నియోజకవర్గాలకుగాను మొత్తం 412 మంది అభ్యర్థులు పోటీచేసారు. గెలుపు ఓటములు మరో 24 గంటల్లో వెల్లడి అవుతాయి. పోటీచేసిన అభ్యర్థులంతా కూడా తీవ్ర ఉత్కంఠతో ఫలితాలకోసం ఎదురుచూస్తున్నారు.

## రైల్వే బోర్డు విద్యుత్ అదనపు సభ్యుడిగా బసుదేవ్ పాండా

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 7 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు విద్యుత్ విభాగం ట్రాక్షన్ అదనపు సభ్యుడిగా బసుదేవ్ పాండాను నియమిస్తూ కేంద్రప్రభుత్వ పంపిణీ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సర్వీసు క్యాడర్ చెందిన బసుదేవ్ పాండా ప్రస్తుతం తూర్పు తీర రైల్వే జోన్‌లో ప్రిన్సిపాల్ చీఫ్‌ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. తాజాగా రైల్వే బోర్డు జారీ చేసిన ఆదేశాల మేరకు ఆయన రైల్వే బోర్డుకు ట్రాక్షన్ అదనపు సభ్యుడిగా బదిలీ అయ్యారు.

## విఆర్‌ఒల సాధక బాధకాలను గాలికొదిలేసిన ప్రభుత్వం

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** గ్రామరెవెన్యూ వ్యవస్థకు విఆర్‌ఓలు పట్టుకొమ్మలని, వారితో గొడ్డు ప్రభుత్వం గొడ్డు చాకిరి చేయించుకుంటుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వారి సాధక బాధకాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిఎం హామీలు గాలి మాటలుగా మిగిలాయని ట్వీట్ చేశారు. విఆర్‌ఎల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

## జీరో కొవిడ్ నిబంధనలు సడలించిన చైనా

**చైనా, డిసెంబరు 7:** జీరో కొవిడ్ నిబంధనలను సడలిస్తూ బుధవారం చైనా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దాదాపు 10 రోజులుగా డజనుకు పైగా నగరాల్లో జీరో కొవిడ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు ఆందోళనలకు దిగిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడడం విశేషం. కొత్త నిబంధనల ప్రకారం తరచూ కొవిడ్ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు. అంతేకాకుండా, లక్షణాలు లేని, స్వల్ప లక్షణాలు ఉన్న వారు ఇంట్లోనే ఏకాంతంలో గడపొచ్చు. గతంలో ఇటువంటి లక్షణాలు ఉన్నవారిని బలవంతంగా వైద్యశాలలకు తరలించేవారు. గతంలో ఏదైనా భవనంలో కొవిడ్ కేసు వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని సీల్ చేసేవారు. కానీ ఇక ఆ విధానం అమలు చేయరు. ఆ భవనం నుంచి బయటకు వెళ్లే మార్గాలను తెరిచే ఉంచుతారు. ఈ విషయాన్ని బీజింగ్‌లోని నేషనల్ హెల్త్ కమిషన్ ప్రకటించింది. చైనాలో కఠిన లాక్‌డౌన్లతో జీరోకొవిడ్ పాలసీని అమలు చేసి వైరస్ కట్టడి చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ భావించారు. దీనిని సిసిపి ఘనతగా ప్రచారం చేయాలని అనుకున్నారు. ఈ క్రమంలో వైరస్‌పై ప్రజాయుద్ధం ప్రకటించారు. వైరస్ వ్యాప్తి చెందిన ప్రాంతాల్లో డజన్ల కొద్దీ అధికారులను విధుల నుంచి తొలగించారు. నగరాల్లో లాక్‌డౌన్‌లు విధించారు. లాక్‌డౌన్‌లపై ప్రశ్నించిన ప్రజలు, వైద్య నిపుణుల నోళ్లను బలవంతంగా మూయించారు. దీని అమలను డిజిటల్ నిఘా కిందకు తీసుకొచ్చారు. దీంతో ప్రజలు బయటకు కదలాలన్నా ఇబ్బందికరంగా మారింది. మరోవైపు చైనా ఆర్థిక వ్యవస్థకు ఇవి భాగంగా పరిణమించాయి. దీంతోపాటు గ్వాంగ్‌ఝూ, బీజింగ్ వంటి పలు చోట్ల ఆందోళనలకు కారణం అయ్యాయి. ఈ నేపథ్యంలో దాదాపు 10 నిబంధనల్లో చైనా సడలింపులు ఇచ్చింది.

## బిసిల సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ఏపీ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురంద్రేశ్వరి డిమాండ్ చేసారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏపీలో బీసీ సంక్షేమానికి కార్యచరణ చేపట్టిన ఘనత తమ తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దన్నారు. బీసీల సంక్షేమపట్ల అధికార వైకాంగ్రెస్ పార్టీ ఏమాత్రం ఆసక్తి లేదన్నారు.బీసీ కులాల నడుమ ప్రత్యేక కార్పొరేషన్లు పేరుతో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం చిచ్చుపెట్టిం దన్నారు. బీసీలకు గౌరవం ఇచ్చిన ఖ్యాతి భారతీయ జనతాపార్టీకే దక్కుతుం దన్నారు.బీసీ వర్గానికి చెందిన నరేంద్రమోడీని ప్రధానిని చేసిన ఘనత బిజెపికే దక్కుతుం దన్నారు. సీఎం జగన్ తన మాయమాటలతో బీసీలను మరోసారి మోసం చేశాన్నారు.బీసీలంటే ఆయన కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు.బీసీలకు నిజంగా ఆయన ఏమీ చేసారో చెప్పాలని పురంద్రేశ్వరి ప్రశ్నించారు. రాష్ట్రంలోని బీసీలం దరికి సమన్యాయం జరగాలంటే అదొక్క బిజెపి వలనే జరుగుతుందన్నారు.

## గురుద్వారాను సందర్శించిన ప్రిన్స్‌ఛార్లెస్



**లండన్, డిసెంబరు 7:** బ్రిటన్ రాజధాని లండన్‌కు కొద్దిదూరంలో లూటన్‌లో కొత్తగా నిర్మించిన గురునానక్ గురుద్వారాను ప్రిన్స్ ఛార్లెస్ సందర్శించారు. అక్కడప్రత్యేక పూజలునిర్వహించారు. అక్కడ ప్రజల్లో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కిచెన్ వలంటీర్లను కలుసుకున్నారు. సిక్కుపాఠశాలను నిర్వహిస్తున్న వారిని కూడా కలుసుకున్నారు. అనంతరం పంజాబీ, సాంప్రదాయ సంగీతంనేర్చుకుంటున్న విద్యార్థులతో ముచ్చటించారు. ప్రిన్స్ ఛార్లస్‌కు ఇతర మతాలపిల్లలు ఘనస్వాగతం పలికారు.అక్కడివారికి ప్రిన్స్ భారతీయ సాంప్రదాయం ప్రకారం నమస్తే పెట్టారు. నేలపై కూర్చున్నారు. గురుద్వారాలోని ఏడాదిలో 365 రోజులు శాఖాహారభోజనాన్ని వేడివేడిగా అందిస్తుంది. కరోనవైరస్ చెలరేగిన సమయంలోకూడా గురుద్వారా కోవిడ్ వ్యాక్సిన్ క్లినిక్‌ని కూడా నిర్వహించింది. యూకెలోనే ఇది మొదటిది వ్యాక్సిన్లకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని నియంత్రించడం కొవిడ్ టీకాలు వేసుకునేలా అవగాహనపెంచడంపై ఈక్లినిక్ పనిచేసింది. గురుద్వారాలో లంగార్‌పై ప్రిన్స్ ఛార్లెస్ నిర్వాహకులను ప్రశంసలతో ముంచెత్తారు.

## సిబిఐ కేసులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** దేశవ్యాప్తంగా కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ నమోదుచేసిన కేసులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా ఉన్నాయని కేంద్రం పార్లమెంటుకు తెలిపింది. ఐదేళ్లలో ప్రజాప్రతినిధులపై ఎపిలోనే అత్యధిక సిబిఐ కేసులు ఉన్నట్లు వెల్లడించింది. 2017:22 మధ్య కాలంలో ఎపిలో సిబిఐ అత్యధికంగా పది కేసులు నమోదుచేసింది. తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలున్నాయి. ఈ రెండురాష్ట్రాల్లో ఆరు కేసులచొప్పున సిబిఐ కేసులునమోదుచేసింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పార్లమెంటుకు తొలిరోజే ఈ వివరాలను వెల్లడించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో ఐదు, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, తమిళనాడులో నాలుగు, మణిపూర్‌లోమూడు, ఢిల్లీలో మూడు, బీహార్‌లో మూడు, జమ్ముకాశ్మీర్‌లో రెండు, కర్ణాటకలో రెండుకేసులున్నాయి. హర్యానాలో ఒకటి, ఛత్తీస్‌ఘర్‌లో ఒకటి, మేఘాలయలో ఒకటి, ఉత్తరాఖండ్‌లో ఒకటి,మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, లక్షద్వీప్‌లలో ఒక్కో కేసు నమోదయినట్లు జితేంద్రసింగ్ తెలిపారు. అదేసమయంలో ఎంపిలు, ఎమ్మెల్యేలపై సిబిఐ 56 కేసులు నమోదుచేసింది. వీటిలో 22 కేసుల్లో సిబిఐ ఛార్జిషీట్లు నమోదుచేయడం కూడా జరిగిందని కేంద్ర మంత్రి పార్లమెంటుకు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,157 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5175 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,54,043 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,978మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం నలుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 68కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో7 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## పసికూనలను కాల్చి చంపిన కసాయితల్లి

### కన్నవారు, కట్టుకొన్న వాడు దూరమయ్యాడన్న ఆవేదన



**రామసముద్రం, డిసెంబరు 7 ప్రభాతవార్త:** రామసముద్రం మండలంలోని కుర ప్పల్లె గ్రామానికి చెందిన జ్యోతి తన పిల్లలను తానే కాల్చి, తాను కాల్చుకోవాలన్న ఉద్దేశ్యంతో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోబోయిన సంఘటన బుధవారం కర్ణాటక బోర్డర్‌లో జరిగింది. కర్ణాటక పోలీసుల కథనం మేరకు పుంగనూరు మండ లంలోని బట్టందొడ్డి గ్రామానికి చెందిన లలితమ్మ, శంకరప్పల కుమార్తె జ్యోతి. అయితే జ్యోతి విద్యాభ్యాసం తన అవ్వతాతల వద్ద జరిగింది. ఈ నేపథ్యంలో కర్ణాటక బోర్డర్‌కు చెందిన ఓ వ్యక్తితో కులాంతర వివాహం చేసుకొంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. కొంతకాలం వీరి సంసారం సజావుగా సాగింది. అయితే ఇటీవల జ్యోతిని భర్త వదిలివేశాడు. పుట్టింటివారు కులాంతర వివాహం సాకుతో ఇంటికి రానివ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తాను కన్న పిల్లలను తాను తనువు చాలించాలన్న ఉద్దేశ్యంతో కోలార్ జిల్లా ముళబాగల్ పట్టణంకు చెందిన హనుమాన్ బెట్ట బండమీద ఇద్దరి పిల్లలను కిరోసిన్ పోసి నిప్పుపెట్టింది. తరువాత తానుకూడా నిప్పు పెట్టుకునే లోపు స్థానికులు పల్లిపాల్యం వాసులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి కర్ణాటక పోలీసులు వచ్చేలోపు ఇద్దరు పిల్లల్లో ఒకరు మృతిచెందారు. మరొకరు కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సంఘ టనపై కర్ణాటక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటకలో మహారాష్ట్ర వాహనాలపై రాళ్లు రువ్విన ఘటన..

# హోంమంత్రి అమిత్‌షాకు అంతా వివరిస్తాం

### • మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

**ముంబై, డిసెంబరు 7:** కర్ణాటకలో మహారాష్ట్ర ట్రక్కుపై అక్కడి ఆందోళనకారులు రాళ్లు రువ్విన ఘటనపై హోమ్‌మంత్రి అమిత్‌షాకు తాను తెలియజేస్తానని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్ అన్నారు. కర్ణాటకలో దాడుల ఘటనలపై ఆయన తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంఘటనను ఖండిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి బిఎస్ బొమ్మైకి దేవేంద్రఫడ్నవీస్ ఫోన్ చేసి మాట్లాడారు. తన ఆవేదనను వ్యక్తపరిచారు. కర్ణాటక రక్షణ వేదిక (కెఆర్‌వి)కు చెందిన కార్యకర్తలు మహారాష్ట్రకు చెందిన అయిదు లారీలపైన రాళ్లు రువ్వారు. అంతేకాకుండా బెలగావ్ సమీపంలోని హైర్‌బాగేవాడి టోల్‌ప్లాజా వద్ద ఆందోళనకారులు మంగళవారం మహారాష్ట్రకు చెందిన వాహనాల నంబరుప్లేట్లకు నల్లరంగు పూసారు. ఈ విషయాన్ని తాను వ్యక్తిగతంగా పరిశీలిస్తానని, అలాగే రాళ్లు రువ్విన ఘటనలకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై హామీ ఇచ్చారు. అంతేకాకుండా మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలు, ముఖ్యంగా బస్సులకు, ట్రక్కులకు భద్రత కల్పిస్తామని



అన్నారు. దేశంలో ఎక్కడికైనా వెళ్లేందుకు ప్రతిఒక్కరికి హక్కు ఉంది. ఎవరిని ఎవరూ ఆపలేరు. ఈ విషయంలో కర్ణాటక ముఖ్యమంత్రి త్వరితగతిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి కర్ణాటకు వచ్చే వారికి రక్షణ కల్పించాలని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. ఇదిలా ఉండగా.. కర్ణాటకలో మహారాష్ట్ర వాహనాలపై దాడి ఘటనలపై తాను ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో మాట్లాడతానని మహారాష్ట్ర ఎక్సయిజ్ మంత్రి శంభురాజ్ దేశాయి అన్నారు. అలాగే.. మహారాష్ట్ర నుంచి కర్ణాటకకు వెళ్లే ప్రజలకు ప్రాణాలకు భద్రత కల్పించేందుకుగాను కర్ణాటక డిజిపితోనూ మాట్లాడతానని అన్నారు. అలాగే ఇకముందు ఘర్షణలకు జరగకుండా చూస్తానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే వర్గానికి చెందిన ఓ నాయకుడు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితిని తాము ఎంతమాత్రం ఆమోదించలేమని, రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిపై హోమ్ మంత్రి అమిత్‌షాకు స్వయంగా కలిసి వివరిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా.. కర్ణాటకలోని కాంగ్రెస్ పార్టీ వారు కర్ణాటక రక్షణ వేదిక కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మహారాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కేశవ్‌ఉపాధ్యాయ్ ఆరోపించారు. మహారాష్ట్రనుంచి వచ్చిన వాహనాలపై రాళ్లు రువ్వేందుకు కెఆర్‌వి కార్యకర్తలను ఉసిగొల్పారని అన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.


**AP CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. 06/MAU61-USI0HB(BG)/21/2022-HB Dt. 01.12.2022
**E PROCUREMENT TENDER NOTICE**
**TENDER CUM- REVERSE AUCTIONING OR REVERSE TENDERING**
**Name of Work: "Providing External Electrical works and other essential items to the 14 additional court halls of the AP High Court, Nelapadu"** - Tender cum reverse Auction/Reverse Tendering – Estimate Amount of **Rs. 4,65,00,000/-**
The bid can be downloaded on AP e-procurement portal from **12.12.2022 to 27.12.2022 up to 14.00 Hrs.** Due date for submission of Bid **27.12.2022 up to 15.00 Hrs,** Technical bid opening **27.12.2022 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

కార్మిక రాజ్య బీమా సంస్థ
कर्मचारी राज्य बीमा निगम
EMPLOYEES' STATE INSURANCE CORPORATION
(Ministry of Labour & Employment, Govt of India)
क.रा.बी.नि E.S.I.C
Regional office, 5-9-23, Hillfort Road, Adarshnagar, Hyderabad-500063
No:52.W/17/21/SR-RCP/2022-PMD Dated: 06/12/2022
**NOTICE INVITING e-TENDERS**
The Additional Commissioner & Regional Director, ESI Corporation, Hyderabad invites Online Percentage Rate bids in two bid system through e-tendering mode through CPP Portal from enlisted and eligible contractors/agencies with appropriate class and category as specified in respective NIT documents for the following Works:-

| Sl. No. | Name of the work & Location | Last date for submission of bids |
|---|---|---|
| 1 | e-Tender ID No.2022_ESIC_727217_1 Demolition of existing old Staff Quarters at ESI Hospital Premises,Warangal, Telangana. Tender Value: Rs. 28,41,322-00 | 27/12/2022 UP TO 11.00 AM |
| 2 | e-Tender ID No.2022_ESIC_727356_1 Demolition of existing old Staff Quarters at ESI Hospital Premises, RC Puram, Telangana. Tender Value: Rs. 28,61,286-00 | 27/12/2022 UP TO 11.00 AM |
| 3 | e-Tender ID No.2022_ESIC_727319_1 Demolition of existing Staff Quarters and ESI Dispensary at Ramagundam, Telangana. Tender Value: Rs. 27,11,616-00 | 27/12/2022 UP TO 11.00 AM |
| 4 | e-Tender ID No.2022_ESIC_727381_1 Providing CAMC services to 2 lifts installed at ESI RO, Hyderabad for the period from 2022-25 Tender Value: Rs. 10,82,000-00 | 27/12/2022 UP TO 11.00 AM |

The bid forms and other details can be obtained from the website www.esic.nic.in/tenders & https://eprocure.gov.in/eprocure/app.
Sd/-
Addl. Commissioner & Regional Director

వార్త

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.

-శామ్యూల్ జాన్సన్

# కొండెక్కుతున్న బతుకులు!


గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరోకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాదిమంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం అటుంచి కడుపునిండా తిండిలేక పౌష్టికాహారం లోపించి గిరిపుత్రులు కంటి వ్యాధులతోసహా అనేక రోగాలకు గురవుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన లక్షలాదిమంది గిరి బాలబాలికలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో క్రమేపీ అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అనేక గిరిజన ప్రాంతాలు అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్య్రం ప్రకృతితో పాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదు. గిరిజనుల కోసం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు లభించడం లేదు. ఇప్పటికీ వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని ఈ గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎర్రబస్సు ఎక్కనివారే కాదు చూడని వారు కూడా ఎందరో ఉన్నారు. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. అడవులతో వారి జీవనం పెనవేసుకొని ఉంటుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో ఎనిమిదిన్నర కోట్ల మంది ఆదివాసీ జనాభా ఉన్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఆ జనాభాలో 460కిపైగా ఆదివాసీ తెగలు ఉండగా 90శాతంపైగా అటవీ ప్రాంతాల్లో వ్యవసాయం, వేట,అటవీ ఉత్పత్తులతోపాటు పోడువ్యవసాయంపైకూడా జీవనం సాగిస్తున్నారు. ఆదివాసీ జనాభా మిగిలిన దేశాలతో పోలిస్తే భారతదేశంలోనే ఎక్కువగా ఉంది. రాజ్యాంగం 10వ భాగంలోని 6,5 షెడ్యూల్ ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల సంరక్షణ కోసం నిర్దేశించబడ్డాయి. ఐదోవ షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఒడిశా,రాజస్థాన్, బీహార్,తదితర ఎనిమిది రాష్ట్రాల్లో గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్నారు. మేఘాలయ, మిజోరం, నాగాలాండ్ తదితర ఈశాన్య రాష్ట్రాలు ఆరో షెడ్యూల్‌లో ఉన్నాయి. గిరిజనులకు గతం నుంచి ఉన్న సంప్రదాయ హక్కులను భవిష్యత్తులో స్వేచ్ఛగా అనుభవించడానికి షెడ్యూల్ తెగలు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేసి గిరిజనుల ఆర్థిక,విద్య, సామాజికప్రగతిపై ప్రత్యేక శ్రద్ధచూపడానికి ఈప్రాంతాలనుషెడ్యూల్ ప్రాంతాలుగా ప్రకటించారు. ఇలాఎన్నో ప్రత్యేక చట్టాలు, లక్ష్యాలు నిర్ణయించినా అమలులోకి వచ్చేసరికి ఆదివాసులకుఅన్యాయమే జరుగుతున్నది. అన్నింటికంటేముఖ్యంగా వైద్యం, విద్య విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. ఇతర విషయాలు ఎలాఉన్నా వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం మాత్రం క్షమార్హం కాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి వారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే గిరిజనులకు కేటాయించిన నిధులు ఇతరప్రాంతాలకు తరలిస్తున్నారనేఆరోపణలు రావడంతో 1970లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీంరావును తొలిగిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హైమండర్ఫ్ నివేదికను అమలుచేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఆ ఐటిడిఏల ద్వారా యేటా వందలాది కోట్లు ఖర్చుపెడుతున్నారు. భవనాలు నిర్మిస్తున్నారు. డాక్టర్లను, కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తున్నారు. కానీ వారిని అక్కడికి పంపి గిరిజనులకు వైద్య సేవలు అందించేలా చేయడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. గిరిజనులకు అందుబాటులో ఉంచలేకపోతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు, నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకాలు సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. మొన్న కరోనా సమయంలో గిరిజన ప్రాంతాల్లో ఎంతమందిని ఈ వ్యాధి పొట్టన పెట్టుకున్నదో నేటికీ లెక్కలు లేవని చెప్పొచ్చు. మౌలిక వసతులు అందుబాటులోకి వస్తేనే తప్ప గిరిజనుల ఆరోగ్య స్థితిగతుల్లో మార్పులు రావని స్పష్టంగా తెలిసినా పాలకులు ఆ కోణంలో అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. గిరిజనులకు ఆరోగ్యపరంగా కనీస సౌకర్యాలు అందించాలంటే వైద్యసేవలను విస్తరించాల్సిన అవసరం ఉంది. దానితోపాటు గ్రామస్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందితో గిరిజన ఆరోగ్య కమిటీలను నియమించి ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రయత్నం నిరంతరం జరగాలి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వం నియమించే వైద్యులనుకిందిస్థాయి సిబ్బందినిఅందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి. గిరిజనుల సామాజిక,ఆర్థిక జీవనయానం సాఫీగాసాగాలంటే మౌలిక వసతులు, ఆరోగ్యసేవలు, అక్షరాస్యత అత్యవసరమనేది పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.



క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# ప్రజావాక్కు

## డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట పడాలి

డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉన్నట్లు స్మగ్లింగ్ ఇన్ ఇండియా నివేదికలో వెల్లడి కావడం ఆందోళన కలిగిస్తుంది. మత్తుతో జీవితాలు చిత్తవుతాయనితెలిసినా యువతమత్తుకు బానిసలవుతున్నారు. ఒకప్పుడు ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్,చెన్నై, బెంగళూరు వంటి మహానగరాలకే పరిమితమైన డ్రగ్స్ వ్యాపారం నేడు నగరాలకు పాకింది. విశాఖ, గుంటూరు మొదలైన నగరాలలో కూడా పోలీసుల దాడులలో డ్రగ్స్ పట్టుబడుతున్నది. సులభంగా డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు ఈ వ్యాపారంలో దిగుతున్నారు. కళాశాల విద్యార్థులే లక్ష్యంగా మత్తు మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం జరుగుతుందని దర్యాప్తు అధికారులు తెలుపుతున్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను పాఠశాల, కళాశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రాయలసీమ ద్రోహులా?

కర్నూల్‌లో నిర్వహించిన గర్జన సభకు రానివారంతా రాయలసీమ ద్రోహులేనని మంత్రి బుగ్గన సెలవిచ్చారు. రాయలసీమ జనాభా సుమారు రెండు కోట్లమంది. సభకు వచ్చింది పట్టుమని పదిహేను వేలమంది కూడాలేరు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రితోసహా చాలా మంది వైకాపా నేతలు సభకురాలేదు. మరి వారంతా రాయలసీమ ద్రోహులేనా? లేక సభకు రాని వారంతా కర్నూలుకు హైకోర్టును తరలించాలని కోరుకోవడం లేదా? ప్రజలు మిమ్మల్ని నమ్మడం లేదా?

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సంకల్పసిద్ధి మరో అగ్రిగోల్డ్?

విజయవాడకు చెందిన సంకల్పసిద్ధి మోసాలు రోజూ పత్రికల్లో వస్తున్నాయి. సంస్థ లావాదేవీలు వందలకోట్ల రూపాయలుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించాలి. చట్టాలను, రిజర్వ్‌బ్యాంక్ నిబంధనలు ఉల్లంఘించి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయం పన్నుశాఖ, కేంద్ర నేర పరిశోధన సంస్థ సి.బి.ఐ.లు రంగంలోకి దిగి పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలి. ప్రజల ఆస్తులకు కాపలా ఉంటామన్న కుహనా మేధావులు ఇటువంటి కుంభకోణాలపై పెదవి విప్పరు. ప్రజల సంపాదనంతా వృథా అవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్య నగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాల్లో ఢిల్లీ,పూణె,అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి. ఏళ్ల తరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కని వ్యాధులుపట్టుకొస్తున్నాయి. అభివృద్ధిఅనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా ప్రజల ఉసురుతీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి. పరిశ్రమలు కాలుష్యాన్ని బయటికి వదలకుండా ఈటి పిలను ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధనలు ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలక పక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవి తు.చ తప్పకుండా పనిచేస్తున్నాయి. అయితే అధికార పార్టీని తిడుతూ కూర్చోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదుపైగా వారికి రాజకీయ నాయకులపై చులకనభావం కలుగుతుంది. వారిని అసహ్యించుకుంటారు. అయితే వారు ఏవీ పట్టించుకోరు. అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్టుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను,దేశంలోను ఉన్న ప్రతి పక్షాల లక్ష్యంఒక్కటే పాలకపక్షాలను విమర్శించి, గద్దెదించడమే.

-మిథునం, హైదరాబాద్

## నిరుపయోగంగా స్టేషన్లలోని వసతులు

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అన్ని వసతులతో నిర్మించినప్రయాణికులు వేచిఉండే గది,మరుగుదొడ్లు 24 గంటలు తాళాల వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాము ఎక్కాల్సిన రైలు కొరకు ప్రయాణికులు లగేజీలతో ప్లాట్ ఫారాలపైనే నిరీక్షించాల్సి వస్తుంది. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీ ఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

-ఎం.రాజేష్, నెల్లూరు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉక్కు పరిశ్రమలపై ఉక్కుపాదమెందుకు?

**బయ్యారానికి 20 కి.మీ సమీపంలోనే సింగరేణి బొగ్గు గనులున్నాయి. బయ్యారానికి 4.కిమీ సమీపంలో దక్షిణమధ్య రైల్వే లైనుఉంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కానున్న బయ్యారం పెద్ద చెరువు ద్వారా పరిశ్రమకు కావలసిన నీటి అవసరం తీరుతుంది. వేల ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు ఉక్కు పరిశ్రమకు కావలసిన ఖనిజాలు, వనరులన్నీ బయ్యారానికి అందుబాటులో ఉన్నాయి. నీళ్ల తప్ప ఏ వనరులూ ఖనిజాలు అందుబాటులో లేని విశాఖ స్టీల్స్ పెద్దఎత్తున లాభాలు గడిస్తుంటే అన్నీ ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమపెడితే విశాఖకంటే ఎక్కువ లాభాలు రావాలి కాని నష్టాలు ఎలావస్తాయి.**

గౌని ఐలయ్య

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యంకాదని, పరిశ్రమకు అవసరమైనంత ఖనిజ నిల్వలు లేకపోవడం, ఉన్న ఖనిజం కూడా అంత నాణ్యమైనది కాకపోవడం వలన ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం లేదని కేంద్రపెద్దలు సెలవిచ్చారు. విభజన చట్టంలో సెయిల్ ఆధ్వర్యంలో 30వేల కోట్లతో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేస్తామని, ఆరు నెలల్లో ప్రక్రియ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని కేంద్రం అమలు చేయకుండా ఎనిమిది సంవత్సరాలు సాగదీసి ఇప్పుడు సాధ్యంకాదంటున్నది. బయ్యారం స్టీల్‌ప్లాంట్ ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ. 1969లో రష్యా భాగస్వామ్యంతో బయ్యారంలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ కొందరు ఇక్కడ నక్సలైట్ల ప్రభావాన్ని సాకుగా చూపి వెనక్కి కొచ్చారనే చర్చ కూడా ఉంది. 1954 నుండి బయ్యారం ప్రాంతంలో ఇనుప ఖనిజం మైనింగ్ జరుగుతుంది. కొన్ని మైనింగ్ కంపెనీలు ఇక్కడ ఇనుప ఖనిజాన్ని వెలికి తీసి విదేశాలకు కూడా ఎగుమతి చేశాయి. ఆ తర్వాత 2005లో ఒక మైనింగ్ కంపెనీ 60 ఎకరాలలో లీజు పొంది 2010 వరకు మైనింగ్ నిర్వహించింది. అధికారిక లెక్కల ప్రకారమే నాలుగు లక్షల టన్నుల ముడి ఖనిజాన్ని వీరు వెలికి తీసి తరలించుకుపోయారు. ఈ క్రమంలోనే ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బయ్యారంతోపాటు గార్ల, నేలకొండపల్లి మండలాల పరిధిలోని మొత్తం ఒక లక్షా41 వేల ఎకరాల పరిధిలోని ఇనుప ఖనిజాన్ని రక్షణ స్టీల్స్‌కు కేటాయిస్తూ 2010 జీవో నెం.69ని విడుదల చేశారు. బయ్యారం ఉక్కును ప్రైవేట్ పరిశ్రమకు కేటాయించడానికి వ్యతిరేకంగా వివిధ పార్టీలు, సంస్థలు పెద్దఎత్తున ఆందోళన సాగించిన ఫలితంగా వైఎస్సార్ మరణానంతరం వచ్చిన రోశయ్యగారు ప్రభుత్వం రక్షణస్టీల్స్ ఒప్పందాన్ని రద్దు చేశారు. 2005 నుండి బయ్యారంలో కొనసాగుతున్న మైనింగ్ లీజులను రద్దు చేయాలని, బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమలను ఏర్పాటుచేయాలనే ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా కొనసాగింది. 2014 ఫిబ్రవరి 18న ఆమోదించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రబిల్లులోని 13షెడ్యూల్‌లో బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రప్రభుత్వం పేర్కొంది. ఆంధ్రాకు పోలవరం ప్రాజెక్టు హామీ ఇవ్వడం వలన ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో ఊరడింపుగా నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందనే విషయాన్ని కూడా గమనంలో ఉంచుకోవాలి. విభజన హామీ అయిన బయ్యారం ఉక్కుపై ప్రజా ఉద్యమాలు జరిగిన సందర్భంలో కంటితుడుపుగా టాస్క్‌ఫోర్స్ కమిటీలు వేయడం, సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేస్తున్నామని చెప్పడం చేస్తూ వచ్చారు. పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన వనరులను రాష్ట్రం సమకూర్చటం లేదని కొంతకాలం చెప్పారు. సెయిల్ బృందం బయ్యారంతో సహా



ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మైనింగ్ శాఖ వాళ్లు జాయింట్‌గా సుదీర్ఘ కాలం సర్వే నిర్వహించారు. ఈ సర్వే అంతా ఇక్కడి ఖనిజం ఎంత ఉంది? దాని నాణ్యతా ప్రమాణాలేంటి? అనే దాని చుట్టూ జరిగాయి. చిట్టచివరకు ఇప్పుడు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైనంత ఇనుప ఖనిజం బయ్యారంలో లేదని,ఉన్న ఖనిజంలో కూడా తగినంత నాణ్యత లేదని తేల్చి ఇక బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని ప్రకటించారు. బయ్యారం ఖనిజంలో నాణ్యత లేదనే వాదన కేంద్రం పదేపదే చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఉక్కుపరిశ్రమ దేశానికే తలమానికమైనది. నవరత్న హోదాతోపాటు లక్ష కోట్లకుపైగా ఆస్తులను,వివిధ రాష్ట్రాలలో శాఖలను కలిగిఉన్నది. స్టీల్ పరిశ్రమకు అవసరమైన ఇనుప ఖనిజం, డోలమైట్, బొగ్గు లాంటి ఖనిజాలేవి విశాఖకు అందుబాటులో లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 23 ఇనుప గనులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించిన ప్రభుత్వాలు విశాఖ స్టీల్స్‌కు ఒక్కటంటే ఒక్క క్యాప్టివ్‌మైన్‌ను కూడా కేటాయించలేదు. 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా, రాష్ట్రాల నుండి ఇనుప ఖనిజాన్ని విశాఖస్టీల్స్ తెచ్చుకొంటున్నది. నాలుగైదు వందల కిలోమీటర్ల దూరం నుండి ముడి ఖనిజాలను తీసుకువెళ్తున్న విశాఖస్టీల్స్ లాభాలలో ఎలా నడుస్తుంది? ఒకవేళ వాదన కోసం ఇక్కడి ఇనుప ఖనిజంలో నాణ్యత లేదని అంగీకరించినా బయ్యారానికి 150 కి.మీ దూరం మాత్రమే గల ఛత్తీస్‌గఢ్ నుండి నాణ్యత కలిగిన ఇనుప ఖనిజాన్ని తెచ్చుకోవడానికి ఇబ్బందేమి ఉండదు కదా? విశాఖ స్టీల్స్‌కు వెళ్లే మాదారం డోలమైట్‌గని బయ్యారానికి 10 కి.మీదూరంలోనే ఉంటుంది. బయ్యారానికి 20 కి.మీ సమీపంలోనే సింగరేణి బొగ్గు గనులున్నాయి. బయ్యారానికి 4.కిమీ సమీపంలో దక్షిణమధ్య రైల్వే లైనుఉంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కానున్న బయ్యారం పెద్ద చెరువు ద్వారా పరిశ్రమకు కావలసిన నీటి అవసరం తీరుతుంది. వేల ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు ఉక్కు పరిశ్రమకు కావలసిన ఖనిజాలు, వనరులన్నీ బయ్యారానికి అందుబాటులో ఉన్నాయి. నీళ్ల తప్ప ఏ వనరులూ ఖనిజాలు అందుబాటులో లేని విశాఖ స్టీల్స్ పెద్దఎత్తున లాభాలు గడిస్తుంటే అన్నీ ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమపెడితే విశాఖకంటే ఎక్కువ లాభాలు రావాలి కాని నష్టాలు ఎలావస్తాయి. పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాల గురించి ఇప్పుడు మాట్లాడుకోవాల్సిన సందర్భంకాదు. సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించిన తర్వాతనే 30వేల కోట్లతో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ పరిశ్రమగా బయ్యారం స్టీల్స్‌ను ఏర్పాటుచేస్తామని విభజన చట్టంలోని 13న పేరాలో పొందుపరిచింది. విభజన చట్టం ఇచ్చిన హామీగా బయ్యారం స్టీల్స్‌ను నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. సాధ్యాసాధ్యాలంటే ఇక్కడ ఆదివాసీ చట్టాలకు భంగం కలగకుండా, నిర్వాసిత సమస్యను కనిష్టస్థాయికి తగ్గించి, నిర్వాసితులతోపాటు గిరిజనులకు, స్థానికయువతకు లబ్ధిచేకూరేలా పరిశ్రమ నిర్మాణం చేపట్టడం తప్ప పెట్టాలా వద్దాఅనేదికాదు. విభజన చట్టంలో చేర్చినప్పుడే బయ్యారం ఉక్కుపరిశ్రమ నిర్మాణం ఖరారు చట్టబద్ధంగా నిర్ణయం జరిగిపోయింది. తిరిగి దానిపై చర్చ చేయడంలో అర్థంలేదు. ●

# రష్యా యుద్ధం ఇంకా ఎంత కాలం?

కనుమ ఎల్లారెడ్డి

ఒక అగ్రదేశం చిన్న దేశంతో ఇంతకాలం యుద్ధం చేయడం అందరిని నివ్వెరపరుస్తోంది. దాదాపు తొమ్మిది నెలల నుంచి సాగుతున్న రష్యా,ఉక్రెయిన్ యుద్ధంలో గెలుపెవరిదో, ఎవరి చెప్పుచేతుల్లో ఎవరు ఉండాలి అని తెలియని సందిగ్ధంలో ఇరు దేశాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇరు దేశాలు పట్టువీడటం లేదు. రాజ్యాల సయోధ్య ఫలించడంలేదు. రాజ్యాలు కూడా కేవలం సానుభూతి చూపిస్తున్నాయే కాని సరైన ప్రణాళికతో వ్యవహరించలేదనిపిస్తోంది. సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి చెప్పినా ఫలితం లేకుండా పోయింది. నేటి ఆధునిక యుగంలో యుద్ధం ఇంత దీర్ఘకాలం జరగడం ఇదే ప్రథమం. అదీ ఓ చిన్న దేశంతో. ఇక్కడ ఎవరి బలాలు ఎంత అని బేరీజు వేసుకుంటే రష్యాకే ఎక్కువ బలం ఉందని స్పష్టమవుతోంది. అయితే ఉక్రెయిన్ ధీటుగా ఎదుర్కొంటోంది. అదే ఇప్పటికీ రష్యాకు అంతు పట్టకుండా ఉంది. పశ్చిమ దేశాలు ఎన్ని ఆయుధాలు ఇచ్చినా ఉక్రెయిన్ పోరాట పటిమ కొనియాడదగ్గది. ఇవన్నీ బాగానే ఉన్నాయి. కాని ఇరువైపులా పౌరుల,సైనికుల ప్రాణనష్టం ఎంతో బాధకు గురిచేస్తుంది. సైనికులు అంటే దేశ రక్షణకొరకు ప్రాణాలు సైతం ఇచ్చేవారు. అయినా అనవసరంగా కాలు దువ్వి సైనికుల మరణాలకు ఇరుదేశాలు కారణం అవుతున్నాయి. పాపం రష్యా, ఉక్రెయిన్‌లలో కేవలం సైనికుల మరణం చాలా బాధ కలిగిస్తుంది. దాదాపు పదమూడు వేల మందికిపైగా సైనికులను పోగొట్టుకున్నాం అని ఉక్రెయిన్ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయంలో మాకు ఎటువంటి దాపరికాలు లేవని మా సైనికుల మృతులు వాస్తవంగా పదమూడువేల మంది ఉన్నారని ఇది కచ్చితమైన పారదర్శకతతో చెబుతున్నదని ఉక్రెయిన్ చెప్పడం గమనార్హం. అయితే అమెరికా ఈ విషయంలో రష్యానే ఎక్కువ సంఖ్యలో అంటే లక్షదాక సైనికులను కోల్పోయి ఉండవచ్చునిఇది కచ్చితమైన ఆధారమని అమెరికా ఆర్మీ అధికారులువెల్లడించారు. అయితే యూరోపియన్ అధిపతి ఉర్సులా వొన్డెర్ లెయన్ వాదన మరో రకంగా ఉంది. ఆయన లక్షవరకు ఉక్రెయిన్ సైనికులు మరణించి ఉండవచ్చని చెప్పారు. అయితే ఇది ఇరువైపు



లా ఉండవచ్చని చెప్పారు. ఇదిలా ఉండగా బ్రిటన్‌కు చెందిన ప్రముఖ టివి ప్రెజంటర్ బేర్ గ్రిల్స్ ఉక్రెయిన్‌లో పర్యటించారు. ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడితో భేటి అయ్యారు. ఉక్రెయిన్‌లో చాలా తీవ్రమైన చలి ఉంది. ప్రజలు చలికి వణికిపోతున్నారు. చాలాచోట్ల మంచుపడటం జరుగుతోంది. ఇదంతా ఒక ఎత్తైతే రష్యా, ఉక్రెయిన్ పౌరుల మౌలికవసతులపై దాడులు జరపడం ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. ఉక్రెయిన్‌కు ప్రతి రోజు గండమే. ప్రతిరోజు వారికి పోరాటమే అయినా ఉక్రెయిన్ ఏ మాత్రం బెదరడం లేదు. ప్రస్తుతం ప్రపంచం ఇప్పటివరకు చూడని ఓ కొత్త జెలెన్‌స్కీని చూస్తోంది అని గ్రిల్స్ పేర్కొన్నారు. గ్రిల్స్ మాట అటుంచితే రెండు దేశాలు శాంతికోసం ప్రయత్నాలు జరిపితే బాగుండు. ఇప్పటికే యుద్ధం భయానక వాతావరణం ఇరు దేశాల పౌరులు చూశారు. చూస్తున్నారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో పౌరులు, పసిబిడ్డలు, గర్భవతులు మొదలైన వాళ్లగురించి ఎవరు ఆలోచిస్తున్నారు? కనీసం వీరినైన ఈ దేశాలు చూడవా? కరుణించవా? పౌరుల సంక్షేమమే లక్ష్యం అనేవి ఉట్టి మాటలేనా? పౌరులు ఎదుర్కొనే కడగండ్లు వారికి పట్టవా? వారి కళ్లల్లో దైన్యం చూడరా? వారి కోసమైనా మీరు యుద్ధం విరమించలేరా? మీ పట్టుదల పోకడలు ఎంతకాలం? ఎన్నాళ్ల ఈ నరమేధం? శాంతి కోసం ఎందుకు ప్రయత్నాలు చేయరు? మేము అది కూలదోశాము,మా దాడిలో అవి ధ్వంసం అయినాయి అని గొప్పలు చెప్పుకుంటున్నా మిగతా దేశాలు ఎందుకు గట్టిగా పెదవి విప్పడం లేదు. శాంతికోసం దేశాలు ఏకమై ఎందుకు ప్రయత్నాలు చేయవు? ఇదేనా అంతర్జాతీయ సహాయ సహకారం, దేశ భద్రత, పౌరుల సంక్షేమం వీరికి పట్టదా అని సామాన్య పౌరులు నేడు రెండు దేశాలను ప్రశ్నిస్తున్నారు. దేశాలు ఎందుకు బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రతి దేశం శాంతి కోసమే కదా ఉండేది అని పలువురిని వేధిస్తున్న ప్రశ్న. ఒకదేశ పౌరుడిగా, ప్రజల సంక్షేమం, దేశాల ప్రగతి, సుస్థిర అభివృద్ధి సాధించాలంటే రెండు దేశాలు పట్టు వీడాలి. పౌరులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలి. ఏదేశం పైచేయి సాధించామని విర్రవీగరాదు. పౌరుల కోసం ఈ యుద్ధం విరమిస్తున్నామని అని రష్యా, ఉక్రెయిన్‌లు ప్రకటించాలి. ఈ ప్రకటనతో ప్రపంచం సంతోషిస్తుంది. కీవ్, మాస్కో ప్రజలు కూడా హర్షిస్తారు. ●

# సచివాలయాలు గ్రామస్వరాజ్యానికి సోపానాలు

రమాప్రసాద్ ఆదిభట్ల

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనా సంస్కరణల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఓ పెద్ద మార్పుకు బీజం వేసింది. సచివాలయ వాలంటీర్ వ్యవస్థల ఆలోచన, ప్రజల మేధావుల మన్ననలను అందుకుంటోంది. మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం సాకారమయ్యేందుకు బీజం పడిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అన్ని రాష్ట్రాలూ మన రాష్ట్రంవైపు చూసే విప్లవాత్మక మంచి మార్పు సచివాలయం/ వలంటీర్ వ్యవస్థలని నిపుణులు చెబుతున్నారు. నిజానికి ఏ నూతన వ్యవస్థ వచ్చినా ఆచరణలో కొత్తలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ప్రతి ఇబ్బందినీ అనుభవజ్ఞుల సూచనలతో సరిదిద్దుకునే ప్రయత్నాలు చేయాలి. లేకపోతే మొత్తానికే ప్రమాదం వచ్చే అవకాశం లేకపోలేదు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పనులన్నీ పారదర్శకంగా జరిగేలా, అంతా ఆన్‌లైన్ చేసేరు. అయితే ఉద్యోగులందరికీ సరిపోయే కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, డివైజర్లు సచివాలయాలకు సమకూరాయా? ఇచ్చిన పరికరాలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయి? నెట్‌వర్క్ సదుపాయం నిరంతరాయంగా అందుతోందా? అరకొర సదుపాయాలతోనే నెట్టుకొస్తున్నారా? ఇత్యాది విషయాలపై అధికార యంత్రాంగం నిశిత దృష్టిపెట్టాలి. విధి నిర్వహణకు, జవాబుదారీతనానికి పటిష్టమైన ప్రోటోకాల్ సచివాలయ వ్యవస్థలో అమలవుతోందా అనేది మరో ప్రశ్న. తర్వాత సచివాలయంలో ఉండే ఉద్యోగులందరూ సమానస్థాయి ఉద్యోగులే. అలాంటప్పుడు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, సచివాలయంలోనే ఉండే ఏ ఉద్యోగికి రిపోర్ట్ చేయాలి? అందరినీ అజమాయిషీ చేయగలిగే, అధికారులు ఉండే మరో ఉద్యోగి సచివాలయంలో ఉన్నాడా? అనే ప్రశ్నలు రాకమానవు. అయితే సచివాలయాలలో ఏ విభాగానికి సంబంధించిన పని ఆ విభాగం సెక్రటరీదే. అంటే ఎవరి దారి వారిదే. ఒకరు చేసే పనిమీద మరొకరికి కనీస ఆసక్తి, అవగాహన బాధ్యత ఉండదు. ఏదైనా పని అవకపోతే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో, ఎవరికి చెప్పుకుంటే పెండింగ్ పడినపని అవుతుందో తెలీదు. కనీసం ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో కూడా తెలీని పరిస్థితి. అసలు ఫిర్యాదు చేసుకోవడానికి సౌలభ్యమైన ఓ మార్గం సచివాలయాలలో కానీ లేకపోతే కొన్ని సచివాలయాలను కలిపిన ఓ సెంట్రలైజ్డ్ వ్యవస్థ ద్వారా కానీ ఇప్పటివరకు లేనేలేదు. పోనీ 1902 కాల్ సెంటర్ నెంబరుకు ఫోను చేసి ఫలానా పని కాలేదనే ఫిర్యాదుని నమోదు చేయమంటే ఆ ఆప్షన్ మాకు లేదు. ఆ సౌలభ్యం ఇక్కడ లేదనే సమాధానం అట్నుంచి వినిపిస్తుంది. పైగా ఫిర్యాదు అంతా విని ఈ విషయాన్ని మీ సచివాలయంలో చెప్పండి అనే ఉచిత సలహా అట్నుంచి వినబడుతుంది. ఉద్యోగులు చేయాల్సిన పనుల మీద పూర్తి అవగాహన కోసం, క్రమం తప్పని వ్యవస్థాపరమైన నిరంతర శిక్షణా వ్యవస్థ, శిక్షణాతరగతులు ఉండాలి. పైగా ఏవిభాగానికి సంబంధించిన సచివాలయ ఉద్యోగి,ప్రభుత్వంలోని ఆ ప్రధాన విభాగానికి అనుసంధానింపబడి ఉంటాడు. ఉదాహరణకు ఆరోగ్య



కార్యదర్శి ప్రభుత్వ ఆరోగ్యశాఖకు అనుసంధానింపబడి ఉంటాడు. ఆ ఉద్యోగి ఆరోగ్యశాఖ నియమాలకు, పద్ధతులకు అనుగుణంగా పనిచేయాలి. అలాగే తక్కిన ఉద్యోగులు వారికి సంబంధించిన శాఖా నియమాలను ఆచరించాలి. దీని కారణంగా అందరు ఉద్యోగులకు, అన్ని పనుల మీద కనీస అవగాహన ఉండని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక పైస్థాయి అధికారుల క్రమం తప్పని నిరంతర తనిఖీలు, సమీక్షలు, జవాబుదారీ తనం ఖచ్చితంగా ఉండాలి. ముఖ్యమంత్రి ఆ మధ్యకాలంలో వెలిబుచ్చిన అసంతృప్తి, తనిఖీలు నిర్దేశించిన స్థాయిలో జరగడం లేదనే విషయాన్ని చెప్పకనే చెబుతాయి. రెండు సంవత్సరాల కోవిడ్ మహమ్మారి పరిస్థితుల కారణంగా అధికారులకు ఉండే పనిభారం, కొందరి అధికారులకు ఉండే సహజ సిద్ధమైన నిర్లక్ష్యం, అలసత్వం, చిత్తశుద్ధిలోపించడం ఈ పరిస్థితికి కారణాలు కావొచ్చు. ఇక నగరాలు, పెద్ద పట్టణాల సంగతి అలాఉంచుదాం. గ్రామాల్లోని సచివాలయాల్లో పది మంది కార్యదర్శులు అవసరమా? పదిమందికీ సరిపడే పని గ్రామాలలో ఉంటుందా? ఒకవేళ ఉంటే ఎంతకాలం ఉంటుంది? అనేవి మరికొన్ని సందేహాలు. ఉదాహరణకు సర్వేయర్ ఉద్యోగం. ఓ గ్రామానికి సంబంధించి సర్వేయింగ్ పని ఎంతకాలం ఆగ్రామంలో ఉంటుంది? సర్వేయింగ్ పని అయిపోయేక, ఆ ఉద్యోగి ఏ పని చేయాలి? అనే దానిమీద స్పష్టత ఇంకా లేదు. ఇక శాశ్వత సచివాలయం ఉద్యోగులు పదిమందితోపాటు మరో ఇరవైమంది వలంటీర్లు ఉండనే ఉన్నారు. విధులు,విధానాల నిర్వహణలో వలంటీర్లు ఎవరికి జవాబుదారీ అనే విషయంలో పూర్తి స్పష్టత లేదు. అలాగే వలంటీర్లను అజమాయిషీ, నియంత్రణ చేసేది ఎవరనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. ఇలాంటి చిన్న సమస్యలు ఎన్నో. ఇలా వ్యవస్థాపరమైన సందేహాలు ఇంకెన్నో. ఇక సచివాలయాలకు అనుసంధానం చేసిన ఐదు వందల పైచిలుకు సేవలలో మెజారిటీ సేవల మీద సచివాలయ సిబ్బందికి అవగాహన లేకపోవడమేమరో సమస్య. విషయాలు తెలుసుకుందామనే చిత్తశుద్ధి గల ఉద్యోగులకు, విషయాలు నేర్చుకునేందుకు నిర్దిష్టమైన సరైన ఓఫానలైజ్జ్ మార్గం లేకపోవడం మరో సమస్య. కొందరు ఉద్యోగులకు విషయాలు తెలుసుకునే ఆసక్తి అంతగాలేకపోవడమూ ఇంకో సమస్య. ఇక ఉద్యోగుల సర్వీసు, ప్రమోషన్ కోణం. కొత్తగా వచ్చిన వ్యవస్థ కాబట్టి ఇంతకుముందున్న వ్యవస్థలకు సంబధించి అమలులో ఉన్న నియమాలు, నిర్దిష్టమైన నిబంధనలు కారణంగా సంస్థాగతమైన, విభాగపరమైన, న్యాయపరమైన, అర్హతలపరమైన, వ్యక్తిగతమైన ఇబ్బందులు, చిక్కులు లిటిగేషన్లు ఎన్నో ఉండనే ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూపోతే జవాబులు తెలియని ప్రశ్నలు, చిన్న చిన్న సమస్యలు ఎన్నెన్నో. వీటన్నింటికీ ఊపిరి సలుపుకోవడానికి కూడా వీలు కుదరనంత వేగంగా, వ్యవస్థలలో తీసుకొస్తున్న సంస్కరణలూ, కొవిడ్ సృష్టించిన అసాధారణ పరిస్థితులూ కారణాలు. అయితే ఇప్పటికైనా మించి పోయిందేమీలేదు. వీటన్నింటినీ ఓ క్రమమార్గంలో పెట్టేందుకు బాధ్యతయుతమైన కొన్ని పద్ధతులు, చర్యలు చేపట్టాలి. అవసరమైతే ఓ నిపుణుల కమిటీ వేసి లోపాలు సరిదిద్దేందుకు ఏం చేయాలో, సలహాలు సూచనలు తీసుకోవాలి. సానుకూల దృక్పథంతో పాలకులు తలుచుకుంటే ఇవేవీ సరి దిద్దలేనంతటి, ఆచరణ సాధ్యం కానంతటి పెద్ద సమస్యలు కానేకావు. ఇలాంటి చిన్న చిన్న లోపాలు సరిదిద్దిన నాడు, పటిష్టమైన మంచి వ్యవస్థలుగా, సచివాలయ వ్యవస్థలు తయారవుతాయి. అందుకు కొంత సమయం కూడా పడుతుంది. ఆశావాహ సానుకూల దృక్పథంతో లోపాలన్నీ సరిచేయబడతాయని ఆశించడం ఏమాత్రం తప్పు కాదు. ●

# ఖర్గే 'విపక్ష'సమావేశానికి హాజరైన ఆప్, టిఎంసిలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** పార్లమెంటు శీతకాలసమావేశాల సందర్భంగా విపక్ష పార్టీ నాయకుల సమావేశంలో రెండు పార్టీలప్రతినిదులు కనిపించడం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. కాంగ్రెస్‌కు నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలో అఃలపక్ష విపక్ష నేతల సమావేశం నిర్వహించారు. భావసారూప్యత కలిగిన పార్టీలందరితోనూ కలిసి చర్చించి పార్లమెంటు అధికారపక్షం దూకుడును కట్టడిచేసేందుకు



ఒక సమిష్టి కార్యాచరణరూపొందించేందుకు సమావేశం నిర్వహించారు. ఆప్, తృణమూల్‌కాంగ్రెస్, వామపక్షాలు, డిఎంకె,ఆర్జెడి, ఎన్‌సిపి,నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్‌ఎస్‌పిలు ఈసమావేశంలో పాల్గొన్నాయి. పార్లమెంటుప్రజాస్వామ్య వ్యవస్థకు చిహ్నమని, మాలాంటి భావసారూప్యత కలిగిన పార్టీలన్నీ కూడా తమతమపరిధిలోని అంశాలన్నింటినీ సభలో లేవనెత్తవచ్చని ఖర్గే సమావేశం తర్వాత ట్వీట్‌చేసారు. ప్రధానిమోడీ ఎప్పుడూ చర్చల్లో విపక్షాలకు అత్యధిక సమయం కేటాయిస్తున్నామని చెపుతున్నారని అందువల్లనే ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని చెపుతున్నామని, ప్రజలకు అవసరమైన అంశాలను విపక్షాలు నిరంతరం పార్లమెంటులో లేవనెత్తుతాయన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన చర్చలకు పార్లమెంటు నిలయంగా ఉంటుందని అన్నారు. మాపరిధిలో మేం అన్ని ప్రజలకు సంబంధించిన అంశాలను సభలో లేవనెత్తేందుకు కృషిచేస్తామన్నారు. పారదర్శకత కొరవడిన చట్టాలురూపొందిస్తే న్యాయవ్యవస్థపరిశీలనకు వెళ్లాల్సిందేనని, అన్ని ముఖ్యమైన బిల్లులను జాయింట్ సెలక్ట్ కమిటీలకు పంపించాలని, ఫలితంగా వాటిని అత్యంత జాగ్రత్తగా పరిశీలనచేస్తామని అన్నారు. పార్లమెంటులో జరిగే చర్చలు, అన్ని ప్రక్రియలకు తాము పూర్తి సహకారం అందిస్తామని కాంగ్రెస్‌చీఫ్ చెప్పారు. కాంగ్రెస్‌తో ఇప్పటివరకూ అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్‌కాంగ్రెస్‌లు ఈసారి కాంగ్రెస్ నిర్వహించిన విపక్ష సమావేశంలో పాల్గొన్నాయి. వర్షాకాల సమావేశాల్లో ఈరెండుపార్టీలు విపక్ష సమావేశాలకు రాలేదు. పార్లమెంటులో కాంగ్రెస్ లోక్‌సభా పక్షనేత ఆధిర్‌రంజన్‌చౌదరి సంధించే విమర్శలక ఇపుడు టిఎంసి సభ్యులుకూడా మద్దతు పలికాల్సిన అవసరం ఉంది. అయితే బెంగాల్‌లోమాత్రం మమతా బెనర్జీనే టార్గెట్‌చేసుకుని ఆధిర్ విమర్శల దాడిచేస్తారు. ఇపుడు వీరిద్దరు పార్లమెంటులో ఎలా వ్యవహరిస్తారన్నది చూడాల్సిందే. ప్రస్తుతం బెంగాల్ మమతపై ఆధిర్‌రంజన్ విమర్శలు ఎక్కుపెడుతూనే ఉన్నారు. బిజెపి, మోడీపట్ల మమతా సానుకూలంగా ఉంటున్నారని, మెత్తబడ్డారని, దర్యాప్తుసంస్థలు తమ పార్టీనేతలనుఅరెస్టులుచేస్తుండటంతో మమతా మెత్తబడ్డారని ఎద్దేవాచేస్తున్నారు. గతనెల 29వ తేదీ జరిగిన విపక్ష పార్టీపక్షనేతల సమావేశానికి ఈరెండుపార్టీలుకూడా హాజరుకాలేదు. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాని నిర్వహించిన అఃలపక్ష సమావేశానికి మాత్రం హాజరయింది. ఆప్, తృణమూల్ రెండుపార్టీలుకూడా ఖర్గే ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరుకాలేదు.

రాజ్యసభలో విపక్షనేతగా ఆనాడు ఖర్గే వ్యవహరించారు. విపక్ష పార్టీ ఎంపిలను సస్పెండ్‌చేయడంపై ఉమ్మడి వ్యూహం అనుసరించేందుకు ఖర్గే ఆనాడు సమావేశం నిర్వహించారు.

ఇందుకు ఈరెండుపార్టీలుకూడా హాజరుకాలేదు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాకుండా టిఎంసి పార్లమెంటులో విడిగా ప్రదర్శనలుచేసింది. శీతాకాల సమావేశాలు ఈనెల 29వ తేదీతోముగుస్తాయి. గుజరాత్ ఎన్నికల కారణంగా నెలరోజులపాటు వాయిదాపడ్డాయి.

# రాజ్యసభ చైర్మన్ హోదాలో తొలిసారి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



## సభలో అభినందనల వెల్లువ

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** రాజ్యసభ కొత్త ఛైర్మన్‌గా తొలిసారి సభలోఅడుగుపెట్టిన ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకడ్‌కు సభలో అందరు సభ్యులు సాదర స్వాగతం పలికారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ఎంతోమందికి జగదీప్‌థంకర్ స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఆయన అంచలంచెలుగా ఎదిగివచ్చారని, ఒక రైతు బిడ్డ దేశానికి రాష్ట్రపతి కావడం ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. సభలో మోడీ మాట్లాడుతూ భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి అయిందని ప్రస్తుత అమృత్‌కాల్‌లో మనం ప్రపంచానికిసైతం దిక్సూచిగా మారుతున్నామని, జి20 వంటి కీలక సదస్సులు భారత్‌లో జరపడం భారత్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పినట్లవుతున్నదని అందుకు అన్నిపార్టీలు సహకరించాలన్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా థంకర్ ప్రజాస్వామ్య విలువలుపరిరక్షించగలరని, సభను ఎంతో హుందాగా నడిపించగలరని పేర్కొన్నారు. విపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ తమ పార్టీపరంగా సభసజావుగా సాగేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. గత సమావేశాల్లో సభలో అనేకసార్లు అంతరాయాలు, వాయిదాలు పడ్డాయని, విపక్ష పార్టీలు వివిధ అంశాలపై లేవనెత్తిన నిరసనల కారణంగానే వాయిదా పడిందని ఖర్గే గుర్తుచేసారు. ఎగువసభ ఛైర్మన్‌గా మీరు గతంలో కొనసాగిన హోదాలకంటే అత్యంత ఉన్నతమైన పదవి అని అన్ని ప్రజాసంబంధిత సమస్యలు ఇక్కడ లేవనెత్తుతారని, సభాసమయం తక్కువ చేయడం వల్ల అన్నింటిపైనా దృష్టిసారించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గతంలో ఎగువసభ ఏడాదిలో వందరోజులు సమావేశాలునిర్వహించేదని, రానురాను 60 నుంచి 70 రోజులకు తగ్గిపోయిందని ఖర్గే పేర్కొన్నారు. అధికారపక్షం కంటే విపక్ష సభ్యులు సంఖ్యాపరంగా తక్కువగా ఉన్నప్పటికీ ఎంతో అనుభవజ్ఞులున్నారన్నారు. ధన్‌కర్‌ఖు స్వాగతిస్తూ టిఎంసి ఎంపి సుఖేందు శేఖర్‌రాయ్ మాట్లాడుతూ పార్లమెంటరీ స్థాయీ సంఘాల పరిశీలన తర్వాతనే ఈ బిల్లులు ఆమోదించడంవల్ల పూర్తి స్థాయి చట్టాలు రూపకల్పనకు వీలవుతుందన్నారు. సభలో అధికార విపక్ష సభ్యులకు తగినంతగా మాట్లాడే అవకాశం ఇవ్వాలన్నారు. లోక్‌సభతో పోలిస్తే రాజ్యసభలో కీలక బిల్లులపై చర్చించేందుకు తక్కువ సమయం ఇస్తున్నారని గుర్తుచేసారు. చిన్నపార్టీలు కేవలం రెండుమూడునిమిషాలే గడువు ఉంటున్నదని ఈ వ్యవధిని పెంచాలన్నారు. మాజీ ప్రధాని జెడిఎస్ దిగ్గజం హెచ్‌డి దేవేవగౌడ చిన్నపార్టీలకు రెండుమూడు నిమిషాలు కేటాయింపు ఎంతమాత్రం సరి పోదని, ముఖ్యమైన అంశాలపై చర్చలకు ఎంతో సమయం ఇవ్వా లన్నారు. వ్యవసాయం, రైతుసమస్యలపై సుదీర్ఘ చర్చలు జరగాలన్నారు. ఎన్‌సిపి నేత మాజీ కేంద్రమంత్రి మాట్లా డుతూ ఎంపిలకు విపక్షాలని చూడకుండా తగినంత వ్యవధి ఇవ్వాలన్నారు. డిఎంకెకు సంబంధించిన తిరుచి శివ మాట్లాడుతూ సభకు తమ పార్టీతరపున పూర్తిసహకారం ఇస్తామన్నారు. వెల్‌లోనికి దూసుకువచ్చి డిఎంకె సభ్యులు ఎప్పుడూ నిరసన తెలపరని ఆయన హామీ ఇచ్చారు. బిజెడికి చెందిన సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల ఎంపిలకు మాట్లాడేందుకు జీరో అవర్‌లో తగినంత వ్యవధి ఇవ్వాలని కోరారు. ఆప్‌నుంచి రాఘవ్‌చడ్డాకూడా మాట్లాడుతూ చిన్నపార్టీలకు కూడా ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. ఆర్‌పిఐ అధినేత రామ్‌దాస్ అథవాలే, సిపిఐఎంనుంచి ఎలమారమ్ కరీమ్, శివసేననుంచి ప్రియాంక చతుర్వేది, అసోం గణపరిషత్‌నుంచి బీరేంద్రప్రసాద్ బైశ్యాలు కూడా సభ్యులకు తగినంత మాట్లాడే సమయం కేటాయించాలని, సభకు పూర్తిసహకారం అందిస్తామని చెప్పారు. సమాజ్‌వాదిపార్టీనుంచి రామ్‌గోపాల్‌యాదవ్‌మాట్లాడుతూ ప్రజాభిమతానికి వ్యతిరేకంగా ఏంజరిగినా తాము నిరసన తెలియజేస్తామని చెప్పారు. సభా పక్ష నేత కేంద్ర మంత్రి పియూష్‌గోయల్‌మాట్లాడుతూ కొత్తసాంప్రదాయానికి బీజం పడిందని, సామాన్య జీవితంనుంచి అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నతస్థాయికి నేతలు ఎదుగుతుండటం గర్వకారణమన్నారు. ఇందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానిమోడీలే ఉదాహరణ అన్నారు. గడచిన 50 ఏళ్లగా ప్రధానిమోడీ తన జీవితం మొత్తం జాతిసేవలకే అంకితం చేసారన్నారు. మోడీ అనే ఆయన ఇంటిపేరువల్లకాదని, ఆయన చూపించిన సామర్థ్యం, కఠోరశ్రమలే ఇపుడు ఈస్థాయికి తీసుకువచ్చాయన్నారు. ఉపరాష్ట్రపతి కూడా మరొక ఉదాహరణ అని గోయల్ వెల్లడించారు. ఏకాభిప్రాయసాధనతోనే సభలో బిల్లులు ఆమోదింపచేస్తామన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికోసమే ప్రభుత్వం పనిచేస్తుందని సభను సజావుగా నడిపించేందుకు అన్నిపార్టీలు సహకరించాలనికోరారు. ఎండిఎంకె వైకో, టిఎంసిఎం జికెవాసన్, ఆర్‌ఎల్‌డినుంచి జయంత్‌చౌదరి, వైఎస్సార్సీపినుంచి అయోధ్యరామిరెడ్డితదితరులు సభలో పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

అంకితభావం, చిత్తశుద్ధి, కటోరశ్రమ, అపారమయిన అనుభవంతోనే ఈ స్థాయికి వచ్చా రన్నారు. సభలో ఎంపిలు విక్రమ్‌జీత్‌సింగ్ సాహ్నీ, ఘన శ్యామ్ తివారి, సి.శివాదాసన్, గులామ్ అలీ, పిటి ఉష, ప్రమోద్ తివారి, రంజీత్‌రంజన్, రజిని అశోక్‌రావ్‌పాటిల్, ఉమ్రాన్ ప్రతాప్‌గర్హి, అశోక్‌కుమార్ మిట్టల్, జోస్ కె మణి, అహ్మద్ అష్ఫీఖ్ కరీమ్ తదితరులు ధన్‌కర్‌ను అభినందనలతో ముంచెత్తారు.

# 65.11 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
## 66.50 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, డిసెంబరు 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 65.11 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.50 లక్షలమంది చనిపోయారు. మరో 37,090 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.77 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.68 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.65 లక్షలమందిచనిపోయారు. మరో 7744 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.63 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.96 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.67 లక్షలమందిచనిపోయారు. మరో 8678 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 11.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.17 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20 కోట్ల మందికిపైగా కరోనాబాధితులున్నారు. వారిలో 15 లక్షలమందిచనిపోయారు. మరో 9489 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 80.80 లక్షలమంది ఇప్పటికీ మృతువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.55 కోట్ల మందికికరోనాసోకి 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,90,041 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,146 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,36,986 మందిపరిస్థితి విషమించింది.

19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.31 కోట్లకపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,439 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,11,116 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ట్విటర్‌లో మరో కీలక ఉద్యోగిపై వేటు
## జోరుపెరిగిన ఎలాన్ మస్క్ ఉద్వాసన పర్వం



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్‌కు లబ్ధి చేకూరేలా వ్యవహరించిన ట్విటర్ సీనియర్ ఉద్యోగిపై ఎలాన్ మస్క్ వేటు వేశారు. జోబైడెన్ తనయుడు హంటర్ బైడెన్ లీలలపై న్యూయార్క్ పోస్టు ప్రచురించిన ఓ వార్త సోషల్ మీడియాలో ప్రచారం కాకుండా ట్విటర్ నిలిపేసింది. దీనికి సంబంధించి కంపెనీ వెబసైట్ డిప్యూటీ జనరల్ కౌన్సిల్ జేమ్స్ బెకర్‌పై ఎలాన్ మస్క్ తాజాగా వేటు వేశారు. దీనిపై మస్క్ స్పందిస్తూ ప్రజా చర్చ జరగాల్సిన కీలక అంశాన్ని తొక్కిపెట్టిన విషయంలో బేకర్ వ్యవహారశైలి అనుమానాస్పదంగా ఉండటం ఆందోళనకరం. అతడు నేడు ట్విటర్ నుంచి వెళ్లిపోయాడు అని పేర్కొన్నారు. 2020 ఎన్నికల్లో బైడెన్‌కు లబ్ధి చేకూర్చడం కోసమే అప్పట్లో ట్విటర్ ఇలా వ్యహరించిందని ఆరోపిస్తున్నారు. హ్యాక్‌డ్ మెటీరియల్ పాలసీకి విరుద్ధంగా ఉందని వీటిని అప్పట్లో ట్విటర్ సెన్సార్ చేసింది. కానీ వీటిపైన రాజకీయ పార్టీలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి ఎటువంటి హెచ్చరికలు లేవు. హంటర్ బైడెన్ ల్యాప్‌టాప్‌ల నుంచి సేకరించిన సమాచారం విడుదలపై గతంలో ట్విటర్‌లో జరిగిన అంతర్గత సంభాషణలను గత వారం జర్నలిస్ట్ మాట్ టాబీతో కలిసి ఎలాన్ మస్క్ విడుదల చేశారు. వీటిని ట్విటర్ ఫైల్స్ 1గా వ్యవహరిస్తున్నారు. అంతకుముందు మస్క్ వీటి విడుదలపై ప్రకటన చేయడం విశేషం. మాట్ టాబీ ట్విటర్ ఖాతాలో ఈ ఫైల్స్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లను పోస్టు చేశారు. అమెరికా డెలావేర్‌లోని జాన్‌పాల్ మాక్ లాసక్ అనే వ్యక్తి నిర్వహించే కంప్యూటర్ రిపేర్ షాప్ వద్దకు 2019 ఏప్రిల్‌లో కొన్ని ల్యాప్‌టాప్‌లు మరమ్మతుల కోసం వచ్చాయి. వాటిపై బియు బైడెన్ ఫౌండేషన్ స్టిక్కర్లు ఉన్నాయి. వాటి నుంచి డేటా వెలికి తీయాలని కోరారు. ఆ ల్యాప్‌టాప్‌ల మరమ్మతులు పూర్తయ్యాయి. డేటాను కూడా రికవరీ చేశారు. వాటిని మరమ్మతులకు ఇచ్చిన వ్యక్తి మాత్రం మళ్లీ తిరిగి రాలేదు. సొమ్ము కూడా చెల్లించలేదు. వెలికి తీసిన డేటాలో హంటర్ బైడెన్ మత్తుమందులు వాడుతున్న ఫొటోలో, ఇతర వీడియో క్లిప్‌లు, మెయిల్స్ వంటివి ఉన్నాయి. ఆ ల్యాప్‌టాప్ ఇచ్చిన వ్యక్తి హంటర్ బైడెనే అని అర్థం చేసుకున్న సదరు వ్యక్తి భయపడిపోయాడు. 2019 డిసెంబర్‌లో ఎఫ్‌బిఐ ఆ ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకొంది. అప్పటికే అతడు వాటిలోని సమాచారాన్ని కాపీ చేసి ట్రంప్ సన్నిహిత వర్గాల్లోకి రూడీ గులియాని న్యాయవాది రాబర్ట్ కొస్టెల్లోకు అప్పచెప్పాడు. గులియాని ఈ హార్డ్‌డ్రైవ్‌ను న్యూయార్క్ పోస్టుకు ఇచ్చారు. 2020లో న్యూయార్క్ పోస్టు వీటిని పబ్లిస్ చేసింది. ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో బైడెన్ అధికార దుర్వినియోగం చేశారని ఆరోపించింది. అప్పట్లోట్విటర్ ఈ కథనాన్ని సెన్సార్ చేసి న్యూయార్క్ పోస్టు ఖాతాను కూడా కొన్నాళ్లు సస్పెండ్ చేసింది. తాజాగా ఈ వివాదానికి సంబంధించిన సమాచారాన్నే ఎలాన్ మస్క్ ట్విటర్ వేదికగా విడుదల చేయించారు.

# వందమంది ఎంపిలు ప్రచారం చేసినా మేమే గెలిచాం
## బిజెపిపై ఆప్ ఎంపి రాఘవ్ చద్దా వ్యంగ్యాస్త్రాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటిన ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించింది. ఈ నేపథ్యంలో బిజెపిపై తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరింది. అపరిమిత శక్తి, ముఖ్యమంత్రులు, దర్యాప్తు సంస్థల బలం, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా చెప్పుకునే బిజెపి ఓ చిన్న పార్టీ చేతిలో ఓడిపోయిందని విమర్శలు గుప్పించింది. పేద, నిజాయితీ కలిగిన, విద్యావంతమైన ఓ చిన్న పార్టీ, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీని ఓడించింది. బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీ మధ్య జరిగిన హోరాహోరీ పోరు ఇది. ఏడుగురు ముఖ్యమంత్రులు, 17 మంది కేంద్ర మంత్రులు, 100 మంది ఎంపిలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఐటిలతోపాటు జైల్లో ఉన్న ఓ వ్యక్తి కూడా ఎన్నికల్లో వారి ముఖ్య ప్రచారకర్తలు. అయినప్పటికీ సామాన్యుడి చేతిలో ఓడిపోయారు అని ఆ పార్టీ ఎంపి రాఘవ్ చద్దా పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మీడియతో మాట్లాడిన ఆయన అరవింద్ కేజ్రీవాల్ విజయాన్ని ఆపాలని బిజెపి ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్పటికీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికే ఢిల్లీ పౌరులు ప్రభుత్వ పగ్గాలు అప్పచెప్పారన్నారు. కేజ్రీవాల్‌పై బిజెపి చల్లుతున్న బురదను తుడిచేసిన ఢిల్లీ వాసులు తాజాగా మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యతలను కూడా ఆయనకే కట్టబెట్టారని రాఘవ్ చద్దా స్పష్టం చేశారు.



మరోవైపు, మున్సిపల్ కార్పొరేషన్‌లో 15 ఏళ్ల బిజెపి పాలనకు అడ్డుకట్ట వేసిన ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టమైన మెజారిటీతో జయకేతనం ఎగురవేసింది. మొత్తం 250 వార్డుల్లో ఆప్ 134 స్థానాలకు కైవసం చేసుకుంది. దీంతో మేయర్ సీటు ఆమ్ ఆద్మీ వశ మైంది. ఈ ఎన్నికల్లో బిజెపి 104 వార్డు లను గెలుచుకోగా హస్తం పార్టీ కేవలం 9 స్థానాలకు పరిమితమైంది.

# మహిళానేతతో అసభ్య ప్రవర్తన ఆడియో క్లిప్ నెట్టింట వైరల్
## పార్టీని వీడిన బిజెపి నేత తిరుచ్చి సూర్య శివ

**చెన్నై, డిసెంబరు7:** సహచర మహిళా నాయకురాలితో అసభ్యంగా మాట్లాడుతున్న ఆడియో క్లిప్ వైరల్ కావడంతో బిజెపి నుంచి బహిష్కరణకు గురైన తిరుచ్చి సూర్య శివ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. ఒబిసి విభాగం మాజీ నాయకుడైన సూర్య శివ నిన్న ట్విట్టర్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ తమిళనాడు బిజెపి చీఫ్ అన్నామలైకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి ఆయన అతిపెద్ద నిధి అని ప్రశంసించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి రెండంకెల లక్ష్యాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరో ట్వీట్‌లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశవ వినాయగంపై తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి లక్ష్యానికి ఆయన అడ్డుగా ఉన్నారని, ఆయనను మారిస్తే తప్ప బిజెపి తన లక్ష్యాన్ని సాధించలేదని అన్నారు. ఆయనను తక్షణమే మార్చాలని అన్నామలైని కోరారు. అలాగే



అన్నామలైకి రాసిన లేఖను కూడా ఆయన షేర్ చేశారు. అన్నామలై నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్న ఆయన అన్నామలైని భారత ప్రధానిగా అంచనాల్లోకి తీసుకోవచ్చన్నారు. డిఎంకె సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు తిరుచ్చి శివ కుమారుడే సూర్య. ఆరె నెలల్లో ఆయన రెండో పార్టీని వీడారు. ఈ యేడాది మే నెలలో డిఎంకెను వీడి బిజెపిలో చేరారు. ఇప్పుడు బిజెపిని కూడా విడిచిపెట్టారు. ఇప్పుడాయన ఏ పార్టీలో చేరుతారన్నది ఆసక్తిగా మారింది.

# ఉగ్రవాదం కట్టడికి ఆర్థిక తోడ్పాటే కీలకం
## భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఉగ్రవాదానికి ఆర్థిక తోడ్పాటే కీలక ఆధారమని, ఈ నేపథ్యంలో టెర్రర్ ఫైనాన్సింగ్ నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. ఆయన మధ్య ఆసియా దేశాల ఎన్‌ఎస్‌ఎలు, అధికారులతో ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మధ్య ఆసియాను కీలక ప్రాంతంగా అభివర్ణించిన దోబాల్ అందులోని దేశాలకు భారత్ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భారత్, మధ్య ఆసియా దేశాల మధ్య వాణిజ్యంతో పాటు సంబంధాల బలోపేతంలో ప్రాంతీయ అనుసంధానత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఉగ్రవాద ప్రచారం, నియామకాలు, నిధుల సేకరణ, సీమాంతర ఉగ్ర వాదం, సైబర్ స్పేస్, సాంకేతికతల దుర్వి నియోగం, డ్రోన్ల ద్వారా మాదకద్రవ్యాలు, ఆయు ధాల అక్రమ రవాణా, తప్పుడు సమాచారం వ్యాప్తి వంటివి ఉగ్రవాద కట్టడి ప్రయత్నాలకు సవాళ్లుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాటి పరిష్కారానికి సమష్టి, సమన్వయ చర్యలు అవసరం.



# బహుళ సొసైటీల బిల్లుపై ధ్వజమెత్తిన విపక్షం

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** సహకారరంగంలో పారదర్శకత, మరింత బాధ్యతాయుతవైఖరిని ఏర్పాటు చేసేందుకుగాను కేంద్రం రూపొందించిన బహుళ రాష్ట్రాల సహకారసైఇసైటీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లును ప్రవేశపెడుతున్న సమయంలోనే విపక్షాలన్నీ ఏకమైన ఈ బిల్లును స్థాయీ సంఘానికి నివేదించాలని డిమాండ చేసారు. సహకారశాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సహకార వ్యవస్థలు సుపరిపాలన, సంస్కరణలు, ఎన్నికల విధానంలో మార్పులు పర్యవేక్షణ యంత్రాంగం మెరుగు చేయడం, బహుళ సహకార సొసైటీల్లో సులభతర వ్యాపార శైలిని ప్రవేశపెటేనందుకు ఈబిల్లు

**రాష్ట్రాల హక్కులు, స్వయంప్రతిపత్తిపై వేటు**
**స్థాయీసంఘానికి నివేదించాలని డిమాండ్**

ఉపక రిస్తుందని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా సహకార రంగంలో రాష్ట్రాల అధికారాలను కేంద్రం హరిస్తోందని విపక్ష సభ్యులు విమర్శించారు. సహకారం అనేది రాష్ట్రాల సబ్జెక్టు అని ఈ బిల్లుకు సవరణలు తీసుకురావడంద్వారా రాష్ట్రాలపరిధిని కేంద్రం ఆక్రమించుకోడానికే ప్రవేశపెట్టినట్లు స్పష్టం అవుతోందని కాంగ్రెస్ లోక్‌సభా నేత ఆధిర్‌రంజన్‌చౌదరి అన్నారు. ఈ ప్రభుత్వం నిరంతరం సహకార సమాఖ్యతత్వాన్ని అమలుచేస్తుందనిచెప్పారని, అలాంటప్పుడు ఈ బిల్లునుప్రవేశపెట్టడంలో ఆంతర్యం ఏమిటని ఆధిర్‌ప్రశ్నించారు. ఈ బిల్లువల్ల దుర్వినియోగంపెరుగుతుందని, కేంద్రం అధికారం పెరిగి బహుళ సొసైటీలపై కేంద్రం పెత్తనం కోసమే ఈ బిల్లును తెచ్చారని విమర్శించారు. అందువల్ల ఆమోదించే ముందు ఈబిల్లును స్థాయీ సంఘానికి నివేదించాలని పట్టుబట్టారు. డిఎంకె నేత ఆర్ బాలు కూడా అదే తీరులో సందేహాలు లేవనెత్తారు. ఆర్‌ఎస్‌పి నేత ఎన్‌కెప్రేమ్‌చంద్రన్ మాట్లాడుతూ ఈ బిల్లుకు సంబంధించి సాంకేతిక అంశాలు రాజ్యాంగంలో సహకార సొసైటీలపై పొందుపరిచిన అంశాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఈ బిల్లు మొత్తంగా రాష్ట్రాల అధికారాలు, హక్కులను కేంద్రం తీసుకువెళ్లేదిగా ఉందని అన్నారు. కాంగ్రెస్‌నేత మనీష్ తివారి మాట్లాడుతూ ఈ బిల్లును వెంటనే ఉపసంహరించాలని, పొందుపరిచిన కొన్ని కీలక అంవాలు సొసైటీల స్వయంప్రతిపత్తిని హరించేవిగా ఉన్నాయన్నారు. ఈ బిల్లులో పొందుపరిచిన కొన్ని క్లాజులు రాష్ట్రాల హక్కులు హరిస్తాయని, సొసైటీల వ్యవస్థకు హానికరమని ఆయన అన్నారు.

స్వయంప్రతిపత్తిని పూర్తిగా హరిస్తోందని రాజ్యాంగంలోన43బికి విరుద్ధంగా ఈ బిల్లు ఉందన్నారు. అంతేకాకుండా బిల్లునుప్రవేశపెట్టిన మంత్రి వర్మ చర్చలపరంగా సభలో లేకపోవడాన్ని డిఎంకె నేత బాలు అభ్యంతరం వ్యక్తంచేసారు. బిల్లుప్రవేశపెట్టిన మంత్రి సభనుంచి గైర్హాజరయ్యారని ఆయన విమర్శించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 163, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,949

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 163 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,949 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,056 మంది కోలుకోగా 4255 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,638కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,033కి చేరగా,79,87,353 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.

# దేశంలో ఎంతో మందికి జగదీప్ ధన్‌ఖడ్ స్ఫూర్తి: నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు రాజ్య సభ ప్రారంభం కాగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. అమృతకాల ప్రారంభ సమయ మిదన్నారు. జీ 20 సదస్సుకు సన్నద్ధం కావాలని చెప్పారు. రాజ్యసభ చైర్మన్‌గా తొలిసారి బాధ్యతలు



నిర్వహిస్తున్న జగదీప్ ధన్‌ఖడ్‌కు దేశంతో పాటు సభ తరపున ప్రధాని శుభాకాంక్షలు చెప్పారు. దేశంలో ఎంతో మందికి ఆయన స్ఫూర్తి అని కొనియాడారు. అనేక బాధ్యతలను ధన్‌ఖడ్ సమర్థంగా నిర్వర్తించారని, రైతుబిడ్డ ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇటీవల మరణించిన సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, ప్రముఖ తెలుగు నటుడు, మాజీ ఎంపీ ఘట్టమనేని కృష్ణకు రాజ్యసభలో నివాళులర్పించారు. అటు లోక్‌సభలోనూ వీరికి నివాళులర్పించిన అనంతరం దిగువసభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.

# మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దుల్లో హైఅలర్ట్, బస్సులు బంద్

**ముంబై, డిసెంబరు 7:** మహారాష్ట్ర, కర్ణాటక మధ్య సరిహద్దు వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. రెండు రాష్ట్రాల అనుకూలవాదులు నిరసన ప్రదర్శనలు చేపట్టడం, వాహనాలపై పరస్పరం దాడులకు దిగడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రెండు రాష్ట్రాలముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, బసవరాజ బొమ్మై నిర్ణయించుకున్నారు. ఇరువురు నేతలు ఫోన్ ద్వారా మాట్లాడుతున్నారు. సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై చర్చించుకున్నారు. మరోవైపు మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సులపై కర్ణాటకలో నిరసనకారులు దాడులు చేస్తున్న కారణంగా మహారాష్ట్ర ప్రభుత్వం సంచనల నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్ర నుంచి కర్ణాటకకు బస్సు సర్వీసులను నిలిపేస్తున్నట్లు మహారాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా కార్ణటకలో ప్రస్తుతం పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

దాడుల నేపథ్యంలో మహారాష్ట్ర పోలీసులు హెచ్చరించిన కారణంగానే తాము బస్సు సర్వీసులను నిలిపివేశామని తెలిపారు. మళ్లీ పోలీసులు క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతనే బస్సు సర్వీసులను పునఃప్రారంభిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అయితే రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం 1957 నుంచి కొనసాగుతోంది.



కూలిపోయిన యంత్రం గురించి వివరాలు వెల్లడిస్తున్న శాస్త్రవేత్తలు

## పొలంలో కూలిన ప్రయోగ యంత్రం

- భయాందోళనకు గురైన గ్రామస్తులు
- అపాయం లేదన్న శాస్త్రవేత్తలు

**మర్పల్లి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని మొగిలిగుండ్లలో పొలంలో వింతైన యంత్రం ఆకాశం నుండి కూలింది! పొలంలో కూలిన యంత్రాన్ని గమనించిన గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. యంత్రం గుండ్రంగా ఉండి 360 డిగ్రీల కెమెరాలతో ప్యారాషూట్ కలిగి ఉంది. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎంఆర్ఓ, పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకోని యంత్రాన్ని పరిశీలించారు. కాగా ఈ యంత్రం టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ (టిఐఎఫ్ఆర్) ప్రయోగాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ అని, ఆ యంత్రం పేరు క్యాప్సూల్ అని తెలిపారు. హెచ్ఎఎల్ఓ స్పేస్ సంస్థ స్పేస్ టూరిజం ప్రాజెక్ట్ కోసం ఈ యంత్రాన్ని తయారుచేశారు. ఈ యంత్రం సూమారు 800 కిలోల బరువు, 5 మీటర్ల వెడల్పు, 3.5 మీటర్ల ఎత్తు ఉంది. దీంట్లో 8 మంది ప్రయాణికులు, పైలెట్ కూర్చోడానికి వీలుగా, నావిగేషన్ వంటి వివిధ రకాల టెక్నాలజీలను వాడారని, దీని వల్ల ఎలాంటి హాని ఉండదని, ప్రజలు భయాందోళనకు గురికావద్దని తెలిపారు. సంస్థకి చెందిన వారు భారీ క్రేన్ సాయంలో క్యాప్సూల్ యంత్రాన్ని తరలించారు.

## రేగొండలో వ్యక్తి నాలుక కోసిన దుండగులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి(రేగొండ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగోండ మండలం మడ్తపల్లి (కాకర్లపల్లి)లో గుర్తుతెలియని దుండగులు ఓ వ్యక్తిపై దాడిచేసి నాలుక కోసి పరారైన సంఘటన బుధవారం జరిగింది. ఈ ఘటనలో మడ్తపల్లికి చెందిన గంధం ఓదెలు గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. రేగొండ మండలం మడ్తపల్లికి చెందిన గంధం ఓదెలు మంగళవారంరాత్రి తాగునీరు తెచ్చేందుకు కొడవటంచ గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్‌కు వెళ్లాడు. వాటర్ క్యాన్‌లో నీటిని తీసుకొనివస్తున్న క్రమంలో నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు అడ్డుకొని ఓదెలుపై దాడిచేసి నాలుక కోసి అక్కడి నుండి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన ఓదెలును స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. కాగా రేగొండ పోలీసులు ఈ విషయమై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఓదెలు నాలుక కోసేంత ఘోరమైన ఘటనకు కారకులు ఎవరనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## పదవీకాలాన్ని పెంచినందుకు సిఎంకు ధన్యవాదాలు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రైతు బంధు సమితి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న పి రాజేశ్వర్‌రెడ్డి పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఛైర్మన్ పదవీ కాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తన పదవీ కాలాన్ని పొడిగించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని మరింత సద్వినియోగం చేసుకుంటానని బుధవారం మీడియాకు తెలిపారు. తెలంగాణ రైతుల కోసం అలాగే వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## కోల్ కంట్రోల్‌చే బొగ్గు గనుల ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** బొగ్గు గనులను కోల్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల బ్లాక్-1 ఉపరితల గనిని కోల్ కంట్రోల్ అధికారులు బుధవారం అకస్మిక తనిఖీలు చేపట్టారు. సంబల్పూర్, కోల్‌కత్తా నుండి వచ్చిన కోల్ కంట్రోల్ అధికారులు మేనేజర్ సామ్రాట్ దత్త, డిప్యూటీ మేనేజర్ విక్రాంత్‌దేవ్ సింగ్‌లు ఏఎమ్మార్ ప్రైవేటు సంస్థ చేపట్టిన కోల్ మైనింగ్ ఉపరితల గనిలోని బొగ్గు గ్రేడ్‌ను పరిశీలించారు. బొగ్గు గ్రేడ్ పరీక్షల కోసం అక్కడి గనుల్లో నమూనాలను సేకరించారు. అలాగే మైనింగ్‌లో కార్మికుల పనితీరు, సేఫ్టీ అధికారుల విధి విధానాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గని ప్రదేశంలో ప్రమాద నివారణ మార్గాలు విధిగా అమలు చేయాలని ఆదేశించారు.

# డబుల్‌బెడ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసగిస్తున్న సర్కారు

- జనం తిరగబడే రోజులు దగ్గరపడ్డాయి
- మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య



**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం డబుల్ బెడ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతున్నారని మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేటలో రమేష్ అనే వ్యక్తి సుసైడ్ చేసుకోవడం బాధాకరం అన్నారు. డబుల్ బెడ్ ఇళ్ల కోసం లక్ష లంచం అడిగినందుకు ఆత్మహత్య చేస్తున్నారన్నారు. అబద్ధం ఆడి ఎవరైనా చనిపోతారా అంటూ ప్రశ్నించారు. సాధరణ గిరిజనుడు ఆత్మహత్య చేసుకున్నాడంటే, రాష్ట్ర పాలన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు అని ప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతున్నారన్నారు. సిఎం ఇలాకాలోనే ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలలో ఎట్లా ఉందో అర్థం చేసుకోవచ్చు నన్నారు. ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదు, మళ్లీ ఖాళీ స్థలం ఉంటే డబ్బులిస్తామంటూ మరో మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడే ఉన్నాయన్నారు. కెసిఆర్ ఎన్నికలు వస్తున్నాయని కొత్త నాటకం మొదలు పెట్టారు.

కరెంటు కొనుగోలు కూడా దోపిడే అన్నారు. సింగరేణిలో కొత్త యూనిట్ చేస్తా అని అంటున్నాడు, అది కూడా స్కామే అన్నారు. కెసిఆర్ కొత్త టెక్నాలజీ అంటే మోసమే అన్నారు. పరిశ్రమలకు కంటే వ్యవసాయరంగానికి కరెంటు చార్జీలు ఎక్కువ, కరెంటు చార్జీలు కట్టని సర్కార్ ఆఫీసులున్నాయి. విద్యుత్ శాఖ అప్పుల్లో ఉందని చెప్పిన కెసిఆర్ సర్కార్ పెండింగ్ బిల్స్ ఎందుకు కట్ట లేదన్నారు. మళ్లీ కొత్త ప్లాంట్ అంటే ఎలా అన్నారు. హైదరాబాద్‌లో మెట్రో ఓల్డ్ సిటీ నుంచి పోకుండా అడ్డుకుంది కమిషన్‌ల కోసమే అన్నారు. మూడు సంవత్సరాలు ఆపడం వల్ల 4000కోట్లు అధికభారం పడిందన్నారు. మళ్లీ ఇప్పుడు మెట్రో సేవలు పొడగింపు అంటూ సిఎం పేర్కొంటున్నారన్నారు.

# ఎన్టీఆర్ మార్గ్‌లో ఫార్ములా ఇ-రేస్

**9 నుంచి 11వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ మార్గ్‌లో రెండో దఫాగా నిర్వహిస్తున్న ఫార్ములా ఈ రేస్ పురస్కరించుకుని పరిసర ప్రాంతాలలో ఈ నెల తొమ్మిద వ తేదీ నుంచి 11వ తేదీ రాత్రి పది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ ఇంఛార్జి చీఫ్ ఏ.ఆర్ శ్రీనివాస్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా వచ్చే వాహనాలను నేరుగా లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు. బుద్ధభవ న్ నుంచి రసూల్‌పురా, మినిస్టర్స్ రోడ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను రాణీగంజ్, ట్యాంక్‌బండ్ మీదుగా మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా వెళ్లే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా కట్టమైసమ్మ మార్గంలో మళ్లిస్తారు. ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. బూర్గుల కృష్ణారావు భవన్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను కూడా ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపు నుంచి మింట్ కంపౌండ్ వైపు వచ్చే వాహనాలను కూడా ఇక్బాల్ మినార్ చౌరస్తా నుంచి రవీంద్ర భారతి లేదా తెలుగుత ల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు. ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం ప్రాంతం నుంచి ప్రింటింగ్ ప్రెస్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వచ్చే వాహనాలను రాజ్‌ధూత్ వైపు మ ళ్లిస్తారు. కాగా ఇదే సమయంలో ఎన్టీఆర్ గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్‌లు ఈ నెల తొమ్మిదవ తేదీ నుంచి 11వ తేదీ వరకు మూసి వుంచుతారు. వాహనదారులతో పాటు ఈ మార్గాలలో ప్రయాణించే వారు ట్రాఫిక్ ఆంక్షలను పాటించి, పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ కోరారు. అఫ్జల్‌గంజ్ నుం చి ట్యాంక్‌బండ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా కట్టమైసమ్మ మార్గంలో మళ్లిస్తారు. ట్రాఫిక్ ఆంక్షలు వున్న సమయంలో ఖైరతాబాద్ చౌరస్తా, పాత సైఫాబాద్ పిఎస్ చౌరస్తా, రవీంద్ర భారతి చౌరస్తా, మింట్ కంపౌండ్ మార్గం, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట జంక్షన్, కట్టమైసమ్మ దేవాలయం, మాసాబ్ ట్యాంక్ చౌరస్తా, ట్యాంక్‌బండ్‌లపై ట్రాఫిక్ జాంలు వుండే అవకాశాలున్నాయి. వీటిని కూడా వాహనదారులు గమనించాలని ఆయన కోరారు.

## పోలీసు భర్తీలు.. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పిఎంటి పరీక్షలు

నాలుగున్నర లక్షల మందికి 25 రోజులపాటు నిర్వహణ

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు విభాగంలో ఎస్ఐ, కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి మూడవ అంకం గురువారం నుంచి మొదలు కానున్నాయి. నాలుగున్నర లక్షల మంది అభ్యర్థులు పాల్గొననున్న ఈ పరీక్షలో ముందుగా పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం పో టీలు నిర్వహించనున్నారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి తదుపరి మూడు విభాగాల్లో క్రీడాంశాల పోటీలు వుంటాయి. 25 రోజుల పాటు జరగనున్న పిఎంటి, పిఇటి పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబా ద్‌లలో ఆయా జిల్లాలు, కమిషనరేట్ల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం ఏడు గంటలకే తమకు కేటాయించిన ప్రాంతాల కు చేరుకునే వీలుంది. దీని తరువాత పురుషులకు 1600, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తారు. ఈ పరుగు పందెంలో ఎక్కడా గోల్‌మాల్ జరగకుం డా అన్ని జాగ్రత్తలు చేబట్టారు. పరుగు పందెం జరిగే ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు పరుగును స్వయంగా పర్య వేక్షించనున్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు తదుపరి జరిగే క్రీడాంశాల పోటీలకు అర్హత సాధిస్తారు. క్రీడాంశాల పోటీలలో మొదట అభ్యర్థుల ఎత్తును కొలుస్తారు. ఇ ందులో ఎవరైనా ఒక సెంటీమీటర్ ఎత్తు తక్కువగా వుంటే మరోసారి కొలిచే ఏర్పాటు వుంటుంది. అర్హత ప్రమాణాల ప్రకారం ఎత్తు కలిగిన అభ్యర్థులకు తదుపరి క్రీడాం శాల్లో భాగంగా లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహిస్తారు. నిర్ణీత ప్రమాణాల మేరకు ఎత్తు లేని అభ్యర్థులను ఎంపిక చేయరు.

# ఎల్లేరు గడ్డలు తిని తల్లీకొడుకులు మృతి

మరో ఇద్దరి పరిస్థితి విషమం.. వైద్యుల నిర్లక్ష్యమంటూ ఆసుపత్రి ఎదుట ధర్నా



నీలం వెంకటమ్మ(ఫైల్)



నీలం శ్రీనివాస్ (ఫైల్)

**కొడిపల్లి, నర్సాపూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఎల్లేరు గడ్డలు తిని తల్లీ కొడుకులు మృతి చెందగా మరో ఇద్దరి మహిళల పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన కొడిపల్లి మండలం వెంకట్రావ్ పేటలో బుధవారం జరిగింది. సంఘటన వివరాలు పోలీసుల, కుటుంబీకుల కథనం ప్రకారం.. వెంకట్రావ్‌పేటకు చెందిన నీలం శ్రీనివాస్ (48) అతడి తల్లి వెంకటమ్మ (70) భార్య లక్ష్మి,, సోదరి లలిత, కుమారులు భాను, శ్రీకాంత్, కోడలు రూప సోమవారం వారి పొలం పక్కన అటవీప్రాంతంలో దొరికే ఎల్లేరి గడ్డలను శ్రీనివాస్ తీసుకురాగా ఇంట్లో కుటుంబీకులందరు వాటిని ఉడికించి రాత్రి సమయంలో తిన్నారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు వెంకట మ్మ, శ్రీనివాస్‌కు వాంతులు విరేచనాలు కావడంతో ఉదయం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి వెంకటమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరిలించారు. కాగా బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీనివాస్ పరిస్థితి విషమం కావడంతో మృతి చెందాడు. సంగారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లి వెంకటమ్మ కూడ మృతి చెందింది. మృతుడు శ్రీనివాస్ భార్య లక్ష్మి, సోదరి లలిత కూడ నర్సాపూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగతా కుటుంబసభ్యులు కూడ స్వల్ప అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీర్జాబేగ్‌ను వివరణ కోరగా ఆస్పత్రిలో చేరగా వారికి సరియైన సమయంలో అన్నివిధాలా వైద్యం అందించామని, ఎల్లేరి గడ్డలను జున్ను పాలల్లో తినడం వల్ల వారికి గుండె పోటు వచ్చి మరణించినట్లు వివరణ ఇచ్చారు.

### ఆసుపత్రి ఎదుట ధర్నా

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ మృతుల తల్లి కొడుకులు ఒకేసారి మృతి చెందడంతో వారి బంధువులు, వివిద రాజకీయ నాయకులు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు.ఆసుపత్రిలో సరైన వైద్యం అందించలేరని ఆ కారణంగానే తల్లి కొడుకులు మృతి చెందారని ఆరోపిస్తు ఆసుపత్రిముందు ధర్నా నిర్వహించారు.

## రైతులకు భారంగా పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు పెను భారమయ్యాయి. పొటాష్ వేయక పోయినట్లయితే పంట ఉత్పత్తుల నాణ్యత, దిగుబడులు తగ్గిపోవడంతో పాటు, తెగుళ్ల ఉధృతి అధిక మవుతుందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వరి, మెట్ట పైర్లతో పాటు, ఉద్యానవన పంటల్లో నాణ్యమైన దిగుబడులకు రైతులు పొటాష్ ఎరువును వినియోగించడం తప్పనిసరి. అయితే గత ఏడాది ఇదే సీజనులో పొటాష్ బస్తా ధర 650 రూపాయల నుండి 850 రూపాయల వకూ విక్రయించడం జరిగింది. ఈ యేడాది అనూహ్యంగా ధర పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బస్తా ధర గరిష్టంగా 1,700 రూపాయలకు చేరడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో పాటుగా, కాంప్లెక్స్ ఎరువులు 17-17-17, 19-19-19 తదితర ఎరువుల ధరలు కూడా పెరిగిందని రైతులు చెబుతున్నారు.

# సివిల్స్ ఇంటర్వ్యూకు ముగ్గురు ఎస్సీ స్టడీ సర్కిల్ విద్యార్థులు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు సిలవిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. స్టడీ సర్కిల్ నుండి మొత్తం 16 మంది సివిల్స్ మెయిన్స్ రాశారు. వీరిలో నిజామాబాద్‌కు చెందిన డి కిరణ్‌కుమార్, జనగామకు చెందిన కె ప్రణయ్, వరంగల్ జిల్లా ములుగుకు చెందిన డి ప్రవీణ్ ఎంపికైన వారిలో ఉన్నారు. కాగా ఈ ఏడాది యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్స్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్ష ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఈ యేడాది దేశ వ్యాప్తంగా సెప్టెంబరు నెల 16 నుండి 25 తేదీ వరకూ సివిల్స్ మెయిన్ రాత పరీక్షలు జరిగాయి.

ఇందులో ప్రిలిమ్స్ అర్హత సాధించిన దాదాపు 15 వేల మంది దేశ వ్యాప్తంగా ఈ పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో ఒక పోస్టుకు 2.5 చొప్పున మొత్తం 2,529 మందిని ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 700 మంది సివిల్స్ మెయిన్స్ పరీక్ష రాయగా, వీరిలో 100 మందిని ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు.

## తెలంగాణలో బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను నిలిపివేయాలి

**లోకసభలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగానలోని నాలుగు బొగ్గు గనుల బ్లాకులను ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం నిలిపివేస్తూ ప్రభుత్వం రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కేటాయించాలని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం డిమాండ్ చేశారు. లోకసభలో ఈ అంశాన్ని అత్యవసరం అంశంగా లేవనెత్తిన ఉత్తమ్‌కుమార్ కళ్యాణఖని బ్లాక్-6, కోయగూడెం-3, సత్తుపల్లి బ్లాక్-శ్రవణపల్లి నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ బొగ్గు బ్లాకులు 100 ఏళ్ల నాటి ప్రభుత్వ రంగ బొగ్గు గనుల సంస్కత ఎస్ఎస్‌పిఎల్‌కు చెందినన ప్రస్తుత బొగ్గు గనులతో కలిసి ఉన్నాయన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ మైనింగ్ సంస్థగా గత 20 సంవత్సరాలుగా నిరంతరాయంగా లాభాలను నమోదు చేసుకుంటుందన్నారు. చాలా అహేతుకమైన, విచిత్రమైన నిర్ణయంతో, సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఎస్‌సిసిఎల్ ఇప్పుడు తెలంగాణ, ఏపి, మహరాష్ట్ర, కర్నాటక, తమిళనాడులోని థర్మలన పవర్ స్టేషన్‌కు బొగ్గు సరఫరా చేస్తుందన్నారు. ఈ బొగ్గు బ్లాకులను ఎస్‌సిసిఎల్‌కు కేటాయించడంలో బొగ్గు మంత్రిత్వశాఖ వాటిని వేలానికి పెడుతుందన్నారు. ఇది అహేతుక, అభ్యంతరకర నిర్ణయమని ఉత్తమ్ అన్నారు. కంపెనీలో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉండగా, మిగిలిన వాటా కేంద్రానికి ఉందన్నారు. అయితే లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న ఎస్‌సిసిఎల్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, తెలంగాణలోని టిఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీస్తున్నాయన్నారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధీనంలో ఉన్న కరీంనగర్‌లోని తాడిచెర్ల బొగ్గుగనిని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీకి అప్పగించిందని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఎస్‌సిసిఎల్ అవకాశాలను దెబ్బతీయడం ద్వారా బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ భవిష్యత్తును దెబ్బతీసుకున్నాయని అన్నారు.

# జ్యుయెలరీ షాపులో కాల్పుల ఘటన.. నిందితుల అరెస్టు

- బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం

**హైదరాబాద్ (మన్సూరాబాద్), డిసెంబరు 7, ప్రభాతవార్త:** నగరంలోని నాగోల్ లో ఈనెల 1వ తేదీన జ్యుయెలరీ షాప్‌లో జరిగిన కాల్పుల ఘటనలో కొంతమంది నిందితులను రాచకొండ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 20 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదును, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ మహేష్ భగవత్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డిసెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం సికింద్రాబాద్ బోండా మార్కెట్ కు చెందిన గణపతి జ్యువెలర్స్ యజమాని రాజ్ కుమార్ సురానా, ఆయన అసిస్టెంట్ సుక్రం సుమారు మూడు కేజీల బంగారు ఆభరణాలతో వేసుకొని నగరంలోని పలు దుకాణాలకు సరఫరా చేయడానికి బయలుదేరారు. పేరు గత కొంతకాలంగా వారం వారం నగరంలోని వివిధ జ్యువెలరీ షాపుల యజమానులు ఇచ్చిన ఆర్డర్లపై బంగారు ఆభరణాలను సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో గత గురువారం బోడుప్పల్ లోని నవరత్న జ్యువెలరీ షాప్, పీర్జాదిగూడలోని నవాకర్ జువెలరీ షాప్, రాజ్యలక్ష్మి జువెలరీ షాప్, అసలు పురం సుష్మ థియేటర్ సమీపంలో ఉన్న భవాని జువెలర్స్ షాప్ తో పాటు శ్రీ గజేంద్ర జ్యూవెలరీ షాప్ లో సుమారు 135 గ్రాముల బంగారు ఆభరణాలు వారికి ఇచ్చి రూ.2,63,600/- నగదును షాపుల యజమానుల నుండి తీసుకున్నారు. అనంతరం చివరగా నాగోల్ స్నేహపురి కాలనీలో ఉన్న మహాదేవ్ జువెలరీ షాపు వద్దకు చేరుకున్నారు. కాగా షాపు యజమాని కళ్యాణ్ చౌదరి ఆ సమయంలో కస్టమర్లతో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో రాజ్కుమార్ సూరానా, అతని అసిస్టెంట్ సుక్రం కూర్చున్నారు. కొద్దిసేపటి తర్వాత కస్టమర్లు వెళ్లడంతో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు షాపులోకి ప్రవేశించి రాజ్‌కుమార్ సూర్య నాతోపాటు అతని అసిస్టెంట్ సుక్రం బెదిరించి బంగారం ఉన్న బ్యాగును ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు వారు ససేమిరా అనడంతో కళ్యాణ్ చక్రవర్తి తో పాటు సుక్రంపై తుపాకితో కాల్పులు జరిపారు. అనంతరం షటిల్ లేపి బంగారం ఉన్న బ్యాగ్ తో సహా పారిపోయారు.

### ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం

కాల్పుల ఘటనను సీరియస్ గా తీసుకున్న రాచకొండ సిపి మహేష్ భగవత్ వెంటనే ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ ఘటనలో సూత్రధారులైన ఏ-వన్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహేందర్ చౌదరి గజ్వేల్ లోని జ్యూవెలరీ షాప్ ను షాపును నడుపుతూ ఆర్థికంగా నష్టపోయాడు. సులువుగా డబ్బులు సంపాదించాలన్న కోరికతో మహేందర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టాడు. ఈ క్రమంలో ఏ-2 సుమిత్ దొగర్, ఏ-3 బన్సీరాం మెదక్ జిల్లా రామాయణంపేటలో జై భవాని కలెక్షన్స్ పేరుతో రెడీమేడ్ షాప్ ను నిర్వహిస్తున్నాడు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలకు చెందిన మానిష్ తో పాటు మనీయో, గజ్వేల్ కు చెందిన మహమ్మద్ ఫిరోజ్, వర్గల్ మండలం గౌరారం గ్రామానికి చెందిన గోల్డ్ షాప్ యజమాని సమీర్ చౌదరి, గజ్వేల్ కు చెందిన గుడియా జాత్ అనే మహిళ కొండపాక గ్రామంలోని జ్యువలరీ షాప్ యజమాని మానిష్ వైష్ణవ్ తో పాటు జనగాం జిల్లా పాలకుర్తి కి చెందిన రితీష్ వైష్ణవ్ తో కలిసి ఈ పథకానికి రూపకల్పన చేశారు. అక్టోబర్ 20వ తేదీన హర్యానా రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన సుమిత్ దొగర్, మానియా, మానిష్ లు గజ్వేల్ కు వచ్చి అక్కడ లాడ్జిలో స్థావరం ఏర్పాటు చేసుకొని బన్సిరాంతో ఈ దొపిడీకి రూపకల్పన చేశారు. అక్టోబర్ 26వ తేదీన గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో హోండా యాక్టివా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని తుపాకీతో బెదిరించి హోండా యాక్టివా ను దింగిలించారు. అనంతరం నవంబర్ 29న గజ్వేల్ బజాజ్ షోరూంలో మహ్మద్ ఫిరోజ్ పేరుపై పల్సర్ ఫాస్ట్ బైక్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశారు. ఈ క్రమంలో డిసెంబర్ 1వ తేదీన ఉదయం 10.30 గంటలకు హోండా యాక్టివాపై రామాయణంపేట నుండి సికింద్రాబాద్ బోండా మార్కెట్ కు మధ్యాహ్నం వరకు చేరుకున్నారు. అదేవిధంగా సమీర్ దిగర్‌తో పాటు మానిష్ పల్సర్ బైక్‌పై సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వరకు వచ్చాడు. ఈ క్రమంలో సికింద్రాబాద్ ముండా మార్కెట్లో మానిష్, సమీర్ చౌదరి, మానియాలు రాజ్ కుమార్ సురనాపై నిఘా పెట్టారు. అదే రోజు మోండా మార్కెట్ నుండి మధ్యాహ్నం సుమారు మూడు కిలోల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును సురానా అతని అసిస్టెంట్ సుక్రంతో కలిసి తన బైకుపై బయలుదేరాడు. వారిని ఈ ఐదుగురు కలిసి వెంబడించే సాగారు. సురానా ముందుగా బోడుప్పల్, పీర్జాదిగూడ, వనస్థలిపురం, ఎన్జీవోస్ కాలనీలలో వివిధ జ్యువెలర్స్ షాప్ ల యజమానులకు 135 గ్రాముల బంగారాన్ని ఇచ్చి రూ.2,63,600 నగదును తీసుకున్నారు. చివరగా నాగోల్ స్నేహపురి కాలనీలోని చౌదరికి చెందిన మహాదేవ్ జ్యువెలరీ షాపుకు రాజ్ కుమార్ సురాన, శుక్రాములు తీసుకొచ్చిన బంగారు ఆభరణాలను కళ్యాణ్ చక్రవర్తికి చూపిస్తున్నారు. ఈ క్రమంలో సుమిత్ దొగర్ తో పాటు మానిష్ తుపాకులతో షాప్ లోకి దూరారు. వెంటనే షాప్ బయట ఉన్న మానియా దుకాణం మూసివేశాడు. అదేవిధంగా బన్సీరామ్ హోండా యాక్టివా వాహనంపై కాపు కాస్తున్నాడు. ఈలోపు షాపులో దొపిడీదారుడు అయిన సుమిత్ దొగర్ తన వద్ద ఉన్న తుపాకిని తీసుకొని కళ్యాణ్ చౌదరి తో పాటు శుక్రంపై జరిపి వారి వద్ద ఉన్న బ్యాగును బలవంతంగా లాక్కున్నాడు. వెంటనే మానిష్, మానియాలు అక్కడి నుండి పారిపోయారు. కాల్పుల శబ్దం విన్న ప్రజలు ఒక్కసారిగా గుమ్మిడూరారు. ఈ క్రమంలో సుమిత్ దొగర్ తో పాటు బన్సీరాములు నగల బ్యాగుతో హోండా యాక్టివా వాహనంపై పారిపోయారు. మనీష్, మనియాలు పల్సర్ వాహనంపై పారిపోయారు. ఈ పథకానికి రూపకల్పన చేసిన మహేందర్ చౌదరి తో పాటు ఫిరోజ్ లు ఉప్పల్ లోని ఓ రెస్టారెంట్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాడు. ఘటన జరిగిన అనంతరం సుమిత్ దొగర్, బన్సీ రాములు రామాయంపేట వెళ్లగా, మిగిలిన వారు పాలకుర్తికి వెళ్లారు. నగలు ఉన్న బ్యాగును పాలకుర్తిలో ఉంటున్న రితీష్ వైష్ణవ్ వద్దకు తీసుకెళ్లాడు. వీరికి రితీష్ వైష్ణవ్ సహకరించాడు. రెండు రోజుల తర్వాత నగల బ్యాగుతోపాటు అందరూ నివాసం ఉంటున్న మహేందర్‌చౌదరి ఇంటికి వెళ్లి అక్కడ భార్యతో బుడియా జాతి తో కలిసి బంగారు ఆభరణాలను పథకం రచించాడు. మహేందర్ చౌదరి, సమీత్ దొగర్, మానిష్, మానియా తెలంగాణ మీదుగా మహారాష్ట్ర కు పారిపోయారు. ఈ ఘటనలో హోండా యాక్టివా పై ఉన్న చిన్న ఆధారంతో దర్యాప్తు ప్రారంభించిన రాచకొండ పోలీసులు సీసీ ఫుటేజ్ లను పరిశీలించి చివరకు ఈ ఘటనతో సంబంధం ఉన్న బన్సిరాం, ఫిరోజ్, సమిత్ చౌదరి, గుడియా జాత్, మానిష్ వైష్ణవ్, రితిష్ వైష్ణవ్ లను అరెస్టు చేసి సుమారు 1.36 కోట్ల విలువైన బంగారు ఆభరణాలతో పాటు మూడు దేశీయ తుపాకులతో పాటు ఎయిర్ తుపాకీ, మూడు ద్విచక్ర వాహనాలతో పాటు రూ.65వేలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ మహేష్ భగవత్ తెలిపారు. కేసును చాకచక్యంగా వ్యవహరించి ఛేదించిన పోలీసులను కమిషనర్ అభినందించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతూ కమిషనర్ మహేశ్‌భగవత్

## మద్దతు ధర లభించక సోయా రైతన్నకు నష్టాలు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** వరుసగా గత రెండేళ్లుగా సోయాతో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న రైతులకు ఈసారి కూడా అదే పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. రాష్ట్రంలో మద్దతు ధరలు రాక సోయా రైతులు నష్టాలపాలవుతున్నారు. భారీ వర్షాలకు పంట దెబ్బతిని దిగుబడులు తగ్గితే, చేతికొచ్చిన మిగిలిన పంటకు రేటు లేక మరింత నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేగడి నేలల్లో ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్ల మధ్య, ఇతర నేలల్లో 6 నుండి 8 క్వింటాళ్లకు మించి దిగుబడులు రావాల్సి ఉంది. అయితే అధిక వర్షాలు, తెగుళ్ల కారణంగా ఈ సారి రేగడి నేలల్లో 6 క్వింటాళ్లు, ఇతర నేలల్లో 4 క్వింటాళ్లకు మించి రాలేదని పలు వురు రైతులు ఆందోళన చెందుతున్నారు. వానాకాలం సీజనులో పత్తికి బదులుగా పలువురు రైతులు సోయా పంటను సాగు చేశారు. తెలంగాణ వ్యప్తంగా 4.33 లక్షల ఎకరాల్లో సోయా పంటను సాగు చేశారు. గత ఏడాది వానాకాలంలో 3.77 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఈసారి దాని కంటే 56 వేల ఎకరాల్లో ఎక్కువగా వేశారు. ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, జగిత్యాల, వికారాబాద్ తదితర జిల్లాల్లో సోయాబీన్‌ను అధికంగా సాగు చేశారు. కాగా సోయాకు క్వింటాల్‌కు 4,300 రూపాయలు చొప్పున మద్దతు ధర ఉండగా, వ్యాపారులు 3 వేల రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

- పరిపాలన సౌలభ్యం కొరకే నూతన కలెక్టరేట్లు
- విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- 33 జిల్లాల్లో 33 వైద్య కళాశాలలు ఏర్పాటు
- ముఖ్యమంత్రి కెసిఆర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశానికి ఆదర్శంగా తెలంగాణలో రాష్ట్ర పరిపాలన సాగిస్తున్నామని అందులో భాగంగానే పరిపాలన పారదర్శకంగా ఉండాలని నూతన కలెక్టరేట్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా సముదాయ కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ భవనంలో నూతన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ జి.రవిని కుర్చిలో కూర్చుండబెట్టి అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం సిఎం కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.62 వేల కోట్ల బడ్జెట్ ఉంటే,ఈసారి రూ.2 లక్షల 20 వేల కోట్లు దాటిపోనుందని ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నారు.మంచి చక్కటి పరిపాలన భవనాన్ని నిర్మించుకుని నా చేతుల మీదుగా ప్రారంభించు కున్నందుకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు,ప్రజలకు హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాని సిఎం కెసిఆర్ అన్నారు. నూతన కలెక్టరేట్‌లలో ఇది 14వ కలెక్టరేట్,మిగితావి కూడా త్వరలోనే ప్రారంభం చేసుకోబోతున్నా మని, తెలంగాణ ఉద్యమ సందర్భంలో అనేక సార్లు మీ వద్దకు వచ్చానని,రాజకీయ నాయకులుగా ఉద్యమం చేసే సందర్భంలో మీరు కూడా పెన్‌డౌన్ చేసి తెలంగాణ కోసం పోరాటం చేశారని, తెలంగాణ ఏర్పడుతుందని దీనికి మంచి అవకాశాలు ఉన్నాయి,ధనిక రాష్ట్రం అవుతుందని నాడే చెప్పాను, అత్యుత్తమ శాలరీలు వస్తాయని చెప్పాను,అది నిజమైందని స్పష్టం చేశారు.ఎవరిని వదలకుండా అన్ని వర్గాలు ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామని కెసిఆర్ తెలిపారు. పరిపాలన చేసే వారు రాజ్యాధికారాన్ని నిర్వహించే వారు న్యాయ మార్గంలో పరిపాలించాలని తెలిపారు.జనమంతా సుకంగా ఉండాలని కోరుతారు, బేధాభిప్రాయాలు లేకుండా తెలంగాణ మనదే అని చెప్పి అనేక కార్యక్రమాలు శ్రీకారం చుట్టామన్నారు. విజయవంతం అయ్యాయని,ఈ విషయాలన్ని మీకందరికి తెలుసని కెసిఆర్ అన్నారు.రాష్ట్రం ఏర్పడప్పుడు అనిశ్చిత స్థితి,కరెంటు బాధలు,సాగునీళ్ల లేవు,వలసలు,కరువు,కారు చీకట్లు లాంటి పరిస్థితి,కానీ అన్ని సమస్యలను అనతి కాలంలోనే అధికమించామని తెలిపారు.అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తలతో చర్చించి, సరైన అంచనాలు వేసి రాష్ట్రం యొక్క ప్రస్థానాన్ని ప్రారంభించుకున్నామని కెసిఆర్ తెలిపారు.

దేశంలో అనేక విషయాల్లో మనం నెంబర్ వన్‌లో ఉన్నామని, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాలను జీఎస్‌డిపిలో,పంటల ఉత్పత్తి,తలసరి విధ్యుత్ వినియోగంతో పాటు అనేక రంగాల్లో నంబర్‌వన్‌గా ఉన్నామని, ఇందంతా సాధ్యమైందంటే ఒక కెసిఆర్,ఒక సిఎస్,మంత్రులతో కాదు,మనందరి సమిష్టి కృషి అని పేర్కొన్నారు.



కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

కరువులు,వలసలతో ఉన్న తెలంగాణ అనతి కాలంలోనే ఉన్నత స్థాయి చేరుకుం దన్నారు. అద్భుతమైన ప్రగతి ప్రస్థానాన్ని సాధించాం, దేవానికే ఆదర్శంగా నిలిచామని,మనం కచ్చితంగా బాగుపడాలనే అభిప్రాయంతో అందరం కష్టపడ్డామని కెసిఆర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బి.వినోద్‌కుమార్, మంత్రులు హరీష్‌రావు,కొప్పుల ఈశ్వర్,గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేతకాని,శాసనమండలి సభ్యులు టి.భానుప్రసాద్‌రావు, ఎల్.రమణ, సిజెడ్పి దావా వసంత,మున్సిపల్ ఛైర్మన్,ఎమ్మెల్యేలు,వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సయ్యద్ అలీ మర్తుజా రిజ్వి,వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ శ్వేతామహంతి,ఆర్ అండ్ బీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్‌రెడ్డి,శాసన సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,సుంకే రవిశంకర్,డిసిఎంఎస్ ఛైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,వైద్య,విద్య సంచాలకులు రమేష్‌రెడ్డి,అదనపు కలెక్టర్‌లు బిఎస్ లత,మంద మకరంద్,జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ భోగ శ్రావణి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిపై మాట తప్పిన మోడీ

### లేదంటూనే సింగరేణి ప్రైవేటీకరణ

### బొగ్గు బ్లాకుల వేలం నిలిపివేయాలి

### లోక్‌సభలో టిఆర్ఎస్ పక్ష నేత నామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** సింగరేణి ప్రైవేటుపరం చేయబోమని ఆనాడు రామగుండంలో చెప్పిన ప్రధాని నరేంద్రమోడీ నేడు ఉద్దేశపూర్వకంగానే సింరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇప్పుడు కేంద్రం బ్లాకులు వేలం వేయడానికి సిద్ధపడుతోందని లోక్‌సభలో టిఆర్ఎస్ పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఢిల్లీలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణి వాటాలో కేంద్రానికి ఉన్న 49శాతం వాటా రాష్ట్రం తీసుకుంటుందని చెప్పినా కేంద్రం



ఒప్పుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ పట్ల కేంద్రం చిన్న చూపు చూస్తోందని విమర్శించిన ఆయన, విధాన పరమైన నిర్ణయంతో వేలం వేశామని కేంద్రం అంటుండటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులు తీసకునేలా కేంద్రం చట్టం తీసుకురావడం చాలా బాధాకరమని అన్నారు. ఇకనైనా రాష్ట్ర అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని నామ సూచించారు. దేశవ్యాప్తంగా 38 బ్లాకులను అమ్ముతున్నట్లు కేంద్రం చెబుతుందని అన్నారు. తెలంగాణ అంటే కేంద్రానికి చిన్నచూపు అని, ఒకవైపు రాస్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా మరోవైపు మైన్స్ లేకుండా అమ్మకానికి పెట్టారని దుయ్యబట్టారు. సింగరేణిని తెలంగాణకే వదిలేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## దక్షిణకొరియాలో పెళ్లిళ్లంటే యువత పరార్!

**సియోల్, డిసెంబరు 7:** దక్షిణకొరియాలో యువత పెళ్లి అంటే చాలు పరారయిపోతున్నారు. దేశంలో పెళ్లిళ్లుచేసుకోని జనాభా రానురాను పెరిగిపోతోంది.మరో 30 ఏళ్లలో దేశంలో సగంజనాభా పెళ్లిచేసుకోని వారే ఉంటారట. దేశంలో ఒకప్రైవేటుసంస్థ నిర్వహించినసర్వేలో తేలింది. ప్రపంచంలో అత్యంత తక్కువ సంతానోత్పత్తిరేటు నమోదవుతున్న దేశాల్లో దక్షిణకొరియా దేశంకూడా ఒకటి. ఇప్పటికే దక్షిణకొరియాలో 72 లక్షలమంది యువత పెళ్లికి దూరంగా ఉన్నారు. ఈసంఖ్య కొరియా మొత్తంలో ఉన్న కుటుంబాల్లో మూడోవంతుతో సమానం. సరిగ్గా 20 ఏళ్లక్రితం ఈజనాభా 15.5 శాతంగా ఉంది. క్రమేపీ ఈ సంఖ్యపెరుగుతూ 30శాతానికిచేరింది. ఇదే విధానం కొనసాగితే 2050 నాటికి 40శాతానికి చేరుతుందని సర్వే ఉటంకించింది. అప్పటికీప్రతి ఐదుగురిలో ఇద్దరు సింగిల్‌గా ఉంటారట. దీనికి కారణంకూడా లేకపోలేదు. ఆదేశంలో యువత కుటుంబజీవనానికి దూరంగా ఉండాలనిభావిస్తారు. అందుకే ఈపరిస్థితి ఏర్పడిందని అక్కడి సర్వేలు చెపుతున్నాయి. ఆదేశంలో రాబోయే రోజుల్లో సంతానోత్పత్తి మరింత తగ్గే అవకాశం కూడా ఉంది. జనాభా పరంగా చాలా తక్కువే అయినప్పటికీ బ్రిటన్‌స్థాయిలో సింగిల్స్ ఉన్నారు. జపాన్, జర్మనీ దేశాలతో పోల్చుకుంటే ఇది తక్కువే అయినా జేనాభా నిష్పత్తిప్రకారం చూసుకుంటే చాలా అధికం అని సర్వేలు చెపుతున్నాయి.

## మక్కల కేటాయింపు వ్యక్తులకు కాదు మొత్తం పౌల్ట్రీ రంగానికి

### పౌల్ట్రీ అసోసియేషన్ ఖండన

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** టెండర్ల ద్వారా ప్రభుత్వం నుండి పౌల్ట్రీ పరిశ్రమకు మొక్కజొన్న కేటాయింపు జరిగిందని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ కేటాయింపు ఒక వ్యక్తికే సంబంధించింది కాదని, మొత్తం పౌల్ట్రీ పరిశ్రమకు జరిగిందని తెలిపింది. అయితే మొక్కజొన్నను వ్యక్తులకే కేటాయించిందని ప్రచారం జరగడం పట్ల ఖండించింది. ఈ మేరకు కోళ్ల సంఖ్యను బట్టి ఫారాలకు మొక్కజొన్న కేటాయింపు జరిగిందన్నారు. ఎక్కువ కోళ్లు ఉన్న వాటికి ఎక్కువగాను, తక్కువ ఉన్న వాటికి సరిపడా కేటాయింపు జరిగిదని వెల్లడించింది. దాదాపు 2 వేలకు మించి కోళ్ల ఫారాల మీద ఆధారపడి ఉన్నారని చెప్పారు. 2018 టన్నుకు 14 వేల రూపాయల చొప్పున సుమారు 3.09 లక్షల టన్నుల మొక్కజొన్నలను ప్రభుత్వం సరఫరా చేసింది. వీటిని 1,680 మంది పౌల్ట్రీ యజమానాలకు ఈ మొక్కజొన్నను పంచడం జరిగిందని పేర్కొంది. అలాగే 2019 ఫిబ్రవరిలో 4.16 లక్షల టన్నుల మొక్కజొన్నలను టన్నుకు 18 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపింది. వీటిని చిన్న, సన్నకారు రైతులతో పాటు, బ్రీడర్స్, పౌల్ట్రీలకు నిస్పక్షపాతంగా సరఫరా చేసినట్లు స్పష్టం చేసింది.

## గవర్నర్ వ్యవస్థ రద్దు చేసే వరకు పోరాటం

### సిపిఐ చలో రాజ్‌భవన్, నగరంలో ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** సిపిఐ ఛలో రాజ్‌భవన్ పిలుపుతో ఖైరతాబాద్ కూడలి వద్ద ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఛలో రాజ్‌భవన్ కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఖైరతాబాద్‌లో మెట్రో స్టేషన్ నుంచి రాజ్‌భవన్‌కు ర్యాలీగా బయలుదేరిన సిపిఐ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు,అందోళనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం,తోపులాట జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశిరావు, నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాషా,బాల మల్లేష్‌లతో పాటు ఇతర నేతలను పోలీసులు అరెస్ట్‌చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఓటరు నమోదుకు నేటితో గడువు పూర్తి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ప్రత్యేక సమ్మరి రివిజన్-2023ను అనుసరించి జనవరి 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు నమోదుకు డిసెంబరు 8వ తేది తుది గడువు ఉన్నదని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక రివిజన్ సందర్భంగా నవంబరు 9న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్ల తప్పులను సవరించుకునేందుకు, నూతన ఓటరు నమోదుకు కోసం డిసెంబరు 8వ తేది వరకు గడువు ఇచ్చిందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న ఇంటి అడ్రస్ సవరణ,ఇతర నియోజకవర్గాలకు బదిలీ, ఓటరు గుర్తింపు కార్డులో తప్పుల సవరణ, దివ్యాంగుల గుర్తింపు కోసం క్లైమ్ కోసం వెసులు బాటు డిసెంబరు 8వ తేది వరకు గడువు ముగుస్తుందన్నారు. పూర్తి వివరాల కోసం నియోజకవర్గ ఈఆర్‌ఓ సంప్రదించాలన్నారు. [illegible]గానీ, ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా అన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునన్నారు. భారత ఎన్నికల కమిషన్ యేడాదికి 4 అర్హత తేదీలలో, జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1 అర్హత తేదీల నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే వారు 17 సంవత్సరాలు దాటిన తరువాత ముందస్తుగా నమోదు చేసువచ్చునన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు.

### పాలిటెక్నిక్ కాలేజీల్లో


## 247 లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు మరో గుడ్ న్యూస్ ప్రకటించింది. పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 247 లెక్చరర్ల పోస్టుల భర్తీకి టిఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తం 19 సబెక్ట్‌లో ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లుగా టిఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈనెల 14 నుంచి జనవరి 4వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పోస్టుల భర్తీకి సంబంధించిన మరింత సమాచారాన్ని అధికార వెబ్‌సైట్‌లో పొందుపరిచామని టిఎస్‌పీఎస్సీ తెలిపింది.

## వడగాల్పుల దేశం భారత్

### ప్రపంచ బ్యాంకు నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** భారత్‌లో వేలాది మరణాలకు కారణమైన తీవ్రమైన వేడిగాలులు భయంకరంగాపెరుగుతున్నాయని, మనిషి మనుగడపరిమితికి మించి వడగాడ్పులు వీచేప్రపంచంలోని మొదటి దేశంగా భారత్ మారే ముప్పు ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక హెచ్చరించింది. భారత శీతలీకరణ రంగంలో వాతావరణపెట్టుబడుల అవకాశాలుపేరుతోప్రపంచబ్యాంకు నివేదికను విడుదలచేసింది. భారత్‌ముందస్తు అధిక ఉష్ణోగ్రతలు ఎదుర్కొంటున్నదని చాలాకాలంపాటు కొనసాగుతుందని నివేదికలో అంచనావేసింది. ఏప్రిల్ 2022లో వేసవి ప్రారంభంలోనే వేడి గాలులతో భారత్ ఉక్కిరిబిక్కిరయింది. ఇది దేశాన్ని స్తంభింపచేసింది. రాజధాని న్యూఢిల్లీలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్ అంటే 114 డిగ్రీల




ఫారన్‌హీట్‌గా నమోదయ్యాయి. ఎన్నడూలేనివిధంగా ఈ ఏడాది మార్చిలో అసాధారణ రీతిలో ఉష్ణోగ్రతల్లో పెరుగుదలనమోదయింది. కేరళ ప్రభుత్వంతోకలిసి ప్రపంచ బ్యాంకునిర్వహిస్తున్న రెండురోజుల ఇండియా క్లైమేట్ అండ్ డెవలప్‌మెంట్ పార్ట్‌నర్స్ మీట్ సందర్భంగా ఈనివేదిక విడుదలచేస్తోంది. భారత్‌లో వడగాల్పులుపరిస్థితి మానవ మనుగడ పరిమితిని విఛ్చిననంచేయగలదని అంచనావేసిన ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా అంతటా పెరుగుతున్న ఉష్ణోగ్రతల గురించి అనేకమంది వాతావరణశాస్త్రవేత్తలుచాలాకాలంగా హెచ్చరించిన దానికి ఇటీవల పరిస్థితులు మద్దతిస్తాయని వెల్లడించింది. ఆగస్టు 2021లో వాతావరణమార్పులపై అంతర్‌ప్రభుత్వ ప్యానెల్ ఆరోనివేదిక రాబోయే దశాబ్దాలలో భారత ఉపఖండం మరింత తీవ్రమైన వేడిగాలులు ఎదుర్కొంటుందని వెల్లడించింది.కర్బన ఉద్గారాలు ఎక్కువగా ఉంటే 2036:65 నాటికి భారత్ అంతటా వేడిగాలులు 25 రెట్లు ఎక్కువ ఉండే అవకాశం ఉందని జి20 క్లైమేట్‌రిస్క్ అట్లాస్ 2021లో హెచ్చరించింది. భారత్ అంతటాపెరుగుతున్న వేడి ఆర్థిక ఉత్పాదకతను దెబ్బతీస్తుందనికూడా నివేదిక హెచ్చరించింది. దేశంలోని శ్రామిక శక్తిలో 75శాతంలేదా 380 మిలియన్లప్రజలు బహిరంగప్రదేశాల్లోపనిచేస్తున్న కార్మికజనాభా అని కొన్నిసార్లు ప్రాణాంతక ఉష్ణోగ్రతల్లో కూడా పనిచేస్తున్నట్లు వివరించింది. 2030నాటికి 80 మిలియన్ల ప్రపంచ కార్మికుల్లో భారత్‌కు చెందిన 34 మిలియన్లమంది ఉష్ణ ఒత్తిడితోసంబంధం ఉన్న ఉత్పాదకత క్షీణతతోనష్టపోతారని అంచనావేసింది.

దక్షిణాసియా దేశాల్లో భారత్ కార్మికులపై అత్యధిక ఉష్ణోగ్రత ప్రభావంచూపిందని, సంవత్సరానికి 101 బిలియన్ గంటలకంటే ఎక్కువ నష్టం వాటిల్లిందని వెల్లడించింది. గ్లోబల్ మేనేజ్‌మెంట్‌కన్సల్టింగ్ మెకిన్‌షే అండ్‌కంపెనీ విశ్లేషణప్రకారం పెరుగుతున్నవేడి, తేమ కారణంగా కోల్పోయిన కార్మికులసంఖ్య ఈ దశాబ్దం చివరికి భారత దేశం జిడిపిలో 4.5శాతంగా ఉంటుంది.సూమరు 150నుంచి 250 బిలియన్ డాలర్ల ప్రమాదంలోపడుతుందని అంచనావేసింది. దేశంలో శీతలీకరణ వ్యవస్థ మరింత అవసరమని, తాజా ఉత్పత్తుల్లోకేవలం 4శాతంమాత్రమే కోల్డ్‌చైన్ సౌకర్యాలతో ఉన్నాయని, మొత్తం 13 బిలియన్ డాలర్ల ఆహారనష్టం వాటిల్లుతుందని అంచనావేసింది. కొవిడ్‌కి ముందు ప్రపంచంలోని ఔషధాల ఉత్పత్తిలోమూడో అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్న భారత్ శీతలీకరణ వ్యవస్థచెడిపోవడంతో సుమారు 20శాతం ఉష్ణోగ్రతవద్ద సున్నితమైన వైద్య ఉత్పత్తులు, 25శాతం వ్యాక్సిన్‌లను కోల్పోయింది.

౭ ఏడాదిలో 313 మిలియన్ డాలర్ల నష్టానికి దారితీసింది. అంతేకాకుండా జనాభాలో మూడింట రెండొంతులమంది రోజుకు రెండుడాలర్లకంటే తక్కువ ఆదాయంతోఉన్నారని దీనివల్ల ఎయిర్‌కూలింగ్ వ్యవస్థలు ఏర్పాటుచేసుకునే స్తోమత వారికి ఉండదనికూడా వెల్లడించింది. దేశంలోకేవలం ఎనిమిదిశాతం భారతీయ కుటుంబాలు మాత్రమే ఎయిర్‌కండిషనింగ్ యూనిట్లు కలిగి ఉన్నాయి.

## దేదీప్యం..కార్తీకపర్వ దీపోత్సవం

### నేతి దీపాల వెలుగుల్లో ఏడుకొండల కాంతులు

**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై ప్రతిరోజూ ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో సప్తగిరులు కాంతులీనుతుంది. అలాంటిది ఈ దీపాల వెలుగులకు కొండంతా నేతిదీపాలు వెలిగించి ఉంచితే ఆ సహజసిద్ధమైన కాంతుల్లో కొండలరాయుడు వెంకన్న ఆలయం మరింత దేదీప్య మానంగా శోభను సంతరించుకుంది. మంగళవారం కార్తీక కృత్తిక దీపోత్సవ వేళ సాలకట్ల కార్తీక దీపోత్సవం తిరుమలేశుని ఆలయంలోపల, వెలుపల, పరిసరాల్లో నేతితో దీపాలు వెలిగించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసిన తరువాత సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర,మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమానప్రదక్షణం చేస్తూ, ఆనందనిలయంలో గోవిందునికి హారతి ఇచ్చారు. ఆ తరువాత వరుసగా గర్భాల యంలో అఖండం, కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, గరుడా ళ్వారు, వరదరాజస్వామిసన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణమండపం, సభ అర,తాళ్ళపాక అర, భాష్యకార్ల సన్నిధి, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి,వరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి ఇలా వరుసగా నేతి దీపాలను వెలి గించి ఏడుకొండల్లో కార్తీకదీపశోభ నెలకొల్పారు. ఈ సందర్భంగా ఆలయంలో జరగాల్సిన సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. ఈ వేడుకల్లో పెద్దజీయంగారు, చిన్నజీయం గారు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణల తరెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంధ్రనాథ్, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, కిరణ్ దీక్షితులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలకు 1492 మంది వైద్యుల నియామకం

≫ పల్లె దవాఖానాలుగా మార్చుతూ, వాటిల్లో 1492 మంది వైద్యులను నియమిస్తుండటంతో,మరింత నాణ్యమైన సేవలు పల్లెల్లో అందునున్నాయి. పల్లె దవాఖానాలో అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలకు అవసరమైన శాంపిల్స్ సేకరిస్తారు. వాటిని టీ దయాగ్నస్టిక్స్‌కు పంపుతారు. అక్కడి నుంచి వచ్చిన వ్యాధి నిర్ధారణ ఫలితాలను బట్టి వైద్యులు అవసరమైన చికిత్సను అందిస్తారు. ప్రాథమిక దశలోనే ఈ పల్లె దవాఖానాల ద్వారా వ్యాధి ముదరకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ వ్యాధి తీవ్రత ఉంటే అలాంటి వారిని పల్లె దవాఖానా వైద్యులు పిహెచ్‌సీ లేదా ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 4745 ఏఎన్‌ఎం సబ్ సెంటర్లు ఉండగా, ఇందులో 3206 సబ్ సెంటర్లను పల్లె దవాఖానాలుగా మార్చాలని వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని 3206 సబ్ సెంటర్లలో 1492 మంది వైద్యుల నియామకం చేయనుండగా, మరో 636 సబ్ సెంటర్లు పిహెచ్‌సీల పరిధిలోనే ఉన్నాయి. అంటే మొత్తంగా 3842 సబ్ సెంటర్లలో డాక్టర్ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఇక నుంచి పల్లె ప్రజలకు అనారోగ్యం వస్తే పట్టణాలను వెళ్లాల్సిన అవసరం లేకుండా పల్లెల వద్దకే వైద్య సేవలు అందించనున్నాయి. ఏదైనా తీవ్ర అనారోగ్యం సమస్యలకు మాత్రమే పెద్దాసు పత్రులకు వెళ్లడం తప్ప, పల్లెల సుస్తీని ఒక పల్లె దవాఖానాలే పొగొట్టనున్నాయి.

### కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

## 9న జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 9న జంతర్ మంతర్ వద్ద భారీ ధర్న చేపట్టనున్నట్లు కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట తెలిపారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీకి చేరుకున్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించకపోవడం వల్ల రైతులకు మద్దతు ధర రావడం లేదన్నారు. నామమాత్రంగా మూడు చట్టాలను రద్దు చేసిన ఇంకో రూపంలో వ్యవసాయాన్ని కార్పోరేట్ కంపెనీలకు ధారదత్తం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు.

ఆహార పంటలలో జన్యుమార్పిడికి అనుమతులు ఇచ్చే ప్రయత్నంలో బిజెపి ఉందన్నారు. ఆవలలో జన్యుమార్పిడికి అనుమతి ఇచ్చారన్నారు. దీని కారణంగా ఆహారం కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. విత్తన చట్టం లేకపోవడంతో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోతున్నారన్నారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల పంట నష్టపోతే నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. పంటల భీమా పథకాన్ని కేంద్రం గాలికొదిలేసి రైతులను ముంచుతున్నారన్నారు.

## మంత్రి కెటిఆర్‌తో అమెరికన్ హ్యాండ్లూమ్ రీసెర్చ్ స్కాలర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో అమెరికాకు చెందిన హ్యాండ్లూమ్,టెక్స్‌టైల్ రీసెర్చ్ స్కాలర్ కైరా జాప్ గాబ్రియేల్ భేటీ బుధవారం ప్రగతి భవన్‌లో అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చేనేత ఉత్పత్తులు,చేనేత కళలపై సుదీర్ఘ పరిశోధనలో భాగంగా తెలంగాణలో కైరా పర్యటిస్తున్నారు. అలాగే తెలంగాణ చేనేత క్లస్టర్లను కైరా సందర్శించారు. నేతన్నల కళా నైపుణ్యం వారి నిబద్ధత పట్ల కైరా అబ్బురపడ్డారు. అధ్యయనంలో భాగంగా గుర్తించిన పలు అంశాలను మంత్రి కెటిఆర్‌తో కైరా పంచుకున్నారు. తెలంగాణ చేనేత కళా వైభవం అద్భుతమన్నారు. తెలంగాణ చేనేత వస్త్ర పరిశ్రమ నైపుణ్యం, ఆ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అద్భుతమని ఆమె పేర్కొన్నారు. తన పరిశోధనలో భాగంగా ఇప్పటి వరకు 9 దేశాల్లో పర్యటించానని, భారత దేశంలో చేనేతల అధ్యయనానికి తెలంగాణనే మొదటి గమ్యస్థానంగా ఎంచుకున్నట్లు తెలిపారు. చేనేత కళా నైపుణ్యం,వస్త్రాలపై ప్రేమతో దీర్ఘకాల పరిశోధన కోసం తన సమయాన్ని వెచ్చిస్తున్న కైరా ప్రయత్నానికి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు.

## స్టాండింగ్ కమిటీలో ఏడు అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం స్టాండింగ్ కమిఈ సమావేశం జరిగింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన సభ్యులతో మొదటి స్టాండింగ్ సమావేశం ఏర్పాటు చేసి వారిని ఆహ్వానించి వారికి శుభాకాంక్షు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అధికారుల సమక్షంలో చర్చ అనంతరం తీర్మానాలకు ఆమోదం తెలుపుతామన్నారు. కార్పోరేటర్లు అధికారుల వద్ద ఎటువంటి సమాచారాన్ని అయినా నేరుగా తెలుసుకోవచ్చునన్నారు. వివాదం లేని ప్రభుత్వం ఖాళీ స్థలాలను గుర్తించినట్లైయితే ప్రజా ఉపయోగదార్థం బస్తీ దవాఖానాలు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. సభ్యులు అలాంటి స్థలాలను గుర్తించి తెలియజేసిన పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా తగిన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ లోకేష్‌కుమార్ సభ్యులకు వివరించారు.

- ప్రతి బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి డిఆర్‌డిఎల్ నుంచి వయా టికెఆర్ కళాశాల మీదుగా జిహెచ్‌ఎంసి పరిధి వరకు 325 మీటర్లు, ఒక కిలోమీటరు చేపట్టే రోడ్డు వెడల్పు పనులకు 216 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం
- ఖైరతాబాద్ జోన్ అహ్మద్ నగర్ వార్డు వెంట బల్కాపూర్ నాలా మిలటరీ ఏరియా నుంచి ఏక్ మినార్,మదీనా మసీదు వరకు 1000 మీటర్ల ఆసిసి సివర్‌పైప్‌లైన్ రూ.450 లక్షలతో చేపట్టే ఐడి పనులకు కమిటీ ఆమోదం.
- ఖైరతాబాద్ జోన్ అహ్మద్ నగర్ బల్కాపూర్ నాలా నుంచి రేతిబౌలి జంక్షన్ మెహదిపట్నం గారిసన్ లోపల నుంచి వార్డు నెంబరు.74 సర్కిల్ 12లో రూ.975 లక్షల వ్యయంతో ఆర్‌ఇసి బాక్‌న డ్రెయిన్ పనులకు కమిటీ ఆమోదం. -బంజారాహ్పిల్స్ రోడ్‌నెంబరు.13 శ్రీరాం నగర్‌లో రూ.205 లక్షల వ్యయంతో చేపట్టే బస్తీ దవాఖాన, మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి కమిటీ ఆమోదం.
- జిహెచ్‌ఎంసి అక్టోబరు మాసపు ఆదాయ వ్యయాలను అధికారులు కమిటీ సభ్యులకు వివరించారు.
- హైదర్‌నగర్ అల్లాపూర్ సొసైటీ గౌతమనగర్ కాలనీలో ప్రతిపాదించిన 12 మీటర్ల రోడ్డు వెడల్పుకు రెండు ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం తెలిపింది.

## ఒక్క గుజరాత్ రాష్ట్రానికే కేంద్ర నిధులా?

### 9 నెలల్లోనే రూ.1,37,655 కోట్లు విడుదల

### ప్రధాని నరేంద్రమోడీపై బోయినపల్లి వినోద్‌కుమార్ ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర నిధుల విడుదల విషయంలో వివక్షత చూపుతున్నారని,కేవలం గుజరాత్ రాష్ట్రానికే నిధుల మంజూరు విషయంలో పెద్ద పీట వేస్తున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ధ్వజమెత్తారు. తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులను విరివిగా విడుదల చేయడం ఏంటీ? అని ప్రధాని నరేంద్రమోడీని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఒక్క గుజరాత్ రాష్ట్రానికే 9 నెలల కాలంలో రూ. ఒక లక్షా 37వేల 655 కోట్ల విలువైన ప్రాజెక్టులు,పరిశ్రమలు, ఇతర పనులకు ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని నిధుల వరదను పారించారని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ దాదాపు 40సార్లు గుజరాత్ రాష్ట్రంలో పర్యటించి... నిధులను మంజూరు చేసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారని వినోద్‌కుమార్ గుర్తు చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు నిధులను మంజూరు చేసే విషయంలో ప్రధాని నరేంద్రమోడీ వివక్షతను చూపుతున్నారని వినోద్‌కుమార్ అన్నారు.

ప్రధాన మంత్రి హోదాలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమానంగా చూడాల్సిన బాధ్యతను నరేంద్రమోడీ విస్మరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య మనుగడకు మంచిది కాదని వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అయినా, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలపైనా ప్రజలు ఓటు వేస్తేనే అధికార పగ్గాలు చేపడతాయని, అలాంటప్పుడు ప్రజా ప్రభుత్వాలైన ఇతర రాష్ట్రాలను ఎలా విస్మరిస్తారని వినోద్‌కుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏకపక్ష విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ధీటైన జవాబు చెప్తారని వినోద్‌కుమార్ అన్నారు.

# సాయిధరమ్‌తేజ్ 'విరూపాక్ష'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ నటిస్తున్న పాన్‌ఇండియామిస్టిక్ థ్రిల్లర్ చిత్రానికి విరూపాక్ష అనే టైటిల్‌ను నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్‌లో ప్రసాద్ ఐమ్యాక్స్‌లోని బిగ్ స్క్రీన్‌పై ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను హీరో సాయిధరమ్‌తేజ్ విడుదలచేశారు.. యంగ్‌టైగర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో ప్రారంబమైన ఈ గ్లింప్స్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. ప్రతిష్టా త్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి సంస్థ, సుకుమార్ రైటింగ్స్‌తోసంయుక్తంగా ఈచిత్రాన్నినిర్మిస్తోంది.. బాపినీడు సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాని నిర్మిస్తున్నారు.. హీరో సాయిధరమ్‌తేజ్ ఈచిత్రం టైటిల్ గ్లింప్స్‌ను విడుదలేచశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా అమ్మకోసం ఈ సినిమా చేశాను అని అన్నారు. ఈసినిమాకు వాయిస్ ఓవర్ ఇచ్చిన ఎన్టీఆర్‌కు థాంక్స్ అన్నారు. ఈచిత్రానికి



సుకుమార్‌గారు స్క్రీన్‌ప్లే అందించటం, నిర్మాణ భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈచిత్ర నిర్మాతలు నాకు ఇచ్చిన సపోర్ట్ మరువలేనిదని అన్నారు..ఈచిత్రంతో దర్శకుడు కార్తీక్ దండును అందరూగుర్తుపెట్టుకుంటారని అన్నారు.. ఈచిత్రం అందరినీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, 1990 బ్యాక్‌డ్రాప్‌లో ఫారెస్ట్ బేస్డ్ విలేజ్‌లో జరిగే కథ ఇది అన్నారు. ఈచిత్రంలో కొత్త సాయిధరమ్‌తేజ్‌ను చూస్తారన్నారు. ఈచిత్రం అందరూతప్పకుండా థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు సతీష్ బీకేఆర్, అశోక్ బంద్రెడ్డి, నటులు శ్యామల, కమలాకర్, రవి, సోనియా ప్రసంగించారు. తెలుగు, తమిళ,కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో వచ్చే ఏడాది ఏప్రిల్ 21న విడుదల అవుతుందన్నారు.

## హిట్ అవ్వాలని కోరుకుంటున్నా: కార్తికేయ

ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పణలోయంగ్ హీరో రంజిత్, సౌమ్యమీనన్ జంటగా నటిస్తున్న చిత్రం లెహరాయమి.. డిసెంబర్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. ఇందులో భాగంగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హీరోకార్తికేయ మాట్లాడారు. ఒక మంచి




మూవీని సపోర్ట్‌చేసే అవకాశం వచ్చినందుకు చాలా అనందంగా ఉన్నానని అన్నారు. ఈసినిమాచాలా పెద్దహిట్ అవ్వాలన్నారు. కొత్త సినిమా హిట్ అయితే అంతమంది కొత్తవాళ్లు వస్తారన్నారు. ఎంత మంది కొత్తవాళ్లు వస్తే ఇండస్ట్రీ అంత బాగుంటుందన్నారు.. యూనిట్‌కు అభినందలు అని అన్నారు. కార్యక్రమంలో హీరో రంజిత్, దర్శకుడు రామకృష్ణ, నిర్మాత మద్దిరెడ్డి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ, సినిమాకు కావాల్సిన అన్నిహంగులు ఈ సినిమాలోఉన్నాయన్నారు.. ఈసినిమాను డిసెంబర్ 9న విడుదల చేస్తున్నామని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.

## 'అంతటి మంచి బిగ్ హిట్ అవ్వాలి'

హృషీకేష క్రియేషన్స్, భీష్మ ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్, శ్రావ్య(తొలిపరిచయం) జంటగా రాజారెడ్డి పానుగంటి దర్శకత్వంలో వి.సాయిలక్ష్మీ నారాయణ గౌడ్, పి.శ్రవణ్‌కుమార్ సంయుక్తగా నిర్మించిన చిత్రం ఉత్తమ విలన్.. కేరాఫ్ మహాదేవపురం.. అన్ని



కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర ంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నుఘనంగా జరుపు కుంది.. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు ఆర్జీవీ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్‌ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథ్,దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాజీ ఎమ్మెల్యే నగేష్‌తోపాటుపలువురు యూనిట్ సభ్యులుపాల్గొన్నారు. ఆర్జీవీ మాట్లాడుతూ, ఉత్తమ విలన్ టీజర్ బాగుందన్నారు. లవ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రాన్ని రాజారెడ్డి పానుగంటి , విసాయి లక్ష్మీనారాయణగౌడ , పి.శ్రవణ్ఉకుమార్‌లు చాలా చక్కగా తెరకెక్కించారాన్నరు. త్వరలోప్రేక్షకులముందుకు వస్తున్న ఈచిత్రం గొప్ప విజయం సాధించాలని అన్నారు. కార్యక్రమం లోమాజీ ఎమ్మెల్యే ఎల్‌ఎ నగేష్, ఎసిపి లక్ష్మణ్‌రావు, ప్రముఖ దర్శక, నిర్మాత సత్యారెడ్డి, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథ్, చిత్ర నిర్మాత సాయిలక్ష్మీనారయణ గౌడ , చిత్ర దర్శకుడు రాజారెడ్డి పానుగంటి, హరీష్, చిత్ర హీరో విజయ్, హీరోయిన్ శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## దోచేవారెవరురా.. పాట రిలీజ్




ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌లో బొడ్డు కోటేశ్వరరావు నిర్మాతగా ప్రముఖ దర్శకుడు శివనాగేశ్వరరావు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోచేవారెవరురా.. ఈ చిత్రం నుంచి కల్లాను అన్ని వర్రీసూ.. అనే పాటను గుంటూరు మలినేని లక్ష్మయ్య మహిళా కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. యూనిట్ మా కళాశాలకు రావటం సాంగ్ లాంచ్ చేయటం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్య క్రమంలో దర్శకుడు శివనాగేశ్వరరావు, హీరోయిన్ మాళవిక సతీషన్ తదితరులు మాట్లాడారు.

## జనవరి 13న 'వాల్తేరు వీరయ్య' రాక



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. ప్రసుతతం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. ఈసినిమా సంక్రాంతికి రానున్న సంగతి తెలిసిందే.. వాల్తేరు వీరయ్య జనవరి13 , 2023 ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అధికారంగా ప్రకటించారు.. చిరంజీవి సంక్రాంతికి చాలా బ్లాక్‌బస్టర్‌లను అందించారు. పండుగ థియేటర్లలో మాస్ పార్టీని అందించటానికి మరొక బ్లాక్‌బస్టర్ లోడ్ అవుతోంది.. విడుదల తేదీ పోస్టర్‌లో చిరంజీవి వింటేజ్ మాస్ అవతార్‌లో యంగ్, వైబ్రెంట్ షర్ట్, హెడ్ బ్యాండ్‌తో కన్పించారు.. చేతిలో బల్లెం లాంటి ఆయుధం పట్టుకొని వర్షంలో సముద్రంలో పడవ నడుపుతూ పవర్‌ఫుల్‌గా కన్పించారు ఆయన.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మాస్‌మహారాజా రవితేజ కీలకపాత్రలో నటిస్తున్నారు.. మాస్ యాక్షన్‌ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్తాయలో ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



## @ 'లవ్' చిత్రానికి సెన్సార్ ప్రశంస

టిఎమ్మెస్, ప్రీతమ ఆర్ట్స్ అండ్ ఎస్‌ఎన్ క్రియేషన్స్ బ్యానర్లపై శ్రీనారాయణ దర్శకత్వంలో విభిన్నమైన కథ, కథనాలతోరాబోతున్న చిత్రం లవ్.. ఈసినిమా డిసెంబర్ 9న విడుదల అవుతుంది.. రామరాజు, సోనాక్షి వర్మ, అభి, ప్రీతి సుందర్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. మహేందర్‌సింగ్, శైలజ తాటిచెర్ల , శ్రీనారాయణ ఈచిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. ఈసినిమాకు యుబైవి సర్టిఫికెట్ అందించారు. సినిమా చాలా బాగుందని సెన్సార్ అభ్యులు అభినందించినట్టు యూనిట్ పేర్కొంది.. చక్కని ఎమోషనల్ థ్రిల్లింగ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈసినిమా సెన్సార్ సభ్యుల నుంచి



ప్రశంసలు అందుకుంది.. గిరిజన నేపథ్యంలో స్వచ్ఛమైన ప్రేమకథతోరాబోతున్న ఈసినిమాఎంతగానో ఆకట్టుకుంటుందని అన్నారు. దర్శకుడు శ్రీనారాయణ మాట్లాడుతూ, వైవిధ్యంగా ఉండి, సహజత్వానికి దగ్గరంగా ఉండే చిత్రాలు ఎప్పుడూ విజయాలు సాధిస్తాయని అన్నారు. ఈచిత్రం కూడ ఆ కోవకు చెందినదే అన్నారు. ట్రైబల్ బ్యాక్‌డ్రాప్‌తో రాబోతున్న ఈచిత్రం ఓ కొత్త అనుభూతిని కల్గిస్తుందని అన్నారు.

## 'వీరసింహారెడ్డి' షూటింగ్ కంప్లీట్



నటసింహ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో భారీ చిత్రం వీరసింహారెడ్డి .. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇటీవల మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రాన్నిదూకుడుగా ప్రమోట్ చేస్తున్నారు నిర్మాతలు.. ఇప్పటికే ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌కు భారీ స్పందన రావటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా సినిమా షూటింగ్ పూర్తయింది.. టాకీపార్ట్ మొత్తం పూర్తికాగా, ఒక్క పాట మాత్రమే షూ టింగ్‌కు మిగిలి ఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగు తున్నాయి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు యెర్నేని నవీన్, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.

## 'డేంజరస్' హీరోయిన్లు ఎంతో గట్స్‌తో చేశారు: ఆర్జీవీ

ఇద్దరు అమ్మాయిలు ప్రేమించుకుంటే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో డేంజరస్ (మా ఇష్టం) సినిమాను ప్రయోగాత్మకంగా తెరకెక్కించటం జరిగిందని ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ అన్నారు.నైనా గంగూలీ, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో కంపెనీ పతాకంపై ఆయన రూపొందించిన ఈసినిమా ఈనెల9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలోహైదరాబాద్‌లోని తన కార్యాలయంలో



ఆర్జీవీ మీడియాతో మాట్లాడారు. అబ్బాయిలు, అమ్మాయిలు ప్రేమించుకోవటం అనేది కామన్. ఆ తరహా కథలతోఇప్పటి వరకు వేలాది సినిమాలువచ్చాయి. అయితే దానికి భిన్నంగా ఇద్దరుఅమ్మాయిలు ఎలాంటి పరిస్థితుల్లో ప్రేమలో పడ్డారు.ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు జరిగాయన్న ఆసక్తికరంగా, రసవత్తరంగా సాగే రొమాంటిక్ యాక్షన్ అంశాలు ప్రధానంగా ఈసినిమాను తీశాం.. రెగ్యులర్ కమర్షియల్ అంశాలు ఇందులోఉంటాయని అన్నారు. యూరోపియన్, అమెరికన్ వంటి దేశాల్లో లెస్బియిజమ్ ఉన్నది ఉంది.. కానీ మనదేశంలో 2018లో సుప్రీం కోర్టు కూడ అనుమతి ఇవ్వటంలతో ఈ అంశంతో సినిమా రూపొందించాలన్న అలోచనకు కార్యరూపమే ఇది. లెస్బియిజమ్‌ను సపోర్ట్‌చేస్తూ తీసిన చిత్రం కాదు ఇది.. ఇద్దరు అమ్మాయిలు ఎలాంటి పరిస్థితుల్లో ప్రేమలో పడ్డారు అన్నఅంశాన్ని చూపించాం. ఇద్దఉ అమ్మాయిలు ముద్దుపెట్టుకుంటే చూడాలని చాలామంది మగవాళ్లలో ఉంటుందని ఓసర్వేలో చదివాను.. హీరో డేట్స్ లేకపోయినాఇద్దరు హీరోయిన్లతో కూడ సినిమాలుచేయవచ్చు అన్న ఆలోచన కూడ ఈసినిమాతో మొదలవుతుంది.. ఈసినిమాలోని తమ పాత్రలను ఇద్దరు హీరోయిన్లు ఎంతో ధైర్యంగా చేశారు.. వాస్తవానికి ఇలాంటి పాత్రలు అందరూ చేయలేరు. వారిద్దరు తమ పాత్రల్లో గ్లామర్‌తోపాటుమంచి నటనను కనబరిచారు.. ఇద్దరు అమ్మాయిలతో ఒక డ్యూయెట్ సాంగ్ కూడ పెట్టాం.. ప్రపంచంలోనే ఇలా డ్యూయెట్ సాంగ్ చేయటం ఇదే మొదటిసారి.. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల అవుతున్న ఈసినిమాను తెలుగులో నట్టికుమార్ విడుదల చేస్తున్నారని తెలిపారు.

**రాజకీయ కథతో2 పార్ట్ సినిమాలు వ్యూహం, శపథం..**

ఎపిలో రాజకీయాలు రసవత్తర డ్రామాతో సాగుతున్నాయి.. దీన్ని ఆధారంగా చేసుకుని, వైఎస్ మరణం తర్వాత నుంచి చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలోసాగుతున్న పరిస్థితులను ఎలా తమకు అనుకూలంగా మలచుకున్నారన్న అంశాలతో వ్యూహం సినిమానుతీయబోతున్నాం.. జనవరి నుంచి షూటింగ్ మొదలవుతుంది.. దీనికి పార్ట్2గా శపథం సినిమా చేస్తాను. ఈసినిమాలకు సంబంధించిన ఆర్టిస్టులు, వివరాలను మళ్లీ తెలియజేస్తానని అన్నారు. ఉపేంద్రతో ఒకసినిమా, బిగ్‌బి అమితాబ్‌బచ్చన్‌తో ఒక సినిమాచేయబోతున్నానని అన్నారు.అమితాబ్ సినిమా వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో ఉంటుందని ఆర్జీవీ తెలిపారు.

## మంచి ఎమోషన్స్‌తో 'ఆక్రోశం'

అరుణ్ విజయ్ హీరోగా సిహెచ్ సతీష్‌కుమార్ అసోసియేషన్‌తో శ్రీమతి జగన్మోహిని సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ , మూవీ స్లయిడర్స్ ప్రై.లి బ్యానర్లపై జిఎన్ కుమారవేలన్ దర్శకత్వంలో ఆర్ విజయ్‌కుమార్ నిర్మాతగా రూపొందిన చిత్రం ఆక్రోశం.. యాక్షన్ థ్రిల్లర్ అండ్ ఎమోషనల్ రివేంజ్ డ్రామాగా తెరకెకికన తమిళ చిత్రం సినం నుతెలుగులో ఆక్రోశం పేరుతోడిసెంబర్ 16న భారీగా విడుదల చేస్తున్నారు..ఈమేరకు నిర్మాత విజయ్ కుమార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ



సందర్భంగా బుధవారం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత సిహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం తల్లి,తండ్రి, భార్య, కొడుకు ఇలా కుటుంబంలోనిఅన్ని ఎమోషన్స్‌ను బ్యాలెన్స్ చేస్తూ అందరూ కలిసి చూసేవిధంగా ఉంటుందన్నారు. దీంతోపాటు సినిమాలోమంచి యాక్షన్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. డిసెంబర్ 16న ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు. కార్యక్రమలో హీరోయిన్ పల్లక్ లల్వాని, హీరో అరుణ్ విజయ్ తదితరులు మాట్లాడారు.

## 'ఓ తండ్రి తీర్పు'

ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్‌పై లయన్ అరిగపూడి విజయ్‌కుమార్ సమర్పణలో లయన్ శ్రీరామ్ దత్తి నిర్మిస్తున్న చిత్రం ఓతండ్రి తీర్పు చిత్రం పోస్టర్ ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నటుడు నిర్మాత మురళీమోహన్ ఆవిష్కరించారు. రాజేందర్ రాజు కాంచనపల్లి పర్యవేక్షణలో ప్రతాప్ భీమవరపు దర్శకత్వంలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న చిత్రం ఓ తండ్రి తీర్పు. మురళీమోహన్ మాట్లాడుతూ, 1985లో




జయభేరి బ్యానర్‌లో తాను కథానాయకుడిగా నిర్మించిన చిత్రం ఓ తండ్రితీర్పు విజయం సాధించిందన్నారు. నంది అవార్డు కూడ వచ్చిందన్నారు. అది నా జీవితంలో ఒకమైలురాయి అన్నారు. ఇపుడు 37 సంవత్సరాల తర్వాత మళ్లీ అదేపేరుతో వస్తున్న ఈచిత్రం ఘన విజయం సాధించి అవార్డులను అందుకుంటుందన్నారు. ఏవికె ఫిలిమ్స్ అరిగపూడి, విజయ్‌కుమార్ గారికి, నిర్మాత, దర్శకులకు యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు.. కార్యక్రమంలో నిర్మాత శ్రీరామ్ దత్తి, రచయిత దర్శకుడు ప్రతాప్ భీమవరపు, పబ్లిసిటీ డిజైనర్ వివారెడ్డి, పర్యవేక్షకులు కాంచనపల్లి రాజేంద్రరాజు పాల్గొన్నారు.

# చదువుతో సంబంధం లేని సహజ శాస్త్రవేత్త



వ్యవసాయంలో కొత్తరకం వంగడాలను కనిపెట్టడానికి ఆమె ప్రొఫెసర్ కాదు. శాస్త్రవేత్త అంతకన్నా కాదు. ఎనిమిదో తరగతి వరకే చదువుకున్న ఆమెకున్న ఒకే ఒక అర్హత సేద్యంపై ప్రేమ. అదే ఆమెను చదువుతో సంబంధం లేకుండా.. సహజ శాస్త్రవేత్తగా మార్చింది. వినూత్నంగా ఆలోచించి, రుచి, ఆకారంలో సాధారణ క్యారెట్‌కన్నా భిన్నంగా కొత్తరకాన్ని పండించిన ఈమె ప్రతిభకు రెండుసార్లు రాష్ట్రపతి అవార్డు దక్కింది. దేశ్యాప్తంగా ఈ రకాన్ని పండించేలా చేయడానికి కృషి చేస్తున్న సంతోష్ పచర్ స్ఫూర్తి.

సంతోష్‌కు జబర్‌మాల్‌తో పెళ్లయ్యేటప్పటికి అత్తింటి వారిది ఉమ్మడి కుటుంబం. ఆ తర్వాత విడిపోయినప్పుడు ఈ దంపతులకు వాటాగా అయిదెకరాల భూమి వచ్చింది. రాజస్థాన్‌కు చెందిన ఆవిడ తమ వాటా భూమిలో గోధుమ, మెంతి, ఉల్లిపాయలు, క్యారెట్, వెల్లుల్లి వంటివి పండించడం ప్రారంభించారు. మరిన్ని రకాల పంటలను వేద్దామన్నా పెట్టుబడి ఉండేది కాదు. ఎరువుల కొనుగోలుకే ఇబ్బందులెదుర్కొనేవారు. ఆ సమయంలో స్థానిక ఎన్జీవో మొరార్కా ఫౌండేషన్ రైతులందరికీ సేంద్రియ పంటలపై అవగాహనా కార్యక్రమాలు, శిక్షణ నిర్వహించింది. దీనికి సంతోష్ కూడా హాజరయ్యారు.

**కొత్త ఆలోచనతో...** సేంద్రియ ఎరువుల తయారీ సొంతంగా ప్రారంభించారు సంతోష్. వ్యవసాయానికి పూర్తిగా రసాయనాలు వినియోగించడం మానేశా. సమీప గ్రామంలో మహవీర్‌సింగ్ అనే రైతు క్యారెట్ పండిస్తూ మంచి దిగుబడి అందుకుంటున్నాడని మావారు చెబితే, చూసొచ్చా. ఆయన పండిస్తున్న క్యారెట్‌కు మేం పండించే వాటికి తేడా గుర్తించా. మా పొలంలో పండేవి పీలగా, రంగు తక్కువగా ఉంటే, ఆ రైతు వద్ద ఎరుపు రంగులో పొడవుగా ఉన్నాయి. నేనూ ప్రయత్నాలు మొదలుపెట్టా, పండించే నేల మీద ఎరువులు చిమ్మడం కన్నా, విత్తనాలకు అందిస్తే ఎలా ఉంటుందనే కొత్త ఆలోచన వచ్చింది. 50 ఎంఎల్ తేనె, 25 గ్రాముల నెయ్యి మిశ్రమంలో కేజీ క్యారెట్ విత్తనాలను కొన్ని గంటలు నానబెట్టి, ఆ తర్వాత ఎండలో ఆరబెట్టి చిన్నచిన్న మడులుగా వేశా. చాలా ప్రయోగాలు చేసినా నా ప్రయత్నం ఫలితాల్నివ్వలేదు. అయినా పట్టుదలగా ప్రయత్నిస్తూనే ఉన్నా. క్రమేపీ క్యారెట్ పరిమాణం, రుచి, రంగు మారడం మొదలైంది. అలా నాలుగైదుసార్ల తర్వాత ఒకటిన్నర నుంచి రెండు అడుగుల పొడవు, తీపిగా ఎరుపు రంగులో వాటికి పండించగలిగా. దీనికి మంచి ధర పలికింది. ఈ పద్ధతిలో ముందుగా ఒక ఎకరంలో పండించి విజయం సాధించా. దిగుబడి బాగా వచ్చింది. ఒక పంటకు మూడు నెలల సమయం సరిపోతుంది. నేను తయారుచేస్తున్న ఈ విత్తనాలకు 'ఎస్పీఎల్ 101' పేరు పెట్టా. ఈ ఫార్ములా ఫలితాలను రాష్ట్ర కృషి విజ్ఞాన్ కేంద్ర అండ్ అగ్రికల్చరల్ విభాగపు నిపుణులకు చూపించా. వారు పరిశీలించి దీన్ని కొత్తరకం వంగడంగా ఆమోదించడం చాలా సంతోషాన్నిచ్చింది' అని వివరిస్తున్నారు సంతోష్.

**నర్సరీ...** క్యారెట్‌ను పండిస్తూ దాన్ని మార్కెట్‌లో మంచి ధరకు అమ్మడంతోపాటు, నర్సరీ కూడా ప్రారంభించారీమె. తాను తయారుచేసే విత్తనాలతో నారు పోసి, దాన్నీ అమ్మేవారు. ఏటా వచ్చే రూ.4 లక్షల ఆదాయమిప్పుడు 20 రెట్లు పెరిగింది. కేవలం విత్తనాలతోనే ఏటా రూ.20 లక్షలు వార్షికాదాయాన్ని అందుకుంటున్నారీమె. ప్రస్తుతం ఈవిడ రెండెకరాల్లో క్యారెట్, మరో రెండు ఎకరాలో ఉల్లిని పండిస్తున్నారు. 'ఎకరానికి క్యారెట్ 350-400 క్వింటాళ్లు దిగుబడి వస్తోంది. సేంద్రియ ఎరువులనే వాడుతున్నా. ఈ క్యారెట్ మార్కెట్లో కేజీ రూ.40 ధర పలుకుతోంది. ఈ కొత్త వంగడాన్ని దేశవ్యాప్తం చేస్తున్నందుకు 2013, 2014లో రాష్ట్రపతి అవార్డులు అందుకొన్నా. కృషి విజ్ఞాన్ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, రైతుల సంఘాలకు వెళ్లి, రైతులకు ఈ పంటపై శిక్షణ ఇస్తున్నా. ఇప్పటి వరకు నా వద్ద శిక్షణ పొందిన 5వేల మంది రైతులు క్యారెట్‌ను పండిస్తున్నారు. మహిళా రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించి ప్రోత్సహిస్తున్నా. 'సంతోష్ పచార్ లిమిటెడ్' సంస్థ ప్రారంభించాం. త్వరలో నేపాల్, దక్షిణాఫ్రికాలకూ క్యారెట్ విత్తనాలను ఎగుమతి చేయనున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఈ పంట గురించి తెలిసేలా చేయాలని ఉంది' అని చెప్పుకొస్తున్న సంతోష్ కృషి స్ఫూర్తిదాయకం కదూ. ❑



# పిల్లల్లో ఆర్థిక అవగాహన..

సాధారణంగా చాలా మంది పిల్లలెదుట ఆర్థిక విషయాలు చర్చించరు. కానీ వారికి బాల్యం నుంచి కొంతైనా ఆర్థిక అంశాలపై అవగాహన కలిగించడం ముఖ్యమంటున్నారు నిపుణులు. వారికిచ్చే కానుకల ఖరీదు, దాని వెనుక ఉన్న కష్టం గురించైనా వారికి తెలియాలంటున్నారు. ఆ అవగాహన వారికి భవిష్యత్తులో ఉపయోగ పడుతుందని చెబుతున్నారు.

**ప్రాథమిక దశ నుంచి ..** చిన్నారులకు డబ్బు విలువ తెలియాలంటే ముందు పొదుపు నేర్పాలి. ఈ శిక్షణలో భాగంగా ప్రతినెలా వారికి కొంత పాకెట్‌మనీ ఇవ్వాలి. దాన్ని పొదుపు చేసేలా చిన్న కిడ్డీ బ్యాంకు కొనివ్వాలి. అలా వారు దాచుకున్న డబ్బుతోనే వారికిష్టమైనవి కొనుక్కోవచ్చని చెప్పాలి. అలా చేస్తే వారిలో పొదుపు చేయాలనే ఉత్సాహం మొదలవుతుంది. దీంతోపాటు వారికిచ్చే కానుకలు, వారిపై చేసే ఇతర ఖర్చుల వివరాలను చెబుతుండాలి. ఎన్ని నెలలు పొదుపుచేస్తే ఆ బొమ్మ ఖరీదు వస్తుందో లెక్క వేసి చెప్పాలి. ఇవన్నీ వారిని దుబారాకు దూరం చేస్తాయి. డబ్బు విలువ తెలుసుకుంటారు. ఆర్థిక అవగాహనా కలుగుతుంది.

**ఆర్థిక నిర్వహణ ...** పిల్లలకు సంబంధించిన కొన్ని వ్యక్తిగత అవసరాలను వారు పొదుపు చేసిన నగదుతో కొనుక్కోవాలని చెప్పాలి. దాంతో తమకు కావాల్సిన వస్తువుల ధర, వాటి కోసం చేయాల్సిన పొదుపు, ఎన్ని రోజులు పడుతుంది వంటి అంశాలపై ఆలోచనా పరిజ్ఞానం పెంపొందుతుంది. తాము పొదుపు చేసిన నగదును ఎలా వినియోగించాలా అన్న ఆర్థిక నిర్వహణ నేర్చుకుంటారు. ఇవన్నీ పిల్లలను భవిష్యత్తులో వారి కాళ్లపై వారు నిలబడేలా ధైర్యాన్నిస్తాయి. ఆర్థిక ప్రణాళికతో ముందడుగు వేసేలా చేస్తాయి. ❑

# ఆకర్షణీయమైన చలి టోపీలు



ఈ కాలంలో టోపీలుతో పాటు మాస్కు అనివార్యంగా మారిన నేపథ్యంలో డిజైనర్లు ఈ దిశాగానూ సృజనాత్మకతను చాటుతున్నారు. చలికి ధరించే స్వెటర్, టోపీలకుమాస్కును మ్యాచింగ్‌గా అనుసంధానం చేస్తున్నారు. వర్ణభరితంగా మృదువైన ఊలుతో తయారువుతున్న ఇవి ఆకర్షణీయంగానే కాదు.. చలి నుంచి కూడా కాపాడుతున్నాయి. ఈ ఆలోచన కూడా ఎంతో బాగుందూ కదూ.


















# బిపిని తగ్గించే అవిసె గింజలు

పని ఒత్తిడి, మారిన ఆహారపుటలవాట్లు కారణం ఏమైతేనేమి? ఇటీవలి కాలంలో మహిళల్లో పోషకాల లేమి స్పష్టంగా కనబడుతుందంటున్నారు పోషకాహార నిపుణులు. దీన్ని అధిగమించడానికి తీసుకోవలసిన ఆహారంలో అవిసెగింజలు కూడా ఒకటి అని చెబుతున్నారు.

- ప్రొటీన్ ఎక్కువగా లభించే వాటిలో అవిసెగింజలు ఒకటి. వీటిని క్రమం తప్పకుండా ఓ చెంచా అయినా తినగలిగితే.. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి.
- అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, పీచు, ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు తగినంతగా లభిస్తాయి. వీటిలోని ఆల్ఫాలినోలెనిక్ యాసిడ్ గుండెకు రక్తసరఫరా చేసే నాళాల్లో కొలెస్ట్రాల్‌ని పేరుకోనీయదు. ఈ గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే బలబద్ధకం అదుపులోకి వస్తుంది. ఇందులో ఉండే థయామిన్.. కణాల ఆరోగ్యాన్నీ, జీవక్రియల పరితీరునీ మెరుగు పరచడంలో కీలకం.
- అవిసెగింజలు హార్మోన్లను సమతులం చేసాఇయ. ఫలితంగా నెలసరులు క్రమం తప్పకుండా ఉంటాయి. అవిసె గింజల్లోని ఒమేగా-3 యాసిడ్లు కొలెస్ట్రాల్ స్థాయుల్ని నియంత్రిస్తాయి.



ఫలితంగా బరువూ తగ్గొచ్చు.

- గింజల్లో దొరికే లిగ్నాన్స్ క్యాన్సర్ నిరోధకంగా పనిచేస్తాయి. రక్తపోటుని నియంత్రించి రక్తం గడ్డకట్టే సమస్యల్ని అదుపులో ఉంచుతాయి. ఒత్తిడినీ తగ్గిస్తాయి. ❑

**చెలి చిట్కా**

ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.



# ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# మారకపోతే విడాకులే మేలు!



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

ప్రశ్న : రెండేళ్ళకే నా దాంపత్య జీవి తం తెల్లారి పోయింది. సంపాదన పరుడని పెళ్ళాడితే సంసారానికి పనికిరాడని తెలిసింది. తన లోపాలు సరిదిద్దుకోమంటే నాకు లేని లోపాలు ఆపాదిస్తున్నారు. ఏడాది నుంచి పుట్టింటికే పరిమితం అయ్యాను. కాలికి రాని చెప్పును పడేయమంటారు. అలాగే వగలేని మొగుణ్ణి వదిలేయడం మంచిదని నా అభిప్రాయం. అయితే కట్టుకున్న వాడితోనే జీవితం కడతేరాలని మా పెద్దలు అంటున్నారు. తల్లిదండ్రులకు భారం కాకూడదని భావించి భర్తను ప్రాధేయపడినా ఫలితం లేకపోతున్నది. సుఖం లేక పోయినా పరవాలేదు ఇంటిలో చోటు ఇస్తే చాలనుకున్నా నా భర్త కాదంటున్నారు. పోలీసులను ఆశ్రయించినా ఫలితం కనిపించడం లేదు. అక్కడి కౌన్సెలర్లు కూడా పాత చింతకాయపచ్చడి మాటలు చెప్పుతున్నారు తప్ప సరైన పరిష్కారమార్గాలు చూపలేక పోతున్నారు. వివాహం బంధం విశిష్టత, శీలం, పాతివ్రత్యం, సర్దుబాటు, కుటుంబ పరవు లాంటి వింతోపదేశాలు చెపుతున్నారు తప్ప లోపాలను గుర్తించడం లేదు. నా భర్తలో వివేకం కల్పించి, ఆయనను చికిత్సకు ఒకరు కూడా ఒప్పించలేక పోతున్నారు. ఈ సమస్యవల్ల నాలో ఒత్తిడి, సంఘర్షణను పెంచుతున్నది. తీవ్రమైన ఆందోళన, వేదనకు గురవుతున్నాను. ఇలాగే ఇంకొన్నాళ్ళు ఉంటే డిప్రెషన్‌కు గురై ఆత్మహత్య చేసుకుంటాననిపిస్తోంది. భర్తను మార్చలేక తల్లితండ్రులను ఒప్పించలేక సతమతమవుతున్నాను. నా వయస్సు 25 ఏళ్ళు, బి.టెక్ పాపయ్యాను. నా భర్త ఎంబిఎ చదివి ఒక కంపెనీలో మేనేజరుగా ఉన్నారు. ఆయన ఉద్యోగం, జీతం చూసి మెచ్చి, నచ్చి పెళ్ళి చేసుకున్నాను. అయితే అతనిలోవున్న లోపాలను తొలివారంలోనే గుర్తించాను. ఆయన ప్రేమగా దగ్గర కాలేకపోతున్నారు. కనీసం సరదాగా ఉండలేకపోతున్నారు. ఏడాదికో శివరాత్రి అన్నట్టు అప్పుడప్పుడు మొక్కుబడిగా దగ్గర అవుతుండేవారు. ఆరు నెలలు అయినా గర్భవతిని కాకపోవడంతో బలవంతంగా ఆయనను ఒప్పించి ఇద్దరం డాక్టరు వద్ద పరీక్షలు చేయించుకున్నాం. డాక్టరు ఆయనలో స్పర్మ్‌కౌంట్ తక్కువ ఉందని, కొద్దిగా సామర్థ్యం లోపించిందని చెప్పారు. మందులతో పాటు ఆహార నియమాలు, వ్యాయామాలు, ఇతర అంశాలు సూచించారు. అప్పటి నుంచి ఆయనలో భయం, సంకోచం ఎక్కువ అయ్యాయి. తాను సంసారానికి పనికి రానని, తమకు పిల్లలు పుట్టే యోగం లేదన్న భావనకు లోనయ్యారు పూర్తిగా నన్ను విస్మరించారు. దీంతో అర్థింపులు, ప్రాధేయ పడటం ప్రారంభించాను. అవి పనిచేయకపోవడంతో వాదనలకు దిగాను. దీంతో ఆయన నాపై లేనిపోనివి చెప్పడం ప్రారంభించారు. నాకు గర్వం, అహంకారం ఎక్కువని, భర్తను లెక్క చేయనని ప్రచారం మొదలు పెట్టారు. ఏడాదిక్రితం నన్ను బలవంతంగా మా పుట్టింటికి పంపేశారు. అప్పటినుంచి మధ్యవర్తుల ద్వారా రకరకాల ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. ఆఖరికి మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. అక్కడ నా మాటలతోపాటు అతని ఆరోపణలు విన్నారు. అతనిలో లోపం ఉందని కూడ గుర్తించి, చికిత్స చేయించుకోమని సలహా ఇచ్చారు. అయితే ఆయన తనలో ఎలాంటి లోపం లేదని, నా ప్రవర్తన వల్ల దగ్గర కాలేకపోతున్నాని బుకాయించారు. దీంతో పోలీసులు, అక్కడి కౌన్సెలరు నన్నే సర్దుకోమని చెప్పారు. వివాహ వ్యవస్థ గొప్పదనం చెప్పి, భర్తను మార్చుకోమని నాకే సలహా ఇచ్చారు. నేను అన్నింటికీ సమ్మతించిన పుటికీ ఆయన తనతో తీసుకెళ్లడానికి కొంత గడవుకావాలని చెప్పి వెళ్ళి పోయారు. పోలీసులను అడిగితే దీనికంటే తామేమీ చేయలేమని, అవసరమైతే కేసుపెట్టి కోర్టుకు పంపుతామన్నారు. ఈ నేపథ్యంలో అతనికి విడాకులు ఇచ్చి కొత్త జీవితం ప్రారంభించాలనుకుంటు న్నాను. దీనిపై మీ సూచనలు చెప్పగలరు.

- ఒక సోదరి.


జవాబు : అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. ఆధునిక సమాజంలో కొద్ది శాతం కొత్తదంపతులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటు న్నారు. జీవన శైలిలో వచ్చిన మార్పులు, ఇతర అంశాల వల్ల కొద్ది మంది యువకులలో సామర్థ్యం సన్నగిల్లుతున్నదని సర్వేలు వెల్లడిస్తున్నాయి. అయితే సరైన కౌన్సెలింగ్, పరిష్కార మార్గాలను ఆచరిస్తే ఈ సమస్యను సులభంగా అధిగమించ వచ్చు. అయితే అబ్బాయి లు, వారి తల్లదండ్రులు సమస్యలను గుర్తించి చికిత్సలు పొందడానికి వెనుకాడుతున్నారు. సైకాల జిస్టు లేదా సైకియాట్రిస్టు ను కలవడం వల్ల పరువుపోతుందన్న అపోహలో ఉన్నారు. పురుషుల్లో ఇలాంటి సమస్యలు పూర్వం కూడా ఉన్నాయి. అయితే అప్పటికంటే ఇప్పుడు పెరిగాయి. అప్పటిలో మంత్రాలు, తంత్రాలు, పూజలు, వ్రతాలపై ఆధారపడేవారు. ఇప్పుడు ఆధునిక వైద్యం అందుబాటులో ఉంది. అయితే ప్రతికూల దృక్పథం వల్ల కొందరు తమలోని లోపాలను సరిదిద్దు కోవడానికి ప్రయత్నించడం లేదు. ఇక విడాకులు తీసుకోవడం, కొత్త జీవితం ప్రారంభించడం అన్నది మీ ఇష్టం. సహజంగా రెండేళ్ళ దాంపత్య జీవితంలోని అసంతృప్తి జీవితంలో అప్పుడప్పుడు బయటపడుతుంటుంది. పెళ్ళయిన 13ఏళ్ళ తరువాత విడాకులు పొందిన వారి నుంచి సేకరించిన వివరాలు పరిశీలిస్తే తొలి రెండేళ్ళ అసంతృప్తి కారణమని తేలింది. అలాగే పెళ్ళయిన రెండేళ్ళకే విడాకులు పొందిన వారిని విశ్లేషిస్తే తొలి రెండు నెలల్లో నెలకొన్న అసంతృప్తి ఒత్తిడి కారణమని సర్వేలలో వెల్లడయ్యింది. చిన్న చిన్న వివాదాలు, వ్యసనాలు ఉద్వేగలోపాలు భయం, సంఘర్షణలు, శృంగార సమస్యలు, లైంగికలోపాలు, సుఖ సంతోషాల కొరత లాంటివి దాంపత్య జీవితానికి శాపాలుగా గుర్తించారు. కాబట్టి మీరిద్దరు కలిసి కౌన్సెలింగ్ తీసుకునే ప్రయత్నం చేయండి. వీలుకాకుండే మీ మనసు చెప్పినట్టు విడాకులు తీసుకోండి. ❑



వ్యధ

# చీమల బారులు

ఆధ్యాత్మికం



**సాయిబాబా సజీవంగా** ఉన్నప్పుడు ఎందరో దర్శించుకునే వారు. వారు కోర్కెలతో వచ్చిన సామాన్యులే కాదు. మాన్యులు కూడా వచ్చేవారు కోర్కెలు లేకుండా. ఆనందనాథ్ మహారాజ్ ఒకసారి సావర్‌గాంకు వెళ్ళాడు. ఆ సత్పురుషుని దర్శించుకోవటానికి మాధవరావు. బసంత్ దేశ్‌పాండే, నందరాం శివరాం మార్వాడీ మొదలైన వారు వెళ్ళారు. దర్శనం అయ్యాక వీరంతా షిరిడీకి బయలుదేరుతున్నప్పుడు ఆనందనాథ్ మహారాజ్ ఆకస్మాత్తుగా పరుగున వచ్చి, వారి బండిలో కూర్చుని సాయినాథుని దర్శంచటానికి వచ్చాడు అయితే అక్కడి ప్రజలకు మహారాజ్ షిరిడీ వెళ్లటం ఇష్టం లేదు. అందుకని వారు మహారాజ్‌ను ఆపుదామని విశ్వ ప్రయత్నం చేశారు. అయినా ఆనందనాథులు అంగీకరించలేదు. మాధవరావు మొదలైన వారితో షిరిడీకి వచ్చి సాయిని దర్శించి 'వీరు (సాయిబాబా) రత్నం. వీరి నిజమైన వెల మీరు ఎరుగరు' అన్నారు. షిరిడీ వాసులు ఆనందనాథ్ దర్శనార్థం వేరే గ్రామానికి వెళ్ళేవారు. కాని ఆనందనాథ్‌లే షిరిడీకి వచ్చి బాబాను దర్శించటం విశేషం. ఎంతైనా పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదు కదా! ముక్తానంద సద్గురువు కోసం భారతావని నలు మూలలా, 18 ఏండ్లపాటు మూడు సార్లు పర్యటన గావించాడు. కానీ ప్రతి ఒక్కరిలో ఏదో లోపం కనిపిస్తూనే ఉన్నదాయనకు, చివరకు నిత్యానందను గురువుగా స్వీకరించాడు. నిత్యానందులవారి కటాక్షం వల్ల ముక్తానందకు అంతర్జాతీయ కీర్తి వచ్చింది. ఆయన ఫిబ్రవరి 18, 19 (1978) తేదీలలో షిరిడీ చేరి సాయిని దర్శించారు. ఆ రెండు రోజులు షిరిడీలోని కోలాహలంగా మారిది. కారణం ముక్తానంద ఒక్కడే రాలేదు ఆయనతో పాటు 2000 మందితో వారిలో సుమారు 600 మంది అమెరికన్లు (ఆడ, మగ) ఉన్నారు. ఆయన బూటీవాడాలో ఆరతులకు భక్త బృందంతో హాజరయ్యారు. 19వ తేదీన లెండీ బాగులోని దత్త మందిరంలో కలశస్థాపన చేశారు. అక్కడే దీప గృహాన్ని ప్రారంభించారు. భోజన గృహానికి, సాయి ఉద్యాన్‌లోని ధర్మశాలకు శంకుస్థాపన చేశారు. సాయినాథుని ఆసుపత్రిలోని ప్రత్యేక గదులకు శంకుస్థాపన చేశారు. సాయి బాబా అనే వారు 'ఇక్కడ షిరిడీలో నా వాళ్ళు చీమల్లాగా చేరుతారు' అని. అది సత్యమే కుగ్రామమైన షిరిడీకి ఒకేసారి ముక్తానందతో 2000 మంది దేశ, విదేశాయులు రావటం సాయిమాటలకు ఒక ఉదాహరణ మాత్రమే.

- యం.పి.సాయినాథ్

# టి20ప్రపంచకప్‌కోసం భారత్ మాకు వీసాలివ్వలేదు

## పాక్ బ్లైండ్‌క్రికెట్ అసోసియేషన్ ధ్వజం

**ఇస్లామాబాద్:** భారత్ పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డులమధ్య వైరం రోజురోజుకూ మరింతపెద్దది అవుతోంది. ఈ ఘర్షణలో తాజాగా పాకిస్థాన్ బ్లైండ్‌క్రికెట్‌కౌన్సిల్ (పిబిసిసి) కూడాచేరింది. టి20 ప్రపంచకప్‌లో ఆడాల్సినతమ క్రికెటర్లకు భారత ప్రభుత్వం వీసాలు ఇవ్వలేదని పిబిసిసి ఆరోపించింది. ఈనెల 5నుంచి 17వరకూ భారత్ వేదికాగా అంధుల టి20 ప్రపంచకప్ జరుగుతోంది. ఈ టోర్నీలోమొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయి. వాటిలో కప్పు గెలిచే ఫేవరేట్లలో తమజట్టు ఒకటి అన్న పిబిసిసి రాజకీయాలను క్రీడలకు దూరంగా పెట్టాలన్న ఇంగితం కూడా భారత్‌కు లేదని మండిపడింది. దక్షిణాఫ్రికాతో పాక్‌జట్టు ఆడాల్సి ఉండగా వీసా సమస్యల కారణంగా భారత్‌కు తమ జట్టుచేరుకోలేదని తెలిపింది. రాజకీయకారణాలతో భారత్ తమకు వీసాలు ఇవ్వలేదని పిబిసిసి ఆరోపించింది. దివ్యాంగుల క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని, క్రీడలను రాజకీయాలను వేరువేరుగాచూడాలని కోరింది. ముఖ్యంగా దివ్యాంగుల క్రీడల్లో ఈవైఖరి భారత్‌కు తగదని ఆరోపించింది. ఈ సంఘటనను తాము కచ్చితంగా ప్రపంచ బ్లైండ్‌క్రికెట్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపింది.

# బిసిసిఐకి చిక్కులు తెచ్చిన టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్స్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌కోసం అన్ని ఏర్పాట్లుచేస్తున్న బిసిసిఐకి కొత్త చిక్కు వచ్చింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారత్ అర్హత సాధిస్తేఐపిఎల్‌నిర్వహణకు చిక్కులు వస్తాయి. ఇప్పటికే రిటెన్షన్ ముగించిన బిసిసిఐ ఈనెల 23న కొచ్చివేదికగా మినీ వేలంకూడా నిర్వహించనున్నది. రిజిస్ట్రేషన్ కూడా ముగిసింది. 991 మందిప్లేయర్లు ఉన్నారు. వీరిలో 714 మంది భారతీయులు, 277మంది విదేశీప్లేయర్లుఉన్నారు. గరిష్టంగా 87 మంది ఆటగాళ్లను ఎంపికచేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 31 లేదా ఏప్రిల్ ఒకటవ తేదీ ఐపిఎల్‌ను ప్రారంభిస్తారని అంచనా. ఏప్రిల్ ఒకటవ తేదీ శనివారం కావడంతో ఆరోజే లీగ్‌ప్రారంభించవచ్చు. అహ్మదాబాద్‌లోని మోతేరా స్టేడియం లోనే తొలిమ్యాచ్‌జరుగుతుంది. ఆరంభంలో ఇబ్బందులు లేకపోయినా ముగింపు బిసిసిఐకి చిక్కులు తెస్తోంది. మే 28 లేదా జూన్4వ తేదీ ఐపిఎల్‌ఫైనల్‌నిర్వహించాలనిచూస్తోంది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ను జూన్ తొలివారంలోనే నిర్వహిస్తారు. జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తే బిసిసిఐ షెడ్యూలు సవరించుకోవాలి. లండన్‌లోని ది ఓవల్ స్టేడియంలో జూన్ ఏడు 11 తేదీలమధ్య టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ జరుగుతుంది. ప్రపంచ టెస్ట్‌ర్యాంకింగ్‌లో టీమిండియా ప్రస్తుతం నాలుగోస్థానంలో ఉంది.




# సిరీస్‌ను బంగ్లాకు అప్పగించిన భారత్

## బ్యాటింగ్, బౌలింగ్‌లో ఘోరంగా విఫలం

### రోహిత్ ఒక్కడే జట్టులో దూకుడు

**ఢాకా:** ఉత్కంఠభరితంగా చివరినిమిషంలోకూడా కొనసాగిన రెండో వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించింది. చివరిలో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ సిక్సర్లతో కాసేపు వణికించినా విజయానికి కావాల్సిన పరుగులు సమకూరలేదు. ఈ విజయంతో బంగ్లాదేశ్ మ్యాచ్‌తోపాటు సిరీస్‌ను కూడా సాధించింది. మెహదీ హసన్ మిరాజ్ సెంచరీతో రాణించి బంగ్లాకు విజయం అందించాడు. సెంచరీ చేయడమే కాకుండా రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుసాధించాడు. టీమిండియా సారథి చివరి ఓవర్‌లో బ్యాటింగ్‌కువచ్చి బంగ్లా జట్టును వణికించాడు. 20 పరుగులురావాల్సినస్థితిలో భారత్‌కు 14పరుగులే వచ్చాయి. ఈ ఓటమితో మ్యాచ్‌తోపాటు భారత్ సిరీస్‌కూడా నష్టపోయింది. బంతితో, బ్యాట్‌తో రాణించిన బంగ్లాజట్టు ట్యాలెంట్‌తో చెలరేగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాజట్టు 19 ఓవర్లలో 96 పరుగులకే ఆరువికెట్లు కోల్పోయినా అద్భుతంగా పుంజుకుని 50 ఓవర్లలో 271 పరుగులుచేసింది. తొలివన్డేలోభారత్‌కు విజయం దూరంచేసిన మెహిదీహసన్ మిరాజ్ 100 పరుగులుచేసాడు. మరోసారి రాణించి ఒంటిచేత్తో మ్యాచ్‌స్వరూపం మార్చేసాడు. బ్యాట్, బంతితో రెండు వికెట్లుకూలగొట్టి రాణించిన మిరాజ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 272 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనేషాక్ తగిలింది.ఓపెనర్లు శిఖర్‌ధావన్, విరాట్‌కోహ్లీలు తక్కువ స్కోరుకే పెవిలియన్‌చేరారు. ఎబాడట్‌బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ ఐదు, పరుగులకే ఔట్ అయ్యాడు. బంతి ఎడ్జ్‌తీసుకుని వికెట్లను గిరాటేసింది. ముస్తాఫిజుర్‌బౌలింగ్‌లోశిఖర్‌దావన్ ఎనిమిదిపరుగులుచేసి మెహిదీకి క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. తర్వాత శ్రేయస్ అయ్యర్ 82 పరుగులు చేసాడు. అక్షర్‌పటేల్ 56 పరుగులుచేసాడు. భారత్ ఇన్నింగ్స్‌ను కొంతవరకూ చక్కదిద్దారు. అయితే బంగ్లా ఇక్కడే మ్యాచ్‌ను మలుపుతిప్పింది. బౌలింగ్ మార్చడంతో అటాకింగ్‌కువచ్చిన ఎబాడట్ భారీ షాట్లతో ఊపుమీదున్న అక్షర్‌పటేల్‌ను 56వద్ద ఔట్‌చేసాడు.షాట్ ఆడే క్రమంలో షకీబ్‌చేతికి క్యాచ్ ఇచ్చి అక్షర్‌పెవిలియన్‌చేరాడు. ఆ తర్వాత గాయం కారణంగా డగౌట్‌కు పరిమితమైన కెప్టెన్ రోహిత్‌శర్మ బ్యాటింగ్‌కువచ్చాడు. అక్షర్‌పటేల్ ఔట్ అయిన తర్వాత ఎనిమిదోస్థానంలో వచ్చిన రోహిత్‌సిక్సర్లతో బంగ్లా జట్టులో వణుకుపుట్టించాడు.



చివరిలో టెయిలెండర్ బ్యాటర్లనుంచి రోహిత్‌కు సరైన సహకారం లభించకపోవడంతో బంగ్లాను విజయం వరించింది. రోహిత్‌శర్మ 28 బంతుల్లో 51పరుగులు చేసాడు. ముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ ఆరంభంలోనే టాపార్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఆస్థితిలో మెహిదీ హసన్‌మిరాజ్ మహ్మదుల్లా ఏడో వికెట్‌కు ఏకంగా 148 పరుగులుజోడించారు. దీనితో 19 ఓవర్లలో 96 పరుగులకే ఆరువికెట్లు నష్టంనుంచి బంగ్లాదేశ్ రికవరీ అయి నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 271 పరుగులుచేసింది. ఆరంభంలో భారత్‌పేసర్లు నిప్పులు కురిసే బంతులతో బంగ్లా బ్యాట్స్‌మాన్‌ను ముప్పుతిప్పలు పెట్టినా ఎప్పటిలాగే కీలకసమయంలో చేతులెత్తేసారు. ఫలితంగా 100 పరుగులే కష్టమని భావించిన మ్యాచ్‌లో బంగ్లాజట్టు ఏకంగా 271 పరుగులుచేసింది. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 10 ఓవర్లువేసి 37 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్‌లు తలో రెండు వికెట్లుతీసారు. బంగ్లా బౌలర్లలో ఎబాడట్ మూడు వికెట్లు, మెహీదీ హసన్‌మిరాజ్‌రెండు, షకీబుల్‌హసన్‌రెండు, ముస్తాఫిజుర్, మహ్మదుల్లాలు చెరోవికెట్‌తీసారు.

# పెనాల్టీ షూటౌట్‌లో స్పెయిన్‌పై మొరాకో విజయం



### క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరిన జట్టు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌లో మరోసంచలనం నమోదయింది. నాకౌట్స్ మ్యాచ్‌లో బలమైన స్పెయిన్‌ను పసికూన మొరాకో ఓడించింది. ఎక్స్‌ట్రా టైమ్ ఇచ్చినా రెండుజట్లు కనీసం ఒక్కగోల్‌కూడా చేయలేకపోయాయి. దీనితో పెనాల్టీ షూటౌట్‌ద్వారా విజేతను నిర్ణయించాలని అంపైర్లు నిర్ణయించారు. తన అవకాశాలు స్పెయిన్ ఉపయోగించుకోలేకపోయింది. అదే సమయంలో మొరాకోజట్టు మూడు గోల్స్‌చేసి క్వార్టర్స్‌కు దూసుకువెళ్లింది. ఫస్టాఫ్‌లో 80శాతం బంతిని స్పెయిన్ తన కంట్రోల్‌లోనే కొనసాగించింది. గోల్స్‌మాత్రం చేయలేదు. మొదటి ఆఫ్‌ను రెండుజట్లు గోల్‌లేకుండానే ముగించాయి. సెకండాఫ్‌ను కూడా స్పెయిన్‌జోరుగా ఆరంభించింది. డిఫెన్స్‌లోపడినా కూడా మొరాకో గట్టిగా పోరాడింది. దీనితో రెండుజట్లు గోల్స్‌చేయలేకపోయాయి.పెనాల్టీ షూటౌట్‌లోనే ఎక్కువ పోటీపెరిగింది. ఈషూటవుట్‌లో స్పెయిన్ తన అవకాశాలన్నీ చేజార్చుకుంది. అదేసమయంలోమొరాకో జట్టుమూడు గోల్స్‌చేసి 3:0తో విజయం సాధించింది. దీనితో ఫుట్‌బాల్ చరిత్రలో తొలిసారి మొరాకో జట్టు క్వార్టర్స్‌కు చేరింది.

# 16 యేళ్ల తర్వాత క్వార్టర్స్‌కు చేరిన పోర్చుగల్!



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో మెగాస్టార్ క్రిస్టియానో రొనాల్డో ఆడుతున్న పోర్చుగల్ జట్టు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరింది. రౌండాఫ్ 16 మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఎదుర్కొన్న ఆజట్టు ఏకంగా 6:1తేడాతోప్రత్యర్థిని చిత్తుచేసింది. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు ప్రత్యామ్నాయంగా దిగిన గోంకాలో రామోస్ ఈకప్‌పోటీల్లో తొలి హ్యాట్రిక్ సాధించాడు. గ్రూప్‌హెచ్‌లో రెండు విక్టరీలు సాధించిన పోర్చుగల్ చివరిగ్రూప్‌మ్యాచ్‌లో దక్షిణకొరియా చేతిలో ఓటమి పాలయింది. గ్రూప్ టాపర్‌గానే నాకౌట్స్‌చేరింది. అదేసమయంలో స్విస్ జట్టు కూడా రెండు వజియాలు ఒక ఓటమితో గ్రూప్‌జిలో రెండోస్థానంలో నిలిచి నాకౌట్స్ చేరింది. ఈ రెండుజట్లు బలంగానే కనిపించడంతో మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుందని భావించారు. కానీ పోర్చుగల్ విజృంభణతో మ్యాచ్ మొత్తం ఏకపక్షంగానే కొనసాగింది. మ్యాచ్ తొలి హాఫ్‌లో బాల్‌కోసం రెండుజట్లు గట్టిగానే ప్రయత్నించాయి. రొనాల్డో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన గోంకాలో రామోస్ తొలిగోల్‌సచేసి పోర్చుగల్‌కు ఆధిక్యం తెచ్చాడు. 2:0 ఆధిక్యంతో ఫస్టాఫ్ ముగిసింది. సెకండాఫ్‌నను కూడా పోర్చుగల్ దూకుడుగానే ముగించింది. ఆటమొదలయిన ఆరోనిమిషంలోనే రామోస్ మరోగోల్ తన ఖాతాలో వేసుకున్నాడు. తర్వాత రామోస్ అందించిన ఆసిస్ట్‌ను రాఫెల్ గురారో చక్కనిగోల్‌గా మలచడంతో పోర్చుగల్ 4:0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈసమయంలో స్విస్‌ప్లేయర్ మాన్యూల్ అంకాజీఒక గోల్‌చేసి స్విట్జర్లాండ్ అభిమానులకు ఊరటనిచ్చాడు. రామోస్ మరోగోల్‌చేయడంతోపాటుచివరిలో వచ్చిన రఫేల్ లియోకూడా గోల్‌చేయడంతో పోర్చుల్ 6:1తేడాతో స్విట్జర్లాండ్‌ను చిత్తుచేసింది. 16 ఏళ్ల తర్వాతప్రపంచకప్ క్వార్టర్స్‌కు చేరడం పోర్చుగల్‌కు ఇదే మొదటిసారి.

# ఆర్‌బిఐ రెపోరేట్ల పెంపు

**ముంబై, డిసెంబరు 7:** వాణిజ్య వర్గాలు, విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సారి వడ్డీరేట్లను 35 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 6.25 శాతానికి చేరింది. సోమవారం ప్రారంభమైన ద్రవ్య పరపతి కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ బుధవారం ప్రకటించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే సంకేతాలు కనిపించడం, ఆర్థిక వృద్ధి నెమ్మదించడంతో రేట్ల పెంపు వేగాన్ని ఈ సారి ఆర్‌బిఐ కొంత తగ్గించింది. తాజా పెంపుతో అన్ని రకాల రునాలు మరింత భారం కానున్నాయి. ప్రస్తుతం రెపోరేటు 2018 ఆగస్టు నాటి స్థాయికి చేరింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని శక్తికాంత దాస్ తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థ పటిష్టంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిర పరిస్థితులు నెలకొన్న ఈ తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం మెరుగైన స్థాయి లో ఉందని తెలిపారు. ద్రవ్యోల్బణ కట్టడి



లక్ష్యంగా కేంద్ర బ్యాంకు రెపోరేటను ఇప్పటి వరకు ఈ యేడాది 225 పాయింట్లు పెంచింది. దీంతో మే నెలలో 4.4 శాతంగా ఉన్న కీలక వడ్డీరేటు ఇప్పుడు 6.25 శాతానికి చేరింది. ద్రవ్యోల్బణం మరికొంత నిర్దేశించిన కాలం 4శాతానికి ఎగువనే ఉండనుందని శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తగ్గుముఖం పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా తమ పోరాటం మాత్రం ఇంకా ఆగలేదని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం 6.7శాతానికి ఎగువనే ఉం టుందని అంచనా వేశారు. 2022 అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో 6.6శాతం, 2023 జనవరి-మార్చిలో 5.9శాతం, ఏప్రిల్-జూన్‌లో 5శాతం, జులై-సెప్టెంబరులో 5.4 శాతంగా ఉంటుందని లెక్క గట్టారు.

# వివోకు భారత్ షాక్!

**చైనా, డిసెంబరు 7:** చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వివోకు ఎదురుదెబ్బ తగిలింది. దేశీయంగా తయారు చేసిన స్మార్ట్ ఫోన్‌లను విదేశాలకు తరలించే ప్రయత్నం చేస్తుండగా కేంద్ర అధికారులు వారం రోజుల పాటు శ్రమించి సుమారు 27 వేల ఫోన్‌ల రవాణాను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. వివో కమ్యూనికేషన్స్ టెక్నాలజీ సంస్థ భారత్‌లో స్మార్ట్ ఫోన్‌లను తయారు చేసి స్థానికంగా విక్రయిస్తుంది. అయితే తాజాగా వివో తయారు చేసిన ఆ స్మార్ట్‌ఫోన్‌లను, వాటి విలువను తక్కువగా చూపెట్టి దేశ సరిహద్దులు దాటిస్తున్నారంటూ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ ఇంటెలిజెన్స్ యూనిట్ విభాగానికి సమాచారం అందింది. సమాచారం అందుకు ఇంటెలిజెన్స్ పోలీసుల న్యూఢిల్లీ విమానాశ్ర




యంలో ఫోన్‌లను సరఫరా చేస్తున్న నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ ఫోన్‌ల విలువ దాదాపు 15 మిలియన్‌లని తేలింది. ఈ సందర్భంగా వివోపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఇండియా సెల్యూలర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ చైర్మన్ పంకజ్ మొహింద్రూ డిసెంబర్ 2న ఐటి శాఖకు చెందిన ఉన్నతాధికారులకు లేఖ రాశారంటూ బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కేంద్ర సంస్థలు తమ మెరుగైన పనితీరుతో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ వస్తువులు తయారీ, ఎగుమతులను ప్రోత్సహించేందుకు దోహదం చేస్తాయని అన్నారు. 2020 వేసవిలో సరిహద్దు వద్ద దేశాలు ఘర్షణ పడిన తర్వాత భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో ఈ యేడాది జులైలో ఇడి అధికారులు చైనా సంస్థ వివోతో పాటు ఇతర సంస్థలకు చెందిన కార్యాలయాలకు చెందిన 44 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. అదే సమయంలో వివో మోసాలను ఇడి గుర్తించింది. పన్నుల ఎగవేతపై కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా, వివో ఫోన్‌లను ఇతర దేశాలకు తరలించడం విశేషం. వివో తన మొదటి బ్యాచ్ ఇండియా మేడ్ స్మార్ట్‌ఫోన్‌లను నవంబర్ ప్రారంభంలో సౌదీ అరేబియా, థాయిలాండ్‌వంటి మార్కెట్‌లకు ఎగుమతి చేసింది. అయితే తాజా స్నాగ్ ప్రపంచంలోని రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో వివోభవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

# ఐపిఒకు వైభవ్ జెమ్స్, కంకార్డ్ బయోటెక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్‌తోపాటు రేర్ ఎంటర్ప్రైజెస్‌కు పెట్టుబడులున్న కంకార్డ్ బయోటెక్ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందుకు వీలుగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టులో కంకార్డ్, సెప్టెంబర్‌లో వైభవ్ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేశాయి. బంగారు ఆభరణాల విక్రేత వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్ పబ్లిక్ ఇష్యూకి సెబి అనుమతించింది. ఐపిఒలో భాగంగా కంపెనీ రూ.210 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీచేయనుంది. వీటికి జతగా ప్రమోటర్ సంస్థ గ్రంధి భారత మల్లికా రత్న కుమారి (హెచ్‌యూఎఫ్) 43 లక్షల షేర్లను ఆఫర్ చేయనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో పేర్కొంది. ఈక్విటీ జారీ నిధులలో రూ.12 కోట్లను 8 కొత్త షోరూమ్‌ల ఏర్పాటుకు వినియోగించనుంది. రెండేళ్లపాటు ఇన్వెంటరీ కొనుగోలుకి మరో రూ.160 కోట్ల కేటాయించనుంది. సాధారణ కార్పొరేట్ అవసరాలకు కూడా నిధులను వెచ్చించనుంది. బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి ఆభరణాలను కంపెనీ విక్రయిస్తోంది. అంతేకాకుండా విశేష బ్రాండు ద్వారా ప్రీమియం జ్యుయెల్లరీని అందిస్తోంది. అదేవిధంగా ఫెర్మంటేషన్ ఆధారిత బయోఫార్మాస్యూటికల్ ఎపిఐల తయారీ కంపెనీ కంకార్డ్ బయోటెక్ పబ్లిక్ ఇష్యూకి సెబి అనుమతించింది. ఐపిఒలో భాగంగా పిఇ సంస్థ క్వాడ్రియా కేపిటల్‌కు చెందిన హెలిక్స్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ రూ.2.09 కోట్లకుపైగా విలువైన షేర్లను విక్రయానికి ఉంచనుంది. కంకార్డ్‌లో దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా,




ఆయన భార్య రేఖ ఏర్పాటుచేసిన రేర్ ఎంటర్ప్రైజెస్‌కు కూడా పెట్టుబడులున్నాయి. కంపెనీ ముఖ్యంగా అంకాలజీ, యాంటీఫంగల్, యాంటీబ్యాక్టీరియల్ తదితర ప్రత్యేక విభాగాలలో కార్యకలాపాలు విస్తరించింది.

# మైక్రోసాఫ్ట్‌లో లక్షమందికి ఉద్యోగాలు

**హైదరాబాద్, డిసెంబరు 7:** టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఒక లక్షకుపైగా భారతీయ సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు నెలరోజుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఫ్యూచర్ రెడీ చాంపియన్స్ ఆఫ్ కోడ్ కార్యక్రమం కింద నెల రోజుల శిక్షణతో పాటు అభ్యర్థులను ధృవీకరించనుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డెవలపర్ కమ్యూనిటీలతో ఆవిష్కరణల కేంద్రంగా భారత్ మారిందని మైక్రోసాఫ్ట్ ఇండియా కస్టమర్ సక్సెస్ ఇడి అపర్ణ గుప్త అన్నారు. దేశ వృద్ధిని నడిపించే సాంకేతికత




అభివృద్ధిలో డెవలపర్ల సృజనాత్మకత, ఆవిష్కరణ, అభిరుచిని మైక్రోసాఫ్ట్ గుర్తిస్తుందని చెప్పారు.

# వాణిజ్యం

# తగ్గిన చైనా వాణిజ్య లావాదేవీలు

**బీజింగ్, డిసెంబరు 7:** చైనా వాణిజ్య కార్యకలాపాలు నవంబర్ నెల్లో గణనీయంగా తగ్గిపోయాయి. విదేశీ గిరాకీ తగ్గడంతో పాటు దేశీయంగా కరోనా కట్టడి నిమిత్తం అమలు చేస్తున్న కఠిన ఆంక్షల నేపథ్యంలో ఎగుమతులు, దిగుమతులు భారీగా పడిపోయాయి. నవంబరులో ఎగుమతులు 8.7 శాతం తగ్గి 296 బిలియన్ డాలర్లకు చేరినట్లు చైనా 'జనరల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ కస్టమ్' బుధవారం వెల్లడించింది. మహమ్మారిని అదుపులోకి తేవడంలో భాగంగా ఏప్రిల్‌లో తొలిసారి షాంఘైలో చైనా ప్రభుత్వం ఆంక్షల్ని అమలు చేసింది. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా వాటిని విస్తరిస్తూ వస్తోంది. దీంతో ఆర్థిక వ్యవస్థ క్రమంగా దిగజారుతూ వచ్చింది. ప్రస్తుతం వాణిజ్య కార్యకలాపాలు తొలిసారి కరోనా లాక్‌డౌన్‌లు అమలు చేసిన 2020 ఫిబ్రవరి స్థాయికి దిగజారాయి. క్రిస్మస్‌తో పాటు హాలిడే సీజన్ నేపథ్యంలో సాధారణంగా నవంబరు నెలలో ఎగుమతులు భారీగా పెరుగుతాయి. దిగుమతులు కూడా 10.6శాతం తగ్గడంతో వాణిజ్య మిగులు 69.8 బిలియన్ డాలర్లకు కుంగింది. గత రెండేళ్లుగా చైనా నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. దీంతో దేశీయంగా గిరాకీ తగ్గింది. అయినప్పటికీ విదేశీ ఆర్డర్లతో కంపెనీలు కళకళలాడాయి.




# నాలుగో రోజూ మార్కెట్లకు నష్టాలే

**ముంబై, డిసెంబరు 7:** రెట్ల పెంపు, వృద్ధి అంచనాల్లో కోత వంటి ఆర్‌బిఐ ప్రకటనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆర్‌బిఐ ద్వైమాసిక నిర్ణయాలతో క్రమంగా దిగజారుతూ వచ్చాయి. దీంతో వరుసగా నాలుగు రోజులుగా నష్టాలను మూటగట్టుకున్నట్లయింది. ద్రవ్యోల్బణం మరికొంత కాలం కొనసాగనుందన్న ఆరబిఐ వ్యాఖ్యలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు కూడా సూచీలను కిందకు దిగజార్చాయి. చివరికి సెన్సెక్స్ 215.68 పాయింట్ల నష్టంతో 62,410.68 పాయింట్ల వద్ద స్థిర పడింది. నిఫ్టీ కూడా 82.25 పాయింట్లు క్షీణించి 18,560.50 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.46 రూపాయల వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్ సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో వంటి షేర్లు క్షీణించాయి.



# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల సవరణ

**ముంబై, డిసెంబరు 7:** దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రుణరేట్లను పెంచుతూ కస్టమర్లకు షాకిచ్చింది. బ్యాంకు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రుణ గ్రహీతలపై ప్రతికూల ప్రభావం




పడుతుందని చెప్పుకోవచ్చు. బ్యాంకు నుంచి తీసుకునే వాటిపై ఎఫెక్ట్ ఉంటుంది. ఇంకా ఇప్పటికే బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వారిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. దేశీయ కేంద్ర బ్యాంకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా తాజాగా కీలక పాలసీ రేటును పెంచేసింది. రెపోరేటును 35 బేసిస్ పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కూడా ఇదే దారిలో నడిచింది. హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు తాజాగా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును పెంచేసింది. రేటు పెంపు బుధవారం నుంచే అమల్లోకి వచ్చింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం చూస్తే ఎంసిఎల్‌ఆర్ రేటు 10 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇది వరకు 8.2శాతంగా ఉన్న ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ ఇప్పుడు 8.3శాతానికి చేరింది. నెల రోజుల ఎంసిఎల్‌ఆర్ అయితే 8.25శాతం నుంచి 8.3శాతానికి పెరిగింది. మూడు నెలలు, ఆరు నెలల ఎంసిఎల్‌ఆర్ రేటును గమనిస్తే ఇవి వరుసగా 8.35శాతానికి, 8.45 శాతానికి చేరాయి. యేడాది ఎంసిఎల్‌ఆర్ అయితే 8.6శాతానికి పెరిగింది. రెండేళ్ల ఎంసిఎల్‌ఆర్ 8.7శాతానికి చేరింది. మూడేళ్ల ఎంసిఎల్‌ఆర్ 8.8శాతంగా ఉంది. ఇది వరకు ఈ రేటు 8.75శాతంగా ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.